Regd. No. H 18

ఏడిప్రతి 30 పైసలు

శుక్రవారం 6-4-73

ఉద్యోగి కావాలి

వి. కాం. చదువుకొని, హైదరాబాదు తెలుగు లోయరు పాసయివుండాలి. జీతం యోగ్యతననుసరించి నిర్ణయించబడును.

Manager,
SAVERA HOTELS
(P) LTD,
23-A; Edward Elliots Road
MYLAPUR,
MADRAS-4.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 45 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 13

గమనించండి

మా 3 పైసలు నశ్యపొడి పొట్లములకు గ్లైజు పేపరుకు బదులు బట్టర్ పేపరు వాడుతున్నాము. ఈ మార్పును ఖాతాదారులు గమనించండి.

నిర్మల నట్
మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీ
టంకురోడ్డు - నెల్లూరు.

# ప్రజాప్రభుత్వ స్థాపనా? పి. సి. సి. పునరుద్ధరణా? ఏది ముందు?



సమర్థుడనిపించుకున్నాడు

శ్రీ శరీజా

రోజురోజుకూ రాష్ట్రవిభజన సమస్య వెనక్కుపోతూంది. రాజకీయ ప్రతిష్టంభన దిక్కున అవుతూంది. నాయకులకు, అనుచర వర్గానికీకూడా ప్రబోధాలే మెదయి

నాయకుల ప్రోత్సాహంతోనే వేర్పాటువాదులు ఎక్కడికక్కడ యీ సమైక్యవాదులయిన శాసనసభ్యులపై నిరసిస్తూ ముమ్మరప్రచారాలువేసినందరు. దొంగల ముఠా నాయకుల, పెద్దవాంతకులను కట్టుకొని అప్పగించిన బహుమతులు అస్త్రామని ప్రకటించే తీరులో యీ కరపత్రాలు వేశారు. అన్నిజిల్లాల్లోనూ ఈ కార్యక్రమం జరిగితే దీవెనలు ఒక సంఘటికి శక్తిరూపం ఇవ్వడం అసాధ్యంకాదు. ఒక శాసనసభ్యురాలిపై వేసిన కరపత్రంలో "ఆమెను పట్టితెచ్చినవారికి బహుమతి - చదిరోజులు చెడిన పురితం" అని వ్రాసి పార్శించిననాయకులు వేర్పాటువాదులకు దొరికారంటే వ్యవహారధోరణి ఎంత దిగజారిపోయిందో తెలుస్తుంది. కర్ణాటక, హిందూదేశన పూరూరా వెలిశాయి. ఒక వృద్ధనాయకుడు - అన్ని అవసరాలు చప్పుబడ్డా - ప్రధాని ఇందిరాగాంధీ వగరన చూపితేగాని రాష్ట్రం రాదని

ర్శనలు ఇంతవరకు కాంగ్రెసు అగ్రనాయకులు తీసుకున్న ధోరణి సమంజసమైనదే అని తేలింది. కాంగ్రెసు వాదులు అంతా - ఎన్ని బీలికలు వచ్చినా - చివరకు ఒక్కటే కాగలరనేది వారి వాదం.

కాని చెప్పినంత వారికి ఇది రుచికరమయినదికాదు. అందుకనే రాజధానిలో జరిగే తమకొత్త పార్టీ కన్వెన్షనుకు పి.సి.సి. రమ్మని ఆహ్వానించారు. చిత్తూరులో జరిగిన కాంగ్రెసు వేర్పాటువాదుల సమావేశంతో కాంగ్రెసు వ్యతిరేక వర్గాలతో పొత్తు చరదచి తేలిపోయిందికదా! అయినా ఈ ఆహ్వానంలో రహస్యం ఏమిటి? కనీసం పి.సి.సి., వారి ఇతర కాంగ్రెసు వేర్పాటు సహచరులకు తగాదా పెట్టవచ్చునుకదా!

వేర్పాటే ధ్యేయమనే మాజీ మంత్రులు కూడా చెప్పున్నవగైరాలతోపొత్తుకు అంగీకరించరు మునస్వామి ప్రభృతులు కొత్త పార్టీకి ఆంధ్ర జనతా కాంగ్రెసుగా 'అదృష్ట నామధేయం'కూడా ఎన్నుకున్నారు. అంతే

పుట్టకు కొట్టుకొనిపోయాయి. ఈ నాయకులు కాంగ్రెసు కమిటీలుగా పనిచేస్తారో లేదో తెలీదు. "ప్రియతమ ప్రధాని ఇందిర" గా నలాములుకొట్టిన నాయకులే తమతమ నెలవులు తప్పితే, విశ్వాసం చర్పించడం సాధ్యంకాదు. "నేనే కాంగ్రెసు, నాకే సింహాసనం"ని నెల్లూరు నుండి ఢిల్లీవరకు "తరులారా, గిరులారా"

ప్రధాని నిర్ణయాన్నే శిరసావహించలేనివారు కాంగ్రెసువారయితేనేమి, ప్రతిపక్షులయితేనేమి అని గుర్తుంచుకోవాలి.

అలాగని ప్రదేశ్ కాంగ్రెసును పునరుద్ధరించడానికి కృషి జరగలేదనికాదు. పి.సి.సి. ఢిల్లీ యాత్రలలో దీనికోసం ప్రయత్నించారు; సన్నపనేని వెంకట్రావు, రుద్రరాజు రామలింగరాజులలో ఏ ఒకరినైనా

మా హైదరాబాదు విలేఖరి

అని వాపోతూ తిరిగిన దమయంతమ్మవంటివారు ఎందరో వేర్పాటు గాలివానకు ప్రొద్దుతిరుగుడు పువ్వుల య్యారు కాంగ్రెసువాదులు వీరందరి చరిత్రలుమర్చిపోకూడదు. వేర్పాటునాయకులు తమతో అంగీకరించనివారిని వెదకించినట్లు కాకుండా గాడితప్పిన కాంగ్రెసువారు కొంతకాలమయినా బహిష్కృతులు కావాలి; తమ నాయకులు

అధ్యక్షునిగా అడ్‌హాక్ కమిటీ నియామకానికి కోరారు - తన ప్రభుత్వానికి మంగళహారతి పట్టిన హైపవర్ కమిటీని సుస్థాపితం చేయాలనే ఉద్దేశంతో. కాని అది సాగలేదు. స్పీకరు రంగారెడ్డిగారు అధ్యక్షుడుగారు అడ్‌హాక్ కమిటీ పునరుద్ధరణ ఆలోచనలు జరిగాయి. మొత్తంమీద

—కొరవ 11 వ పేజీలో

# బ్రహ్మానంద రెడ్డి హుటాహుటి ఎందుకొచ్చినట్టు?

నాయి. "ప్రత్యేకరాష్ట్రం మేర్పడేవరకు విశ్రమించకండి" "శాంతిమార్గాన దీర్ఘ పోరాటాలకు సిద్ధంకండి" అనే ఉద్బోధనలలోని పరమసత్యమిదే.

ఒక్క కాంగ్రెసువాదులుకాక మరెవ్వరూ ఇతర విషయాలు ఆలోచించడమే లేదు.



ఆ నవ్వులో

ఏ మంత్రం వుందో!

సమైక్యవాదులు ఒకరొకరుగా తమ నివాసస్థలాలకు వెడుతున్నారు; కాస్త వ్యతిరేక వాతావరణంవున్నా గెడబొక్కలో గలుగుతున్నారు. ఇన్నాళ్ళు సమైక్యవాదులు హైదరాబాదులో బందీలు. వారి స్వస్థలాలకు వచ్చి చూడమని చెప్పి సవాళ్ళు చేస్తున్న వేర్పాటువాదులకు ఈ పరిస్థితి దుస్సహమనిపిస్తోంది. వారికి ప్రచారానికి ఒక పాయింటు పోయింది.

పోసినోటితో హుంకరించాడు.

అందుకనే సమైక్యతావాదులు నేటి స్తబ్దతను ప్రయోజన పరుచుకోవడం వీరికి ఇష్టంగాలేదు. అందుకే సమైక్యతావాదులు నేటి స్తబ్దతను భగ్నంచేస్తున్నారని, అదేచేస్తే అంతర్యుద్ధమేనని శ్రీ లచ్చన్న హెచ్చరించడం జరిగింది. ప్రతిపక్షం తమను ఎదిరించడం లేదని తిట్టాలి, ఎదిరిస్తే ఇది అంతర్యుద్ధం కాగలదని భావనర్థాలు పెట్టాలి - లచ్చన్నకే తగింది! నిజానికి సమైక్యతావాదులు, వారి ప్రదర్శనల ఉధృతి శాంతి భద్రతలకు కొంత భంగం కలిగిస్తున్నమాట నిజమే. కాని ఏనాడయినా యీ పరిస్థితి ఎదుర్కొకుండా కాంగ్రెసు మనుగడ సాగించలేదు కడపలో జరిగినట్లు - కొన్ని అవాంఛనీయమైన సంఘటనలకు దారితీసినా ఒత్తిళ్ళకులోనైన జై ఆంధ్ర అన్నవారికి కాస్త ఊపిరిపోయాలికదా! అందుకు ప్రయోజనపడతాయి యీ ప్రదర్శనలు.

ఎందుకంటే గాలి దనుండి ఎన్నికై శ్రీ పి. వి. నరసింహారావుగారిని గూడూరునుండి ఎన్నికయిన నల్లారెడ్డిగారి వారి నియోజకవర్గాలలోకూడా జనం అంతా తమ వైపునే ఉన్నారనుకోవడం పొరపాటుకదా! అలాగే 220 స్థానాల్లో గెల్చుకున్న కాంగ్రెసు సభ్యులపై తమతమ స్థానాల్లో ఓటమి పొందిన హేమాహేమీలు దెబ్బతీయడానికి చేతికి వచ్చే అవకాశాలు జారవిడుచుకుంటారా? వేర్పాటు ఉద్యమానికి ఊతరిచ్చినది యీ 'ప్రజాశక్తి'.

మొత్తంమీద సమైక్యతావాదుల వ్యద

'కాంగ్రెసు' నవదలాలని వారికి ఉద్దేశం లేదని ఇంకా స్పష్టంగా చెప్పుకోవాలా? ఇంతకూ శ్రీ పి. వి. తప్పటడుగు వేస్తాడా?

ఇది ఇలా వుండగా వేర్పాటు, సమైక్యవాదులనే భేదం లేకుండా అందరూ వచ్చి రాజధానిలో గవర్నరు సలహాదార్లకు విజ్ఞాపనలు అందచేస్తున్నారు; ఒక్కసారిగా అందరి దృష్టి 'ప్రజల కడగండ్ల'పై మళ్ళింది. రాష్ట్రం సమైక్యమా, వేర్పాటా అనేదిఎలాగయినా ; రేపు ఓట్లకోసం ప్రజల దగ్గరికి పోతే కామేం చేసినట్లు చెప్పుకోవాలి? అందుకనే ఈ తాపత్రయమంతా

రాష్ట్రంలో రాజకీయ సంక్షోభం అంటే కాంగ్రెసు వారికి మంత్రి పదవులపైనే దృష్టి పోతూంది కాని కాంగ్రెసు సంస్థ పునర్నిర్మాణంపై పోవడంలేదు. ప్రదేశ్ కాంగ్రెసు అడ్‌హాక్ కమిటీ రాష్ట్ర ప్రభుత్వం కంటే ముందే రద్దయింది. స్పీకరు రంగారెడ్డి మాజీ కార్యదర్శి శ్రీ చక్రపాణి గవర్నరు సలహాదారులైన హైపవరు కమిటీకి ప్రతి ధుగా పని చేస్తున్నారు; ఇక దండపాణి యాదవ్ పరిపాలనలో వున్నాయి. మాజీ అధ్యక్షుడు ఇస్మాయిల్ ఊడగొట్టిన మంచి కోడలుగా ఉన్నారు. ఏదో ఒక్కటి రంగం పరిశీలనలో వున్నట్లు బోర్డు చైర్మాన్ అవుతాడు అంటున్నారు జనం ఇక్కడ.

అయినా ఆంధ్ర ప్రాంతంలో కాంగ్రెసును పటిష్టపరుచు పునర్నిర్మించాలనే ఆలోచన ఎవరికీ వస్తున్నట్లు లేదు. ఎన్నికలముందు ఆదరసులే దొరకని విగ్రహాలతో నింపిన జిల్లా అడ్‌హాక్ కమిటీలు వేర్పాటు గాలివానలో చెట్టుకు,

శ్రీ రామకృష్ణ
యాత్రాస్పెషల్ సర్వీస్
7/21 రంగనాయకులపేట - నెల్లూరు.

ఫోన్ నెం. 922

నేపాల్, కాశ్మీరులతోటి సంపూర్ణ
ఉత్తరదేశ రైలు యాత్ర

70 రోజులు - మంచివసతులతో - అనేక దివ్యక్షేత్రములు. 5-5-73 తేదీయందు నెల్లూరునుండి బయలుదేరును. ఈ యాత్రకై మంచి వసతులుగల ఒక 3 వ తరగతి టూరిస్టుక్యారేజి, ఒక 3 టైర్ స్లీపర్‌కోచ్, ఒకఫస్టుక్లాస్ క్యారేజీలను ఏర్పాటు చేసియున్నాము. ఈ యాత్రలో మీ ఇంటిలోవలె సర్వసౌకర్యములు కావలయునంటే ఈ యాత్రాస్పెషల్‌లోనే యాత్రచేయండి.

విదేశయాత్ర: త్వరలో బయలుదేరనున్న మా 2-వ సిలోన్ యాత్రకు; సింగపూర్, జపాన్, హాంగ్ కాంగ్, వగైరా యాత్రలకు మాతో సంప్రదించండి. వివరములకు పై అడ్రసు వారికి వ్రాయండి.

★ జమీన్ రైతు ★

శ్రీ ప్రమాదీచ చైత్ర శుద్ధ తదియ శుక్రవారం 6-4-73

# ఉగాది ఆకాంక్ష

పరీధావి పోయింది; ప్రమాదీచ ప్రవేశించింది. యుద్ధ మారణహోమానంతర ప్రశాంతివలెవున్న ఆంధ్రప్రదేశ్ ఉగాదిని లాంఛనంగా జరుపుకున్నది. కొత్తదనం లేదు; ఉత్సాహంలేదు; సంతోషంలేదు. రాకపోకల గుర్తింపుగామాత్రం గడచిపోయింది ఉగాదిపండుగ.

పరీధావి ఆంధ్రకు సంబంధించి విషాదవత్సరంగా వుంది; తెనుగు ప్రజలచేత రెండుసంవత్సరాలు పెట్టించలేదనే సంతృప్తి తప్ప. పరీధావి ప్రజాహృదయాన్ని మానని గాయం, మరచిపోని కలగా గాయపరిచింది. మరలా పరీధావి వచ్చేటప్పటికైనా, ఈ విషాద అనుభవాలు విస్మరింపుకు రాగలవనే నమ్మకం కలగడం లేదు.

వేర్పాటు-సమైక్యతా ఉద్యమాలు విదారణీయాంతం. ఈ సమస్య ప్రకోపింపచేసిన అనర్థం, అనాగరిక, పాశవిక ధోరణులు తలచుకొంటే గుండె నీరైపోతున్నది. రాష్ట్రాన్ని విభజించమనడం తప్పుకాదు; ప్రత్యేక రాష్ట్రం కావాలనడం ఆక్షేపణీయంకాదు; అందుకొరకు ఆందోళన జరగడం, ఉద్యమం సాగడం అవాంఛనీయంకాదు. కాని ఆ ఆందోళన, ఆ ఉద్యమము వెర్రితలలువేయడం, వికృత ధోరణులు పట్టడం—ప్రజాస్వామ్య చరిత్రలో కనీవినీ ఎరుగని అనుభవాలనే చెప్పాలి. ప్రజాఉద్యమమనేది ప్రజలకే కంటకప్రాయంగా తయారైన వుదంతం బహుశా ప్రపంచచరిత్రలోనే లేదేమో! ప్రత్యేకరాష్ట్రోద్యమం దాని చావు అది చచ్చిందంటే; లక్ష్యాన్ని సాధించలేక పోయిందంటే — ఆశయం అపవిత్రమైనందువల్ల కాదు; ఆశయసాధనకు అనుసరించిన మార్గాలు అక్రమము, అవినీతిమయమైనందువల్లనే!

పరీధావి చివరి ఆరునెలలు అరాజకంలో పోయేప్రాణం వచ్చేప్రాణంతో భయకంపితంగా బ్రతికింది ఆంధ్ర ప్రాంతం. ఏ క్షణంలో ఏమిజరిగేనో, ఏ నిమిషంలో ఏ ఉపద్రవమో, ఏ గంటలో ఏముప్పో అనేవిధంగా వణికిపోయారు ప్రజలు. ప్రభుత్వం స్తంభించిపోయింది; ప్రజాజీవితం స్తంభించిపోయింది. ఎందరి బ్రతుకులు బద్దలయ్యాయో, ఎన్ని జీవితాలు క్షోభచెందాయో, ఎందరు ఎన్నివిధాలుగా [illegible]పోయారో స్మృతికి తెచ్చుకుంటే కంపనం కలుగుతుంది. ఈ నష్టాన్ని రూపాయల పైసల్లో లెక్కవేయలేము; అంచనాకు అందని, ఊహకుకూడా అందని నష్టం ఇది. ఆఫీసులకు, రైళ్ళకు, బస్సులకు తదితరాలకు జరిగిన నష్టాన్ని ఏనాటికైనా పూడ్చుకోవచ్చు; కాని ప్రజాస్వామ్యానికి, స్వేచ్ఛాస్వాతంత్ర్యాలకు, సభ్యతా సంస్కారాలకు, మానవతకు జరిగిన నష్టాన్ని మాపడంమాత్రం సులభంకాదు. కడుపు మండుకుంటే కాళ్ళమీద పడతుందన్నట్టు గత ఆరుమాసాలను తలచుకుంటే హృదయం భగ్గున మండిపోతుంది; ఆవేదనతో, బాధతో మూల్గిపోతుంది. పరీధావి జ్ఞాపకాలను మరవరాదు. కాని జరిగినదానిని మరచిపోవుటకు ప్రయత్నించాలి, గాయాలను మాన్పుకొనుటకు ప్రయత్నించాలి, నష్టాన్ని పూడ్చుకొనుటకు ప్రయత్నించాలి, నూతనవికాసంతో కొత్త జీవితాన్ని ప్రారంభించుటకు ప్రయత్నించాలి. పరీధావి వదిలిపోయిన ఈ పరీక్షలో తెలుగుప్రజలు నెగ్గాలి!

'ప్రమాదీచ' ప్రవేశం ఒకవిధంగా ఆశావహంగా, మరొకవిధంగా అస్తవ్యస్తంగా వుంది. రాష్ట్రంలో శాంతి నెలకొంటున్నది; మామూలు పరిస్థితులు ఏర్పడుతున్నవి. విద్యార్థులుకూడా విద్యాలయాలకు హాజరగుటకు నిర్ణయించుకున్నారు. ప్రజాజీవితం పాదున పడుతున్నది. ఈ పరిస్థితులకోసమే, ఈ వాతావరణంకోసమే ఇంతకాలం నుంచి ప్రజలు నిరీక్షిస్తున్నారు. ఆనందించదగిన విషయమిది; ఆశావహమైన సమయమిది. ప్రజాప్రభుత్వం లేదని విద్యార్థులు విచారపడడంలేదు. గవర్నరుపరిపాలనే అని ఎవ్వరూ చింతపడడంలేదు; రాజకీయవాదులు గద్దె ఎక్కాలని ఎవ్వరూ అభిలషించడంలేదు. ఈ ప్రశాంత పరిస్థితులు ఈ విధంగానే సంవత్సరమంతా కొనసాగాలని, పునర్నిర్మాణకృషి క్రియాపూర్వకంగా కొనసాగాలని ప్రతి ఒక్కరూ అభిలషిస్తున్నారు. కొత్తవత్సరం ఆ అభిలాషను తీర్చగలదనే ఆశిద్దాం!

కొత్తసంవత్సరం ఒకవిధంగా అస్తవ్యస్తంగానేవుంది. ప్రతివస్తువుకుకొరత, ప్రతీదానికి [illegible], ప్రతీది సంకటంగానేవుంది. సకలమానసాలు అశాంతియుతంగా, అయోమయంగా వున్నాయి. ఈ స్థితిలోనుండి, ఈ కల్లోలంనుండి బయటపడగలమా అనే ఆందోళన అన్నివర్గాల ప్రజలను పీడిస్తున్నది. సాంఘికన్యాయం, సోషలిజంగతి దేముడెరుగు; న్యాయమైన విశుద్ధమైన సత్పరిపాలనకు నోచుకోగలమా అనే ఆవేదన సామాన్యప్రజల్లో అలజడిని రేపుతున్నది. అవినీతి, అక్రమాలు, దోపిడీ దుర్మార్గాలు అరికట్టగలరా అనే నిర్వేదం హృదయాలను సంక్షుభితపరుస్తున్నది. నిరుత్సాహము, నిస్సహాయత, నిర్వీర్యత దట్టంగా అలముకొంటున్నవి. ఇవన్నీ పైదొలగాలి; ప్రజాహృదయాలు ఆశతో విశ్వాసంతో పరిపూర్ణం కావాలి. దేశం పురోగమించాలి; రాష్ట్రం అభ్యున్నతి నందాలి. ఇదే మా ఉగాది ఆకాంక్ష.

---

## శుభాకాంక్షలు

★

మా పాఠకులకు, ప్రకటనదార్లకు, శ్రేయోభిలాషులకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. ప్రమాదీచ వత్సరం వీరందరికి శుభప్రదమగుగాక!

-జమీన్ రైతు.

---

# జనవాణి

## రెండవ తరగతి పౌరులా?

ప్రత్యేకాంధ్రోద్యమ నాయకులు ఆంధ్రులు రెండవ తరగతి పౌరులుగా జీవించే పరిస్థితి యేర్పడినందుకు గుండెలు బాదుకొంటున్నారు; ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని పరిరక్షించేందుకు నడుము బిగించామని చెప్పుకొంటున్నారు. ఇది నిజంగా ఆశ్చర్యకరంగావుంది. ఆంధ్రులకు ఆత్మగౌరవమంటూ ఏదైనావుంటే అది 1969 తెలంగాణా ఆందోళనలోనే ఆహుతైపోయింది. ఇప్పుడు ఆత్మగౌరవం కోసం ఆరాటపడుతున్న నాయకులు, [illegible] అప్పుడు నిజంగా ఆంధ్రుల ఆత్మగౌరవం కలుషితమై దోపిడిచేయబడిన సమయంలో శ్రీఘ్రగా రాగయుక్తంగా సమైక్యతా గీతాలాపన సాగించారు.

ముల్కీ కానివారు రాజధానిలో బాధలనుభవిస్తున్నమాట యథార్థమే కావచ్చు. కాని రెండవ తరగతి పౌరులను సృష్టించింది ఒక్క ముల్కీయేనా? ఈ నాయకులు దేశంలో ఒక వర్గాన్ని శాశ్వతంగా రెండవ తరగతి పౌరులుగా మార్చివేయలేదా? రోజంతా కష్టించి పనిచేసినా కడుపుకు కూటికి నోచుకోని కార్మికుడు రెండవ తరగతి పౌరుడుకాడా? రాజకీయ నాయకుల ప్రాపుకు నోచుకోని కోట్లాది ప్రజానీకం, [illegible] పొందలేని నిస్సహాయ ప్రజలు ఈ దేశంలో ఏ తరగతి పౌరులు? [illegible] ఉద్యోగి గద్దెపై ఎక్కి చూస్తుంటే సామాన్య ఉద్యోగి ఏమి చేయగలుగుతున్నాడు? అన్ని అర్హతలావుండి, లంచాలు సమర్పించుకొనే స్తోమతలేని నిరుద్యోగి కడుపులో కాళ్ళుపెట్టుకొని పడుకొంటే, ఏ అర్హతాలేని వ్యక్తి ధైలమహిమతో కడుపులో చల్ల కదలకుండా గడుపుకొంటున్నాడు.

రాష్ట్రం వేరైనంతమాత్రాన్నే ఈ పరిస్థితులన్నీ చక్కబడిపోతాయని ఈ నాయకులు హామీ యివ్వగలరా? ప్రథమ తరగతి పౌరులుగా చలామణి అవుతున్న రాజకీయ నాయకులు, 25 ఏళ్లనుంచి పేదజనాన్ని రెండవతరగతి పౌరులుగా మార్చిపారేసిన రాజకీయవాదులు ప్రత్యేక రాష్ట్రంలో పూర్తిగా మరమ్మత్తు అయిపోతారని, ఈ రాష్ట్రాన్ని స్వర్గధామం చేస్తారని ఆశించడం కేవలం భ్రమమాత్రమే! అన్యంగానైనా ఎన్.జి.ఓ.లు వాస్తవాన్ని గుర్తించగలరు. విద్యార్థులుకూడా ఈ ఉద్రేకంలో కొట్టుకపోకుండా తమ భవిష్యత్తులను కాపాడుకొంటారని ఆశిస్తున్నాను.

నెల్లూరు —టి.సుబ్బారెడ్డి బి.ఏ.

▲

## సమైక్యతాసభలు

సమైక్యతావాదులు సభలు పెట్టడం ముదావహమే. కాని వాటిలో ప్రస్తుత సమస్యకు పరిష్కారమార్గం ఎవ్వరూ సూచించడంలేదు. సమైక్య రాష్ట్రంలో ఆంధ్రులకు జరుగుచున్న అన్యాయాలు—అని వేర్పాటువాదులు చెప్తున్నవాటికి ఏ రూ సమాధానాలివ్వడంలేదు. ప్రత్యేక జోన్లు ఆంధ్రులకు అన్యాయం చేయడంలేదా? దానికి పరిష్కారమేమిటి? విద్య, ఉద్యోగాల విషయాల్లో జరుగుచున్న అన్యాయాలను ఉపన్యాసవేదికలలో చెప్పక, ఉద్యమం స్వార్థపరుల [illegible] అని చెప్తే ప్రజలు నమ్ముతారా? అటువంటి సభల వల్ల యేమి ప్రయోజనం?

నెల్లూరు -ఎన్. రామకృష్ణ

▲

## కొత్త సర్వీసులు ఆపాలి!

పల్లెలకు, [illegible] విద్యుత్ [illegible] (మార్చి 30, జమీన్ రైతు)లో రైతు కంట తడిపెట్టకుండా వుండలేడు. మన పల్లెల్లో కాని, ప్రభుత్వంలో కాని ఒక మార్పు అసంభవమనిపిస్తుంది. తమిళనాడులో [illegible] ఒక పద్ధతి ప్రకారం జరుగుతున్నది. రాత్రి 10 గంటలకు వీధి లైట్లు ఆర్పేస్తారు. కరెంటుమాత్రం ఎప్పుడూ వుంటుంది; అయితే అవసరాలకే వాడుతారు. ప్రజలు, ఉద్యోగులు సహకరిస్తున్నారు కాబట్టే రైతులు కరెంటు సరిగ్గా వాడుకోగల్గుతున్నారు. మనవాళ్ళు [illegible]

— కావలి 11 [illegible]

---

# ఇది అన్యాయం!

న్యాయంగా ధర్మంగా వేరాదు; హక్కుగా మనకు దక్కవలసిన వాటికైనా తీవ్ర ప్రయత్నాలు, విజ్ఞాపనలు తప్పటంలేదు. అప్పటికైనా సత్ఫలితాలు కలుగుతాయని, న్యాయం చేకూర్తుందనే నమ్మకమూలేదు. పారిశ్రామికంగా నెల్లూరుజిల్లా ఎంత వెనుకబడివుందో చెప్పడం చర్విత చర్వణమే అవుతుంది. ప్రభుత్వపరంగా గణనీయమైన పరిశ్రమ ఏదీ మన జిల్లాలో స్థాపించబడలేదు. అవకాశాలు పోలెడన్నివున్నా, వనరులుకావలసినన్ని కలిగివున్నా వాటిని సద్వినియోగం చేయాలనే తలంపు ప్రభుత్వవర్గాల్లో కనరాదు.

దక్షిణమధ్యరైల్వేలో 18½కోట్ల వ్యయంతో బ్రాడ్‌గేజ్ వ్యాగన్ల కర్మాగారం నెలకొల్పడానికి రైల్వేబోర్డు నిర్ణయించింది. న్యాయంగా ఆ కర్మాగారం విజయవాడ డివిజనుకు ఇవ్వాలి; బిట్రగుంటలో స్థాపించబడాలి. దక్షిణమధ్యరైల్వే పరిశీలకబృందం బిట్రగుంట, రామగుండం, మౌలాలీ వగైరా ప్రాంతాలు పరిశీలించిన మీదట కర్మాగార స్థాపనకు రామగుండము సిఫారసు చేసిందట. ఇతే వారినివేదికలో బిట్రగుంట అద్భుతమైన కేంద్రంగా పేర్కొనబడింది. బిట్రగుంటలో కర్మాగారం నెలకొల్పడం వల్ల రైల్వేబోర్డుకు సగానికి సగం ఖర్చు తగ్గిపోతుందట. మరొక ప్రాంతంలో అయితే 18½ కోట్లు ఖర్చయేది, బిట్రగుంటలో 1½ కోట్లవ్యయంలో సాధింపబడగలదు. కనీసం ఈ వ్యత్యాసమైనా పరిశీలకబృందం పరిగణించకపోవడం దురదృష్టకరం.

అంతేకాదు; మరే కోణంనుండి చూసినా రామగుండం కన్నా, ఇతర ప్రాంతాలకన్నా బిట్రగుంటే అనుకూలమైందని చెప్పవచ్చు.

రామగుండంలో కర్మాగారస్థాపనకు రైల్వేకు చెందిన స్థలంలేదు; బిట్రగుంటలో కావలసినంతవున్నది. రామగుండంలో రైల్వేక్వార్టర్సు నిర్మించుకోవాలి; బిట్రగుంటలో సిద్ధంగావున్నాయి. నీటిసౌకర్యం బిట్రగుంటకువుంది; రామగుండంకులేదు. బిట్రగుంటలో 4½ లక్షల గ్యాలన్ల నీరు కర్మాగారానికి వాడుకొనే అవకాశముంది. రామగుండం కంటే బిట్రగుంటలో జీవనవ్యయం తక్కువ. రామగుండం పారిశ్రామికంగా అభివృద్ధి చెందింది; బిట్రగుంట రైల్వేటౌన్‌గా గుర్తింపు పొందిందేగాని పారిశ్రామికంగా వెనకబడేవుంది.

ఇట్లా చెప్పుకొంటూపోతే ఎన్నో అంశాలలో బిట్రగుంట అధిక్యత రుజువవుతుంది. ఇవన్నీ పరిశీలకబృందం గమనించినా ఏ కారణం వల్లనో వారు రామగుండంనే వరించారు. ఇతర డివిజన్లకన్నా విజయవాడ [illegible]మైంది; కాని ఆ డివిజనులో యింతవరకు ఒక్క వర్క్‌షాప్ కాని, ఫ్యాక్టరీకాని నెలకొల్పబడకపోవడం ఆశ్చర్యకరం. లేకలేక వచ్చిన ఈ ఒక్క అవకాశానికి లెక్కలేనన్ని అవరోధాలు ఏర్పడుతుండడం శోచనీయం.

కేవలం రైల్వేశాఖకు లాభకరమనే దృష్టితోనేగాక, కార్మికుల భవిష్యత్తు దృష్ట్యాకూడా బిట్రగుంటలో కర్మాగారం నెలకొల్పడం అవసరమనిపిస్తుంది. నిర్మాణంలోవున్న విజయవాడ - మద్రాసు విద్యుదీకరణ పథకం వల్ల బిట్రగుంట లోకోషెడ్ మూతపడుతుంది; 2500మంది రైల్వే ఉద్యోగులు నిరాశ్రయులవుతారు. లేక అక్కడినుండి వదిలిపోవల్సిన పరిస్థితులు ఏర్పడ్తాయి. రైల్వే కేంద్రంగా బిట్రగుంటప్రాముఖ్యత క్షీణించిపోతుంది. ఈ పరిణామం జిల్లా మీద ప్రభావం తప్పదు. వ్యాగన్ల కర్మాగారం బిట్రగుంటలో పెడ్తే ఆ ఉద్యోగులందరికీ అక్కడే అవకాశాలు లభించగలవు. అంతేకాదు; అదనంగా మరొక నాలుగువేలమందికి ఉద్యోగావకాశాలు కలుగుతాయి.

బిట్రగుంటకు ఇన్ని సౌకర్యాలు, వసతులు వున్నా పరిశీలకబృందం వాటన్నిటినీ త్రోసిపుచ్చి రామగుండానికే ఎందుకు ప్రాధాన్యత నిచ్చిందో, ఎందుకీ పక్షపాతవైఖరి నవలంబించిందో అర్థంకాదు. ఇందులో రాజకీయాలున్నాయని మేము ఆరోపించడంలేదు కాని యిది అన్యాయపూరితం అని స్పష్టం చెప్తున్నాము. పరిశ్రమల స్థాపనలో రైల్వేబోర్డులాటి సంస్థకే యీ ధోరణి అనుసరించడం శోచనీయమని భావిస్తున్నాము. ఆరులను, వసతులను తులనాత్మకంగా పరిశీలించి ఏది మేలనిపిస్తుందో ఏప్రాంతం అనుకూలమనిపిస్తుందో దానికి అవకాశం కలిగించడం న్యాయదృష్టి అవుతుంది. కాని అన్నివిధాలా మెరుగైన కేంద్రాన్ని వదలి, ఆదాయంలో వ్యయంలో అన్నిటా నష్టదాయకమైన కేంద్రాన్ని ఎన్నిక చేసుకోవడం మంచిపద్ధతి కాదు. దీన్ని తీవ్రంగా ప్రతిఘటించాలి.

ఇతే ఇంతమాత్రాన్నే ఫలితం అందుతుందనుకోనలేము. రాష్ట్రప్రభుత్వమే కాదు కొంతవరకు కేంద్రప్రభుత్వంకూడా మనజిల్లాను చిన్నచూపు చూస్తున్నది. అది జరగకుండా చూడవలసిన బాధ్యత మన పార్లమెంటు సభ్యుడైన, కేంద్రమంత్రి శ్రీ కె.వి. రఘునాథరెడ్డి మీదవుంది. పార్లమెంటు సభ్యులు శ్రీ ఏ. జనార్దనరెడ్డి శ్రీ కి. కామాక్షయ్య కొంత ప్రయత్నం చేసినట్టున్నారు; రైల్వేశాఖమంత్రి దృష్టికి ఈ సమస్యను తెచ్చినట్టున్నారు. మిగతా పార్లమెంటు సభ్యులు, రఘునాథరెడ్డిగారు కలిసి కేంద్ర ప్రభుత్వానికి నచ్చచెప్పి ఆ కర్మాగారాన్ని బిట్రగుంటకు తెచ్చుకోవాలి.

పారిశ్రామికంగా జిల్లాను అభివృద్ధి చేయాలనే అభిలాషనే మన ప్రజాప్రతినిధులలో వుంటే వారు తక్షణం ఈ కర్మాగార స్థాపనకు కృషిచేయాలి. మాజీముఖ్యమంత్రి పి.వి. నరసింహారావు ఈ విషయంలో కొంత ఔదార్యాన్ని ప్రదర్శించారనే అనాలి. బిట్రగుంటలో రైల్వే వ్యాగన్ల కర్మాగారావశ్యకతను స్పష్టం చేస్తూ ఆయన రైల్వే మంత్రికి లేఖ వ్రాశారు. దక్షిణమధ్యరైల్వే మజ్దూర్ యూనియన్ ఈ లక్ష్యసాధనకు అహరహమూ కృషిచేస్తున్నది; తన శాయశక్తులా ఆందోళన సాగిస్తున్నది. రైల్వే నియోగదార్ల సంఘం తరపున వినతి పత్రాలు పంపడం జరిగింది. ఇదొక సదవకాశం; దీన్నిప్పుడు జారవిడుచుకొంటే మళ్ళీ లభ్యమయ్యేదికాదు. నాలుగువేలమంది కార్మికులకు జీవనోపాధి కల్పించే ఈ బృహత్పథకాన్ని మనజిల్లాకు దక్కించుకొనే ప్రయత్నం తీవ్రంగా జరగాలి. ఆ లక్ష్యం సిద్ధి పొందేవరకు మన ప్రజాప్రతినిధులు కృషిచేయాలి.

---

వారం..వారం ••• చుండి జగన్నాథం

# 'ఫోరం'ల పోరు!

## కాంగ్రెస్‌లోని అసలు సరకు మంచిది కాకపోవడంవల్ల ఏర్పడుతున్న సంకటాలివి!

చైనాతో, పాకిస్తానుతో మనకు పేచీలు ఇంకలో పోయేట్లుగాలేవు. అప్పుడప్పుడు వీటితో మనకు వాగ్వాదాలు సాగుతున్నా, మళ్ళీ యుద్ధం వస్తుందేమోననే భయం వున్నా, ఈ రాజ్యాలతో సమాధానపడడమే మన విధానం.

మనకూ-పాక్ వారికీ గల బలాబలాలను గూర్చి మన ఉభయుల మిత్రదేశం అమెరికా అభిప్రాయంలో మనకు విపరీతమైన యుద్ధశక్తి వున్నది; తాను పాక్ సాయుధశక్తికి ఎన్ని చేర్పులు, కూర్పులు చేసినా భారతదేశం భయపడవలసిన పనిలేదు. ఈ అభిప్రాయాన్ని తెలుసుకున్న మన చాలా మెళకువతో వుండడం మంచిది. ప్రత్యక్షంగా పాక్ సీమకు కిస్సింజర్, ఇరాన్ ద్వారా కూడా అమెరికా పాక్ సాయుధశక్తిని పెంచే అవకాశం వున్నది. ఇక సోవియట్ యూనియన్ మునుపటి వలె ద్వంద్వ నీతిని అనుసరించదని, భారతదేశంతో దానిస్నేహంలో పొల్లుండబోదని అసలు పాక్ సీమకు ఆయుధాలివ్వదని తెలుస్తుంది. అమెరికా వలె రష్యాకూడా పాక్‌రాజ్యానికి యుద్ధసామగ్రి లేక రక్షణ పరికరాలు సప్లయి చేయడానికి మొగ్గిందం టూ పొక్కిన వార్తలు కాదని మన విదేశాంగమంత్రి అన్నారు. ఇది కొంత నయం!



తమాషా చూస్తున్నది!

ఇక చైనా సంగతి ఏమిటి? మరొక శక్తిని దూరంవెళ్ళి విసిరివచ్చే సాధనాలల (మిసిలె సాధనాల) చైనా సాధన చాలవరకు ప్రయోజనకారి అయినదని వినికిడి. అమెరికా మిలిటరీ ముఖ్యుడు అడ్మిరల్ థామస్ మూరర్ అందనా ప్రకారం సోవియట్ యూనియన్‌లోనికి వెళ్ళి, చాలదూరంవెళ్ళి దెబ్బతీయగల మిసిలె శక్తిని చైనా సంపాదిస్తూవున్నది ఈ మిసిలె సాధనాన్ని ICBM అంటారు. ఇక ఆ మరొక ప్రయోగాన్ని చైనా సాధించేస్తున్నది అదిపూర్తి అయితే, 6000 మైళ్ళు (nautical miles) ప్రయాణం చేసి, అమెరికాలోని పెద్ద పెద్ద నగరాలపై సునాయాసంగా దెబ్బతీసి రాగలదు.

మూరర్ ఇచ్చిన 60 పేజీల నివేదికలో అమెరికా-రష్యా-చైనాల ప్రయోగాల వివరాలున్నవి. అమెరికా మెళకువతో వుండి, ఈ రంగాన తన శక్తి క్షీణించకుండా చూసుకోవలెనని ఆయన హెచ్చరించారు.

ఈ కువంటి పోటీగు మనకున్నది. మనం గమనించవలసినది ఈ విషయం.

సామాన్య ప్రజలకు వెలుగు బాట చూపించి, వారి విప్లవాలను-విదోహాలను ప్రవంచమంతటా - ముఖ్యంగా వృద్ధికి వచ్చే మన సీమవంటి ఆసియా దేశాలలో ప్రోత్సహించే విధానాన్ని చైనా అనుసరిస్తుందని అనుకున్నారు. తన దేశం

—కొరకు 10వ పేజీ

# హైదరాబాదులో దొంగల ముఠాల విజృంభణ!

రాష్ట్రం ఆందోళనతో నిండివున్న రోజుల్లో ప్రజలలో ఒక ప్రత్యేక మానసిక వేదన నిండివుంది. ఆ కారణంచేతనే రేషను షాపులో బియ్యం దొరకలేదు, కిరోసిన్‌కు పెద్ద క్యూలు, గవర్నమెంటు ఆస్పత్రులలో రోగులపడుతున్న ఇబ్బందులు ఊళ్ళల్లో తగాదాలు, గ్రామాల్లో కక్షలతోకూడిన హత్యలు, దోపిడీలవంటి మామూలుగా కనపడే సమస్యలు కనపడేవికావు.

నాలుగునెలలు డాక్టర్లు ఆస్పత్రులు తెరవకపోతే జనసంఖ్య తగ్గినట్టు కనపడలేదు; పోతే కొందరు డాక్టర్లకు రాబడి పెరిగింది కూడా! లాయర్లు కోర్టులను బహిష్కరిస్తే మామూలు తీరిగెట్టు జనానికి ఇబ్బంది కలిగినట్టులేదు పనివున్నా లేకపోయినా విరివిగా తిరిగే ప్రయాణీకులకు ఎక్స్‌ప్రెస్ రైళ్ళు, బస్సులు నడవకపోయినా బాధకలుగలేదు.

నలుగురిని కాల్చియినా, పదిమందిని తిట్టి కొట్టియినా ప్రభుత్వం శాంతి భద్రతలు అదుపులోకి తెచ్చేసరికి మళ్ళీ యీ చిన్న చిన్న బాధలు ప్రతిఫలించడం ప్రారంభమయాయి. రాష్ట్రంలో ప్రశాంత పరిస్థితి ఆనేసరికి పోలీసులకు మామూలు కార్యకలాపాలు ప్రారంభమయాయి. దానితో పాటు యీనాటి అనావృష్టి దుర్భిక్ష పరిస్థితులలో యీ చిన్న చిన్న నేరాల సంఖ్య మరీ పెరుగుతుందికూడా; ఇంకో వ్యాపకం లేని జనానికి వాటికూర్చే వున్నదె చెప్పుకోవడం కూడా తప్పదు.

గతవారం హైదరాబాదులో పోలీసులు చాలామంది నేరస్తులను పట్టుకున్నారు. రాష్ట్రంలో విస్తరిస్తున్న ప్రశాంత పరిస్థితికి దీటుగా ప్రజలు అనక్తితో తెలుసుకోవడం ఒక్కటే తేడా. ఆడపిల్లలను ఎత్తుకుపోయి ఇతర రాష్ట్రాలలో అమ్మజూపుతున్న ఒక దొంగలముఠా ఒకటి తెలంగాణా జిల్లా కార్యకలాపాలు సాగిస్తుండేది. దీనివెనుక పెద్దవాళ్ళ హస్తముకూడా వుండివుంటుంది. ఇక్కడనుండి ఎత్తుకొనిపోయిన ఆడపిల్లలను ఇతరరాష్ట్రాలలో కూలీలుగా అమ్మేవారు.

ఆడపిల్లల పెళ్ళిళ్ళుచేయడం ఎంత కష్టమో తెలుసుగదా! ఈ ముగ్గురు దొంగల ముఠా ఆడపిల్లలుగలవాళ్ళ ఇళ్ళకు పోయి వారి పిల్లలకు స్థితిగతులుగల సంబంధాలు ఏర్పాటుచేస్తామని పూర్తిగా వయసులోవున్న ఆడపిల్లలను ఎత్తుకొనిపోయేవారు. తల్లిదండ్రులు కూడా పెళ్ళిచేసే

మా హైదరాబాదు విలేఖరి

బెడద తప్పిందని సంతోషించేవారు. కాని ఆ ఎత్తుకొనిపోయిన యువతులను ఈ ముఠావాళ్ళు రాజస్థాన్‌లోనో హర్యానాలోనో వ్యవసాయ కూలీలుగా అమ్మేవారు; తర్వాత యువతులకు బలాత్కారంగా పెళ్ళిళ్ళుకూడా చేసేవారు. ఒక్క విశేషమేమంటే యీ స్త్రీల ముఠాలో అందరూ ముస్లింలే. వాళ్ళు మోసంచేస్తున్నది ముస్లిం కుటుంబాలలో యువతులనే దిక్కుమాలిన పిల్లలు, అర్థికంగా దిగజారిపోయిన కుటుంబాల ఆధారంగా యీ వ్యాపారం సాగించారు. ఇలాగ వీరు అమ్మిన ముగ్గురు అమ్మాయిలు దొరికేసరికి యీ ముఠా వ్యవహారం బయటపడింది.

ఇది ఇలా వుండగా నిజామాబాదుకు చెందిన నసీరుద్దీన్ నాసిర్ అనే వ్యక్తిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ ప్రబుద్ధుడు మహబూబ్‌నగర్‌లో టిపిసెస్ వర్తకుడుగా మకాం పెట్టి, యీవిడు

—కొరకు 8 వ పేజీ

# ఆంధ్రోద్యమం- 6 నెలల డైరీ

చరిత్రసారం తారీఖులు దస్తావేజులు కాకపోయినా, "ఏదేశం ఏకాలంతో సాధించినదే పరమార్థ"మో భావిచరిత్రకారుడు పరిశోధిస్తే ఆరునెలల ఆంధ్రోద్యమంతో ఎన్ని మలుపులు, ఎన్నెన్ని మార్పులు వచ్చాయో అర్థమౌతుందని .. (సం)

## అక్టోబరు

### 3 తేది:

అర్థశతాబ్దం క్రితం నిజాం వారు జారీ చేసిన ముల్కీ నిబంధనలు రాజ్యాంగబద్ధమైనవని సుప్రీమ్‌కోర్టు తీర్పుయిచ్చింది. పాత హైదరాబాదు ప్రాంతంలో ప్రభుత్వోద్యోగాలకు నిర్దేశించిన వివాస్పద ర్హతలు ఆంధ్ర తెలంగాణా విలీనమయినందువల్ల రద్దుకావని తీర్పులో పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం తరఫున న్యాయవాదులు ఎం. సి. చాగ్లా సి. కె. దఫ్తారీ, రామిరెడ్డి, కె. బి. నరసింగరావు వాదించారు. ఆంధ్ర ఉద్యోగుల పక్షాన ఎ. కె. సేన్, పి. బి. చౌదరి, కె. ఆర్. చౌదరి; తెలంగాణా ఉద్యోగుల తరఫున హెచ్. ఎస్. గురు రాజారావు వాదించారు.

సుప్రీమ్‌కోర్టు తీర్పు వినగానే ముఖ్యమంత్రి పి. వి. నరసింహారావు హైదరాబాదులో "సుప్రీంకోర్టు తీర్పు ఈ విషయాన్ని పరిపూర్తి చేసింది. గవర్నమెంటు ఏవరాలకోసం వేచిచూడ్డం" అన్నారు.

### 4 తేది:

శాసనసభ్యుడు ఎ. శ్రీరాములు సుప్రీమ్‌కోర్టు తీర్పు తీసిన పరిస్థితులను తర్కించి దని, రాష్ట్ర శాసనసభను వెంటనే సమావేశపరచాలని అన్నాడు.

### 6 తేది:

రాష్ట్ర సమితి సంయుక్త కార్యదర్శి బి. వి. రామ్ ప్రసాదరావు - రెండే మార్గాంతరాలున్నాయి ఒకటి-హైదరాబాదును స్వేచ్ఛా మండలం (ఫ్రీజోన్) చేసి, ఉద్యోగాలకు సంబంధించి ఏలాంటి అవరోధాలూ లేకుండా చేయడం. రెండవది-డైరెక్టరేట్లు, సెక్రటేరియట్, హైకోర్టు బెంచ్ తదితర

> ముల్కీతీర్పు ముప్పుతెస్తుందా?
>
> —అక్టోబరు 13 'జమీన్‌రైతు' పత్రిక శీర్షిక.

సంయుక్త కార్యాలయాలు ఆంధ్రప్రాంతానికి తరలించడం అన్నాడు.

### 10 తేది

'సమైక్యరాష్ట్రంలో ఆంధ్రులు ఆత్మగౌరవంతో వుండడమో, పోనడమో ఖచ్చితంగా నిర్ణయించుకోవల్సిన సమయం ఆసన్నమైంది. సమైక్యరాష్ట్రం పేరట ఆంధ్రులు ఇంకా అవమానాలకు బాధలకు గురికావడం అనవసరమని సుప్రీంకోర్టు తీర్పువల్ల తేటతెల్లమయింది'-అన్నాడు కల్లవరెడ్డి శ్రీనివాసులురెడ్డి. రాజధానిని స్వేచ్ఛామండలం చేయాలన్న సమితి నాయకుల ప్రతిపాదనను శ్రీనివాసులు రెడ్డి బలపరుస్తూ, వెంటనే అసెంబ్లీ సమావేశం జరగాలని అన్నాడు.

తెలంగాణా సమితిలు గాంధీభవన్‌లో సమావేశమై ముల్కీ రూల్సును వెంటనే అమలుజరపాలన్నారు.

### 11 తేది:

శాసనసభ్యుడు ఎన్. అమరనాథ్‌రెడ్డి పి. వి. నాయకత్వంలో రాష్ట్ర సమైక్యత పరిరక్షింపబడగలదన్నాడు.

### 12 తేది:

కల్లవరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ముల్కీ రూల్సును వెంటనే రద్దుచేయాలి అంటూ, సమైక్యరాష్ట్రం అన్నితరగతుల ప్రజల శ్రేయస్సును కాపాడలేకపోతే కలసివుండడంకన్నా విడిపోవడమే మేలని, ప్రత్యేకరాష్ట్రం ఏర్పడడమే మంచిదని అన్నాడు.

రాష్ట్ర ప్రభుత్వం నిష్పాక్షికమైతే ముల్కీ రూల్సు అమలు, శాసనం విషయాల్లో సుప్రీమ్‌కోర్టు అభిప్రాయం తీసుకోవాలి- అన్నాడు.


—కొరకు 8 వ పేజీలో


నిమిషాలలో మాయమయిన జలుబు!



అమృతాంజనం

జలుబు, తలనొప్పి, ఒళ్ళునొప్పులు... త్వరగా తగ్గించుకోండి. ... అమృతాంజనం రాయండి. వెంటనే గుణం ఇస్తుంది. 78 సంవత్సరాలపైగా ... అమృతాంజనం! ... దగ్గర ఉంచుకోండి ... కొనుక్కోండి.




అమృతాంజనం 10 రకాలు కలిసినది.
నొప్పులను, బాధలను త్వరగా, రబ్బా తగ్గిస్తుంది.

# రైతులోకం

## ఈతకు 3200 లీటర్లు పాలిచ్చే కర్నాల్ ఆవులు

కర్నాల్‌లోని జాతీయ పాడిపరిశ్రమ పరిశోధనా కేంద్రములో "కరన్ స్విస్" అనే కొత్తరకం ఆవును రూపొందించారు. విదేశాలనుండి దిగుమతిచేయబడిన మేలైన బ్రౌన్ స్విస్ ఆబోతు వీర్యము (గడ్డకట్టించి) ద్వారా సాహివాల్ రెడ్‌సింధీ ఆవులకు పుట్టిన సంకరజాతి ఆడదూడలకు "కరన్ స్విస్" జాతి ఆడదూడలని పేరు పెట్టబడింది.

ఈ కొత్తరకం ఆవుదూడలు పుట్టిననప్పుడు దేశీరకపు ఆవుదూడలకంటే బరువుగావుంటాయి. అవి శీఘ్రముగా పెరిగి యుక్తవయస్సుకు వస్తాయి. ఒక్క ఈతకు సుమారు 3,200 లీటర్ల పాలు ఇస్తాయి. మనదేశపు మామూలు ఆవులు ఒక్క ఈతకు 1800 లీటర్ల పాలు మాత్రమే ఇస్తున్నాయి.

అనగా ఈ కొత్తరకం "కరన్ స్విస్" రకం సంకరజాతి ఆవులు మనదేశపు మామూలు ఆవులకంటే సుమారు రెట్టింపు పాలనిచ్చే అవకాశమున్నదన్నమాట.

### అప్పుడేపుట్టిన దూడల సంరక్షణ

అప్పుడేపుట్టిన దూడల నోటినుండి, ముక్కులనుండి తీసివేయవలసిన పదార్థాన్ని తొలగించాలి. దూడ లిపిడ్రం పెంచెందలు పెట్టకపోయినట్లయితే దాని రొమ్ముమీద చేతులతో మెల్లగా అదుముతూ తీసివేస్తూ అది గాలిపీల్చుకొనేటట్లు చేయాలి.

మొట్టమొదటిసారిగా తల్లిపాలు దూడ జుర్రేటట్లు చేయాలి. ఈ పాలలో పోటీనులు ఎక్కువగా వుండుటయేగాక వీటిలో 'యాంటీబాడీస్' వుండుటచేత దూడకు రోగాలు తగలకుండా కాపాడతాయి.

పుట్టిన దూడ బొడ్డుకు టించర్ అయోడిన్ రాయాలి. ఆతర్వాత రెండు, మూడు రోజులవరకూ క్రమముగా రాస్తూవుండాలి. దీనివల్ల రోగక్రిములు దూడ శరీరములో ప్రవేశించకుండా తగిన రక్షణ వుంటుంది.

### చూడు ఆవుల సంరక్షణ

మామూలుగా ఇచ్చే ఆహారము కంటె చూడుఆవులకు ఎక్కువ ఆహారము పెట్టాలి. అవకు ఏ విధమైన దెబ్బలూ తగలకుండా జాగ్రత్తగా కనిపెట్టివుండాలి.

ఈనేరోజు దగ్గరపడేటప్పుడు ఈ ఆవులను సాధ్యమైనంత ప్రశాంతముగా వుంచాలి. విరేచనకారియైన ఆహారమును పెట్టాలి.

పొదుగుకు ఏ విధమైనహాని కలుగకుండా జాగ్రత్త వహించాలి.

—తరువాయి 10 వ పేజీలో

## 'ఏ' విటమిన్ పుష్కలంగాయిచ్చే 'పాలక్' బచ్చలి

పాలక్ బచ్చలిజాతికి చెందిన ఆకు కూర. దీనిలో పుష్కలముగా పోషక పదార్థములు లభించుటమాత్రమేకాక, దేశమునందు అన్నిప్రాంతములలోను సులభముగా పండించవచ్చును. రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, పంజాబ్, బీహారు, ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రములలో దీనిని విరివిగా పండించుచున్నారు.

దక్షిణ ప్రాంతపు రాష్ట్రాలలో కూడా పాలక్ కూరను సులభముగా పండించవచ్చునని బెంగుళూరులోని భారత ఉద్యాన కృషి పరిశోధన సంస్థవారు చెప్పుచున్నారు.

### పుష్కలముగా పోషక పదార్థాలు

కూరగాయలన్నిటిలోను పాలక్ కూరలో వున్నంతగా 'ఏ' విటమిన్ మరే కూరలోను లేదు. అంతేకాక ఇది తియ్యగా రుచిగా ఉండే కూర. బచ్చలితోను (3,500 ఇంటర్నేషనల్ యూనిట్లు) కారెట్‌తోను (3,150 ఇంటర్నేషనల్ యూనిట్లు) పోల్చినట్లయితే పాలక్‌లో ప్రతి 100 గ్రాముల కూరకు 25,000 ఇంటర్నేషనల్ యూనిట్ల 'ఏ' విటమిన్ లభించును! అంతేకాక, 40-9 మి. గ్రా. ఎస్కార్బిక్ ఆమ్లము, 4.8 మి. గ్రా. ఖనిజలవణములు లభించుతాయి. 100 గ్రాముల బరువు వుండే మాంసము లేక చేపలలో లభించే యామినో ఆమ్లములు అంతేకాక కలిగిన పాలక్ కూరలో లభించుతాయి! ఈ కూర వైద్యశాస్త్రరీత్యా శరీరానికి ఎంతో మంచిది.

### అనువైన వాతావరణం


వాతావరణము శీతలముగాను, సమశీతలముగాను, వుండే ప్రాంతములలో పాలక్ కూరను ఏడాదిపొడవునా పండించవచ్చును. మనదేశపు మైదాన ప్రాంతములలో దీనిని సాధారణముగా శీతకాలపు పంటగా పండించుతారు. వేడిగా వుండే వాతావరణమునకు ఇది తట్టుకొనగలదు కాని, ఎక్కువ వేడికి ఇది తట్టుకోలేదు.

### తగిన నేల

నీరు బాగా వడియు ఇసుకతో కూడిన బీగరనేలలు దీనికి అనుకూలమైనవి. చదును చేసిన నేలలో హెక్టారుకు 25 కి. గ్రా. చొప్పున పాలక్ విత్తనములను చల్లుట కాని, వరుసకు, వరుసకు మధ్య 20 సెం. మీటర్ల దూరము వుండునట్లు నాటుట కాని చేస్తారు.

తేలికనేలలలో విత్తనములను చల్లిన తరువాత నీరు పెట్టాలి. తేమను అనుసరించి

—తరువాయి 10 వ పేజీలో




## పత్తి: హైబ్రిడ్ 4 ప్రశస్తి

మనదేశములో 80 లక్షల హెక్టారుల నేలలో ప్రత్తి పండించబడుతూంది. గడచిన 20 సంవత్సరాలలోను ప్రత్తిపంట హెక్టారుకు 87 కిలోగ్రాములనుండి 123 కిలోగ్రాములకు పెరిగింది. పంజాబ్‌రాష్ట్రములో సగటున హెక్టారుకు 370 కిలోగ్రాముల ప్రత్తిపంట పండుతూంది.

ప్రతి హెక్టారుకు ఎక్కువపంట పండించడానికి, పొడుగుపోచ గలిగిన నాణ్యమైన ప్రత్తిని పండించడానికి భారత వ్యవసాయ పరిశోధనామండలి 1957లో అఖిలభారత సమన్వయీకృత ప్రత్తి అభివృద్ధి పథకాన్ని ప్రవేశపెట్టింది. అప్పటినుంచీ అనేక క్రొత్త ప్రత్తిరకాలు విడుదల చేయబడినాయి. వీటిలో ఇటీవల విడుదల చేయబడిన మేలైనరకాలు: కృష్ణ, ఎం. సి. యు. 5, ఖండ్వా-1, సుజాత, బి-27, భారతి, హైబ్రిడ్-4, బి. ఎన్-13, వరలక్ష్మి. వీటిలో ఎం. సి. యు.-5, సుజాత, హైబ్రిడ్-4 రకాలు ప్రత్తి ఉత్పత్తిలో విప్లవాన్ని తీసుకువచ్చాయని చెప్పవచ్చును.

భారతదేశపు నూలుపరిశ్రమ ప్రపంచ నూలుపరిశ్రమలో రెండవ స్థానమును ఆక్రమించుకుంది.

నాల్గవ ప్రణాళిక ఆఖరుకు మన వస్త్రపరిశ్రమ అవసరాలకు 80 లక్షల బేళ్ళ ప్రత్తి కావలసివుంటుందని అంచనా వేయబడింది. 1983-84 నాటికి ఇది 122 లక్షల బేళ్ళకు పెరగవచ్చును.

1971-72 లో ప్రత్తి ఉత్పత్తి 65.8 లక్షల బేళ్ళని అంచనా వేయబడింది. ఇది అంతకుముందు సంవత్సరపు ఉత్పత్తి

—తరువాయి 10 వ పేజీలో

# 'ప్రమాదీచ' - రూపురేఖా విలాసాలు

నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి

### సాముదాయక ఫలితములు

ఈసంవత్సరం గ్రహాధిపత్యమును మనదేశపు ప్రాముఖ్యాంశములు— వర్షాలు, పంటలు సమృద్ధి, ధరలు అధికం, పత్రికా రచయితలు, అధికారులు, పారిశ్రామికులు, చిత్రప్రదర్శకులు, కళాకారులు, కర్షకులు, కార్మికులు, వివిధవిధ ఉత్పత్తిదారులు అభివృద్ధిదాయకం. కాలసర్పయోగ సంచారం వలన తోపు, ఉరుము, భూకంపం, తుపాను విదేశసమరం పాక్ - భారత్ వివాదం, పాలనాంతరంగ సంక్షోభ, ప్రజాక్షోభం వర్గకారకుల పరిణామమై ధనం, కొన్ని రాష్ట్రముల విభజన, కేంద్రరాష్ట్ర పరిపాలనాధినేతల ఆకస్మిక మార్పు సూచితం. పదగ్రహ లోపించడం సమైక్యత అసంభవం, విభజనకు దోహదం, కుటిలకుతంత్ర నాస్తికపాబల్యం ఇత్యాది శుభాశుభములు సరిసమానములై వున్నవి ఆంధ్ర తెలంగాణా ప్రాంతములకు పొత్తు కుదరదు.

### కేంద్ర పరిపాలన 74లో మార్పు

ప్రధానగ్రహములు రవి చంద్ర శుక్ర కుజ బుధ శనులు. ద్విస్వభావరాశి సంచారము ద్విస్వభావరాశి లగ్నమును చూచుట కుజుడు అస్తమించుట లోపభూయిష్టమై ప్రధాన పాలనాధినేతకు, రాజ్యాంగాధిపతికి శ్రేయోదాయకముకాదు. పరిస్థితులు విషమించి, స్వదేశ విదేశ సాధక బాధకాలు విపరీతమై తట్టుకోలేక కారణములు పుష్కలములగుచుండును. లగ్నాత్ బుద్ధస్థానము, కటుగు చరము. సమర్థతతో పాలకులు వ్యవహరించినను 1974 ఫిబ్రవరి లోగా కేంద్ర పాలనలో మార్పు సంభవము.

### రాష్ట్ర భవిష్యత్తు

ప్రత్యేకాంధ్ర ప్రాముఖ్యత గ్రహాతంత్ర రహస్యగత దోషము మార్చి 19 తేదితో పోయినది. 20 తేది గురుగురు సంయోగము కలిగింది 73 ఏప్రిల్ 11 తేది నుండి మే 11 తేది లోగా ప్రత్యేకాంధ్ర రాష్ట్రము సిద్ధించు అవకాశమున్నది. 73 ఫిబ్రవరి 8 తేది మొదలు, జూన్ 8 తేది వరకు మంగళ శుక్రగ్రహ బద్ధదోషము కలదు అంతరాయములు కలిగినను ఆంధ్రప్రదేశ్ నుండి ప్రత్యేకాంధ్ర రాష్ట్ర ఏర్పాటు తప్పనిసరి కాగలదు.

### ప్రమాదీచ ఆమూలాగ్ర పరిశీలన

ప్రాహదీచ సంవత్సర గ్రహసంచారవలన మహామంది, మహానేతల బలితముగా నున్నది. క్రయం అనతిగ్రమముగా ప్రాయుటకు కీలుకొలుపున్నది. ఆంధ్రసమస్య— గురు నీచ భంగ, కటువిచ్చు ఇరువురు గురు మంగళ సంయోగము 3 73 మార్చి 20 తేది నుండి మే 4 తేది లోగా అవిభక్త రాష్ట్రము నుండి విభక్త రాష్ట్రము వచ్చుటకు అవకాశమున్నది. 73 ఫిబ్రవరి 8 తేది మొదలు జూన్ 8 తేదివరకు కాలసర్ప దోషమువలన విభజనకు అడ్డు కలుగుతున్నది. అతే ప్రత్యేకాంధ్రరాష్ట్ర సిద్ధికి మహా సంక్షోభ ఉపకరించగలదు; మహోచెడ్డ పరిణామములు కాగలవు. రవ్యాది గ్రహ శుభాశుభ మిశ్రమస్థితులలో కేంద్ర పాలన పూర్వాపర గుట్టుకోలేక, నిరంకుశ ప్రవృత్తిచే పతనమునకు దారితీయగలదు. చైనా, పాకిస్థాన్ల దాడికూడా వున్నది. అంతరంగికముగా రాష్ట్రములలో వర్గ రాజకీయాలు ప్రాయపులకరించినను పతనావస్థ రాష్ట్రాలన్నములు కాగలవు. మొత్తం మీద దేశములో ఐక్యత లోపించును.

### వర్షాలు

చైత్ర వైశాఖములలో తొలకరి పాకము. మే 24 తేదీపటాముల రోహిణీ కార్తె; వర్షము కురిసి చల్లబడును. జ్యేష్ఠ ఆషాఢములలో సస్యానుకూల వర్షం. శ్రావణ భాద్రపదములలో పూర్ణవర్షం. ఆశ్వయుజ కార్తికములలో పర్వతావర్ష సమృద్ధి; కొన్నిచోట్ల అతివృష్టి. సకాల వర్షములు కురియును. 7 భాగాలు సముద్రమందు, 10 భాగాలు కొండలు అడవుల యందు, 4 భాగములు భూమిమీద వర్షించును.

### పంటలు

వర్షాధారములైన మెట్టభూములయందు సకాల వర్షంబున పంటలు సమృద్ధిగా పండును. నీటిపారుదల మాగాణిపంటలకు కొద్ది అవరోధంకల్గినను, వరిపంటపండి, మంచిదిగుబడి నివ్వగలదు. మొత్తముమీద అంతటా పంటలు అధికముగా ఫలించును 16 వీసములు పంట ఫలించి, 14 వీసములు పండకపోవును.

### దేశసౌభాగ్యం

4-4-73 ఆంధ్ర సంవత్సరాది నిరయన సంక్రమణమువలన రేవతి దేవగణము, నక్షత్రేశ బుధ స్థిరశని, వారం బుధవారం సూక్ష్మచంద్రోదయ దక్షిణ శృంగం— ఇట్టిండుటవలన ధన ధాన్య వస్త్రములు, బంగారు వెండి, చిత్రవిచిత్ర వస్తువులు దండిగా వుండును కనుక శ్రమగొల్ప కళాపరికరములు విదేశములనుండివచ్చి, మనదేశమున నవీన వస్తూత్పత్తికి అవకాశమీయగలవు.

### సంకట పరిస్థితి

రవి చంద్ర శుక్ర త్రయము ద్విస్వభావ రాశి మీనమందుండుటచే, ద్విస్వభావ రాశి ఉత్తర దక్షిణ భాగములుగా విభజించు సూచనలున్నవి. ఈ సంకట పరిస్థితి తీవ్రముగా వుండబోతుంది.

### ధరలు

ఆహారధాన్యముల ధరలు స్థిరముగా వుండుట దుర్లభము. వ్యాపారుల లోభ వ్యాపారులు వరుస మధ్య. పేదతరగతి వారలను బాధపెట్టియుండును. చిల్లర వ్యాపారుల ధరలు అధికము చేయగలరు.

### మేషసంక్రాంతి

13-4-73 తేది రాత్రి 6-50 గంటలకు రవి మేషరాశియందు ప్రవేశించును.

కన్యను చూచుటవలన భారతదేశము ఉత్తమవృష్టి, పంటలు అధికము ధరలు పెరుగును; ధనధాన్యాభివృద్ధి అంతటా కలహములు. 7-6-73 రాత్రి తెల్లవారుజాము 3-53 గంటలకు మృగశిరకార్తె ప్రవేశం

### ఆర్ద్రాప్రవేశం

21-6-73 తేది తెల్లవారజాము 4-1 గంటలకు ఆర్ద్రాప్రవేశం. ధాన్యాభివృద్ధి అధికధరలు, ధనవృద్ధి.

— తరువాయి 10 వ పేజీలో

# కరువునిధులు గుటకాయ స్వాహా?

## వెంకటగిరి వదంతులు: గూడూరు ఆరోపణలు

వెంకటగిరి తాలూకాలో పి. డబ్ల్యు.డి., మైనర్ ఇరిగేషన్ శాఖల, వారి పన రుల మొదలే అధ్వాన్నంగా వుండగా, గత నవంబరు తుపానుకు మరీ దుస్థితి పాలైపోయాయి; అటువంటి నీటివన రుల మరమ్మతులకు కరువునివారణ పను ల క్రింద మంజూరైన పనులు జరుగుతున్న సమయంలో స్వార్థపరులైన వ్యక్తుల నమ్మ ప్రారంభమైనదని; ఆ నమ్మకాలంలోనే

### పల్లెల వార్తావళి

కొందరు కరువుపనులను తనిఖీ చేయడం, బిల్లులుపాస్‌చేసి డబ్బువ్యవహారం గుట్టుగా జరిగిపోయిందని; కాని కొందరుమాత్రం పనులు చేయకుండానే బిల్లులు డ్రా చేయుటకు ప్రయత్నిస్తున్నట్లు వెంకటగిరిలో పెద్ద వదంతి గావుందని, అందువల్ల తాలూకాలో మంజూరైన ప్రతి కరువు పనిని ఇప్పుడు వ్యక్తిగతంగా తనిఖీచేసి, పనులు జరిగిన వారికి మాత్రం డబ్బు చెల్లి చేటట్లు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఒకవిలేఖరి వ్రాస్తున్నాడు.

పనులు చేయకుండానే చేసినట్లు నమోదుచేసి డబ్బు డ్రాచేసి భోంచేయడం జరిగిందని, ఇంజనీర్లు కంట్రాక్టర్లు-రాజకీయవాదులు కుమ్మక్కయి ఈ పని చేశారని, నమ్మ దగ్గరలో ఈ విధంగా గుటకాయస్వాహా అయిన మొత్తం లక్షలలో వుండినా ఆశ్చర్యంలేదని పదిహేను ఇరవైరోజులక్రితమే మాతో ఒకరన్నారు. పని సమాధానము, స్ఫురికరణ లేనిదే ఇటువంటివి ప్రకటించలేము. పార్టీ స్పర్థల వల్లనో, రాజకీయ ద్వేషాల వల్లనో ఇటువంటి సమాచారం బయటకురాదు. వదంతులరూపంలో వెలువడే కూడా, సాధారణంగా, గోరంతలు కొండంతలుగా చిత్రించబడుతుంటాయి. కరువునిధుల గుటకాయ స్వాహాకు సంబంధించిన వదంతులు కూడా అటువంటి రకమే చెంది వుంటాయేమోనని అనుకోని చలినవల్లుంది. ఇప్పుడు తెలుస్తున్నదానినిబట్టి ఇవి నిరాధారమైన వదంతులు కావనుకోవల్సివస్తున్నది. కొందరు కాలి అల్లాడుతుంటే చేతికిచిక్కినది తస్కరించుకొనిపోయే స్వభావం మాది. ఇక కరువునిధుల కాజేయడంలో విపరీతమేముంది?

కరవో, వెల్లువో ఏదోఒకటి ఎప్పుడూ వుంటుంటుంది. ఇదికాకుంటే అదో, అది కాకుంటే ఇదో ప్రతిసంవత్సరం పొటమరిస్తుంటుంది. ఏదీలేని సంవత్సరమే లేదు ఇటీవల ఈ పరిస్థితులను కల్పించడానికి ప్రకృతి పొరపాటున మరచిపోయినా, మన రాజకీయవాదులైనా కల్పిస్తుంటారు. కరువు, వెల్లువ వారికి వరప్రసాదాలు. అదివుంటేకాని వారికి లాభంలేదు; వారికి, వారి రాజకీయాలకు గిట్టుబాటుకాదు. అంతేకాదు, వెల్లువలంటే ముదుపులు దిట్టాలు. రాజకీయవాదుల స్వార్థం పరమార్థంచేకూర్చే ముఖ్య సాధనాలివి.

కరువు-వెల్లువ పనుల బోగస్ వ్యవహారం ఈనాడు క్రొత్తదికాదు. కాకుంటే సంవత్సర సంవత్సరానికి పరిమాణం తగ్గింది. ఉంటుంది వరిమితం హెచ్చుగా వచ్చి. మార్పేమీలేదు ఆ పరిస్థితి ఈ పనులను చేయకుండానే పూర్తిగా భోంచేసే దశకు వచ్చింది. ఇంజనీర్లు భాగస్వాములు కాగా దేశమునంతట అక్రమాలు జరిగే పీకేవుంటుంది. ఆ ఇంజనీర్లకు అంతటి ధైర్యం రాజకీయవాదుల ప్రోత్సాహంలేనిదే రాదు. అందువల్ల క్షమించరాని ఈనేరానికి శిక్ష అనుభవించవలసివస్తే, రాజకీయవాదులు ఇంజనీర్లకంటె కఠినశిక్షకు అర్హులని మా అభిప్రాయం. అవినీతి, అక్రమాల్ని రూపుమాపుటకు పుట్టించిన అవతారపురుషులుగా ప్రజలను భ్రమింపజేసే దుర్మార్గులు కాంగ్రెస్ వీరు ఎక్కువ శిక్షకు అర్హులు.

జిల్లాలో ఎందుకనో ఈ దోపిడికి సంబంధించి గూడూరు ప్రాంతం చరిత్రకెక్కుతుంటుంది. ఇదివరలో ఇటువంటి కథలు గాథలు అనేకం విన్నాము. ఇక్కడకువచ్చే ఇంజనీర్లు శాశ్వతంగా అక్కడే వుండిపోవటమో అటువంటిదో; కొత్తవాళ్ళు గూడూరుకు పోవడానికి జంకుతారు. ఇక్కడనుండి బయటకు వెళ్ళిపోకుండా తప్పించుకుంటారు. ఇటువంటి సందర్భంలో గూడూరు ప్రత్యేకత ఏమిటి? అక్కడున్న అనుకూల పరిస్థితులేమిటి? ఈ దోపిడి దోహదంచేసినవారెవరు? -ఇవన్నీ చాలా కాలంగా నివృత్తికాకుండావున్న ప్రశ్నలు. నివృత్తి కాలేదనడంకంటే నివృత్తి ప్రయత్నం జరగలేదనడం. జరిగినా వెల్లడికాలేదనడం వుచితంగా వుంటుందేమో!

అసలు సంగతికంటే ఉపోద్ఘాతం దీర్ఘమైపోతున్నది. గూడూరుతాలూకా నెల్లూరుపల్లి కొత్తపాళెం సర్పంచ్ శ్రీ పెనుబోలు రామశేషారెడ్డి ఇలా వ్రాస్తున్నారు:

"మాగ్రామానికి చెందిన చెరువుకు వచ్చే వంటకాలువ రిపేర్లకు కరువుపనుల క్రింద రూ 10,000 లు మంజూరు చేయబడింది. తీరంబ్రాక్టరు కొటవాసి శ్రీ పాశెపు రామచంద్రారెడ్డి. పని జరగకుండానే బిల్లుడ్రాచేసి ఆమొత్తాన్ని తెలుగుపుద్యమానికి ఆదరాభారం తెలిసి 6 తేదీ కలెక్టరుగారిని కలుసుకొని ఒక పిటిషను యిచ్చాను. దోషులను శిక్షించవలసిందిగా కోరాను. నా పార్టీమైన నమ్మకస్తుడైన ఈ విషయాన్ని తీసుకరాగా, దోషులెవరైనా సరే విడిచిపెట్టబోమని అయన అన్నాడు. ఈ విషయాన్ని ఆయన అనేక సభల్లోచెప్పాడు ఈ విషయంలో ఏదో విధంగా సర్దుబాటు చేయాలని కోరుతున్నాను."

—మార్చి 12 విలేఖరి

# ఒంగోలుజిల్లాలో కొత్తపార్టీకి నారపరెడ్డి వర్గం విముఖత

కొత్తపార్టీ యేర్పాటుమీద ప్రజాభిప్రాయం సేకరించడానికి గాను మాజీ మంత్రి దామోదరం మునుస్వామి, సి.వి.కె రావు, కాసు వెంగళరెడ్డి, పి. రాజగోపాల నాయుడు, గద్దె కృష్ణమూర్తి 25 తేదీ ఒంగోలు వచ్చారు. భూమికనకా బ్యాంకు భవనంలో సమావేశం యేర్పాటుచేశారు. ఆరోజే జి.వ. సర్వసభ్య సమావేశం కూడా జరిగింది. దానికి సమితి రాజాలు, శాసనసభ్యులు మంది హాజరవటమేకాక హాజరైనారు. కాని మునుస్వామి కమిటీ సమా

### మా విలేఖరి

వేశానికి చాలామంది ముఖంచాటుచేశారు. 12 మంది శాసనసభ్యుల గాను ఇద్దరంటే యిద్దరే. ఆరేటి కోటయ్య, దాసరి పెరుమాళ్ళ- మాత్రం హాజరయ్యారు. 17 మంది సమితి రాజులగ్గాను నలుగురు - మారెడ్డి రామచంద్రారెడ్డి (కొర్సిపాడు), దొప్పల సూర్యనారాయణ (పర్చూరు), గాయం వెంకటరెడ్డి (తర్లుపాడు), కందారెడ్డి (మార్కాపురం)-వచ్చారు స్థానిక శాసనసభ్యురాలు శ్రీమతి ఎస్. శివరత్నం నాయుడుకి కాసు వెంగళరెడ్డిగారు ఫోను చేస్తే ఆమె పూర్తిగా లేదని సమాధానం వచ్చిందట.

ఆమె సంగతే, నమ్మకస్థులే; రాకపోయినా ఆశ్చర్యంలేదు. మునుస్వామి కమిటీకి ఆతిథ్యం ఇస్తానని ముందుకొచ్చిన ఒక పెద్ద కాంట్రాక్టరు అసలు వేళకు అంతు దొరకలేదు!

లాయర్లు ఎమ్.జి.ఓ. లు మునుస్వామి యిచ్చిన ప్రశ్నాపత్రాన్ని పూర్తిచేసి యిచ్చారు.

మాజీమంత్రి రొండా నారపరెడ్డి ఒంగోలుకు మునుస్వామి రాకకు ముందురోజు వచ్చారు చాలాకాలం తర్వాత ఒంగోలులో ఆయన దర్శనమైంది. ఒంగోలు నానాటికి క్షీణిస్తున్నప్పుడు ఆయన అసెంబ్లీ యలైతే ఉద్యమంలో వున్నారుగాని, ఆయనమాత్రం ఒంగోలుతో తెగతెంపులు చేసుకొన్నారా అనిపించింది. ఆయనయిల్లు కూడా బాడుగకిచ్చేశారు. కొత్తపార్టీతో నారపరెడ్డి సన్నిహితులుకూడా సహకరించేట్లు కనిపించడంలేదు జి.స. చేర్మెన్ దిరిశాల వెంకటరమణారెడ్డి జి.కాం. కార్యనిర్వాహకుడు మహమద్ ఖాసిం సాహెబ్ వగైరాలు మునుస్వామి కమిటీని కలుసుకోకపోవడం కొత్తపార్టీ ఏర్పాటైతే జిల్లాలో బలమైన పునాది లేకపోవచ్చుననే అభిప్రాయానికి దోహదం కల్పిస్తూంది. మొత్తంమీద బ్రహ్మానందరెడ్డి వర్గీయులమనే వారందరూ కొత్తపార్టీపట్ల నిర్వీకున్నట్లు, ఉద్యమకారుల్లో అసంతృప్తి కల్గించింది.

### డి. ఆర్. ఓ.

సమర్థుడు, లోకమెరిగిన అధికారి అని ప్రశంసలనందుకొన్న ఆర్ డి. ఓ. శ్రీ మోహనకుంచె డి. ఆర్ ఓ. గా మార్పు బడ్డారు. అయనస్థానంలో ఆర్. డి ఓ. గా శ్రీ నారాయణ నియమించబడ్డారు.

### ఘరానా మోసం!

కోర్టు ఉద్యోగులు చేసిన ఘరానా మోసం యిది. జిల్లాకోర్టు ప్రాసెస్ సర్వర్ నెల్లూరి వెంకటేశ్వర్లు, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్‌కోర్టు అటెండరు ఇస్మాయిల్ బేగ్ అడిషనల్ మున్సిఫ్ మేజిస్ట్రేట్‌కోర్టు అటెండరు మాచెర్ల పూర్ణచంద్రరావు, మర్కాపురం మున్సిఫ్ మేజిస్ట్రేట్ దగ్గర హెడ్ క్లర్కు పి. జయరామశర్మ లు 6 తేదీ ప్రకాశంపంతులు వద్ద అసిస్టెంట్ కమర్షియల్ ఆఫీసు సిబ్బందిగా పోజుకొట్టి, వచ్చేపోయే లారీలను ఆపి, డబ్బులు వసూలు చేశారట. ఈ నాటకం ఎంతకాలంగా సాగిందారో కాని ఆరోజు మాత్రం పోలీసు చేతుల్లో పడ్డారు. నలుగుర్నీ అరెస్టుచేసి సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరచగా, బెయిల్ మీద విడుదలచేశారు. వీళ్ళను ఉద్యోగాలనుంచి సస్పెండ్ చేయవలసిందిగా జిల్లాజడ్జిని కోరారు.

### పామూరు అగ్నిప్రమాదం

ఎండలు యింకా ముదరలేదు; అప్పుడే అగ్నిప్రమాదాలు! 20 తేదీ పామూరులో అరుంధతీవీధి వరామపీఠి అయింది చాలాయిళ్లుకాలిపోయాయి. నష్టం దాదాపు 12 వేలు వుండవచ్చునట. ప్రమాదం ఎలాసంభవించిందీ ఎవరూ చెప్పలేకున్నారు. పామూరు, పరిసర ప్రాంతాల్లో యిలాంటి సంఘటనలు సంభవించినప్పుడు ఫైరింజన్ల మీద ఆశపెట్టుకోడానికిలేక గ్రామప్రజలే పూనుకొని మంటలార్పుకొన్నారు. పామూరును కేంద్రంగా చేసి ఒక ఫైరింజను ప్రసాదించమని ఐదేళ్లనుంచో మహజర్లు పెట్టుకొన్నా ప్రయోజనం కలగలేదని, ఇకనైనా ఆ వసతి కల్పించమని పామూరునుంచి శ్రీ పి సోమయాజులు విజ్ఞప్తి చేస్తున్నారు.

### ఎస్. బి. అకౌంట్ల ఇక్కట్లు!

ఆందోళనకారుల పుణ్యమా అని హెడ్ పోస్టాఫీసు నవంబరు 21 తేదీ దగ్ధమైపోయింది. తర్వాత పాత ఎస్ బి. బిగకాలో తాత్కాలికంగా, ప్రయోగాత్మకంగా హెడ్‌పోస్టాఫీసు ప్రారంభించారు కాని సేవింగ్స్ బ్యాంకు అకౌంట్లు, క్యుములేటివ్ డిపాజిట్ అకౌంట్లు యింతవరకు ప్రారంభించబడలేదు. ఎస్. బి. అకౌంట్లు ముఖ్యంగా ఉద్యోగులకు, మధ్యతరగతి జనానికి అవసరం. నాలుగు నెలలైనా ఆ శాఖలు తెరవబడకపోవడం ఇబ్బందిగావుంది.

**Panchayat Samithi - Kovur.**

## CHIT SHORT TENDER NOTICE

11/71-72.

Sealed tenders in the prescribed form for the work noted will be received by the Block Development Officer, Panchayat Samithi, Kovur from the registered contractors of the Zilla Parishad, Nellore at his office upto 4-00 p. m. on 4-5-73 and will be opened on the same day at 4-15 p. m in the presence of the tenderers or their Agents by the Block Development officer, Panchayat Samithi, Kovur. Applications will be received upto 5 p. m. on 3-5-73.

1. Tender documents will be issued on 3-5-73 during office hours to the intending tenders on application inviting accompanied by the Treasury Challan towards the cost of scheduled noted against each work to the credit of P. S. Funds Kovur. And another challan towards the sales-Tax for the amounts noted against the work credited to XII. A general sales tax. The amounts are not refundable under any circumstances.
2. If the dates fixed for receiving tenders happen to be an extrordinary holiday, the tender will be received on the following day to the time fixed alreaday and with the maners specified above.
3. The Block Development Officer reserves the powers of rejecting any or all tenders without assigning any reason.
4. All rates should be quoted both in figures and words in rupees and paise.
5. Incom-Tax and sales-Tax clerance certificate should inviourably be enclosed to tender.
6. Every tender should accompany with challan towards earnest mony deposit as noted below against work remitted to the credit of Panchayat Samithi general funds, Kovur in the Government treasury or into the branches of State Bank of India, Nellore. Cheques, Bank drafts and cash will not be accepted under any circumstances.
7. The E M. D. will be refunded after the amount adjusted to P. S. Funds, Kovur to the unsuccessful tenders on applications in writing after intimation sent as rejecting of tender or at the expiration of two months from the date of tender which ever is earlier.
8. The tender should examine closed A.P.D.S.S. study the additions specifications and all the documents which from part of the agreement to be entered in to by the accepted tender.

Tender seals will not be sent by post. They should be obtained in person.

9. The accepted tender should abide to prepare to receive payment when adequate funds are available and he should not press for payment at all for the work done.

| Name of the Work | Cost of tender documents& Sales Tax | E.M.D. for the work | Time for completion of the work | Nature of contract |
|---|---|---|---|---|
| 1. Construction of P.S Office buil'ding Kovur. | Rs. 10 & 0-30 P. | Rs. 1,000 | 5 Months | L.S. Contract |

—M. N. RAHAMAN,
Block Development Officer.

# నెల్లూరు ముచ్చట్లు

## విమర్శకుడు

### అందరికీ ఆందోళన

కలిగిరి రిజర్వాయరు నిర్మాణం, విద్యుచ్ఛక్తి కోత, ఆయిల్ కొరత–జిల్లాలో అన్ని వర్గాల ప్రజలను ఆందోళన పరుస్తున్నవి. వీటి విషయం తీవ్రమైన ఆలజడిగా వుంది.

కలిగిరి రిజర్వాయరు క్రింద అనుమతి తోను, అనుమతి లేకుండానూ సాగైవున్న 30 వేల ఎకరాలలోని పైరును కాపాడుటకు కె. సి. కెనాల్ నుండి 2500 క్యూసెక్కుల నీరు వదిలేవరకూ పాటు పెన్నకు దిగువ; విద్యుచ్ఛక్తి రోజుకు 18 గంటలు సరఫరా చేయాలనీ; కరువు–క్షామ నివారణ కార్యక్రమాల పరిపూర్తి కోసం నిధులు మంజూరు చేయాలనీ–జి. ప. ఛైర్మెన్ శ్రీ మేగోటి విజ్ఞప్తి చేస్తున్నారు.

విద్యుత్ సరఫరా, ఆయిల్ కొరత విషయంలో మార్క్సిస్టు పార్టీవారు కలెక్టరు వద్దకు ఊరేగింపుగా పోయి ఒక నివేదిక కూడా సమర్పించారు. పరిస్థితి తీవ్రంగా వున్నదని హెచ్చరించారు. ఈ విషయములో వీరు కలెక్టరు వద్దకు కూడా రాయబారం పోతారట.

సత్యం ఇటువంటి రాయబారాలు, నివేదికలు అసంఖ్యాకంగా వుంటున్నవి. పరిస్థితి గడ్డుగా, క్లిష్టంగా, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ దెబ్బతినే విధంగా వున్నది. పార్టీ వర్గ రహితంగా అంతరూ కలిసి పరిస్థితులు చక్కబడటకు ఆందోళన చేయడం అవసరం. ఆనం వెంకటరెడ్డి, మేగోటి వగైరాలు చొరవతీసుకుంటే సంతోషిస్తాము.

### వేణుగోపాలరెడ్డి హత్య–మరిముగ్గురు సరండర్

ఈశ్వరవాక వేణుగోపాలరెడ్డిగారి హత్యకు సంబంధించి–సమితి మాజీ అధ్యక్షుడు శ్రీ ఎస్. భాస్కరరెడ్డి; బిత్తలపేరం వాసులు, సోదరులు శ్రీ వాకాటి ప్రభాకరరెడ్డి సుధాకరరెడ్డి రేటెం సూళ్లూరుపేట ఫస్టుక్లాస్ మేజిస్ట్రేటు కోర్టులో సరెండర్ అయ్యారు.

గతవారంలో కామిరెడ్డి రామచంద్రారెడ్డి మన్నె శ్రీహరిగారలు సరెండర్ అయిన విషయం పాఠకులకు తెలుసు.

### మేగోటి విరాగం

జై ఆంధ్ర ఉద్యమంలో ఝుంఝుమారుతంగా నాయకత్వం వహించిన శ్రీ మేనకూరు గోపాలకృష్ణారెడ్డిలో ఏదో విరక్తి, విరాగం ద్యోతకమవుతుంది. ఎవర్ని నమ్మడం? ఏమి చేయడం? అనే నిరుత్సాహం పీక్కుతింటున్నది.

అంత తీవ్రమైన వేడి ఒక్కసారి పోయేటప్పటికి, దాంమందిలో చలవల కమ్మి వస్తూ వున్నాయి. ఇవి తాత్కాలిక దశ అని గ్రహించిన వారిలో ఏ వికారమూ వుండకపోవచ్చు కానీ; శాశ్వతమని విశ్వసించినవారు మాత్రం కుప్పకూలిపోతున్నారు. అయినా విరాగం పొందవలసిన పరిస్థితులేమున్నాయి?

**జవహర్ భారతి**

కావలి జవహర్ భారతి తెలుపటం దలి. 9 తేది నుండి అన్ని క్లాసులలో పాఠాలు ప్రారంభం కాగలవని ప్రకటిస్తున్నారు.

### సమైక్యత జోరు

జై ఆంధ్ర ఉద్యమం దశలవారీగా, తాపిరి తిప్పాకోవడం విధంగా, ఒక తుప్పానుమాదిరి వచ్చి, వచ్చినదాన్నే వెళ్ళిపోయిన తర్వాత, జై ఆంధ్ర ప్రదేశ్ ఉద్యమం దాని క్రింద నిరులాగా, మెల్లగా మెల్లగా సౌమ్యంగా సామరస్యంగా ప్రాకుతున్నది. ఈ వారం కూడా అనంవారి సమైక్యతా సభలు, సమీకరణ సభలు ముమ్మరంగానే సాగయి. గత వారం సర్వేపల్లిలో సర్పంచ్ కనుపూరు వేణు



### గాంధీచౌదరి మరణం

గుంటూరు–గోల్డెన్ టుబాకో కంపెనీ మేనేజరు శ్రీ తూమాటి గాంధీచౌదరి 30 తేదీ గుంటూరులో మరణించారు. వారి వయస్సు 50 ప్రాంతంలో వుంటుంది.

శ్రీ గాంధీచౌదరి కలిగిరి తాలూకా తూమాటివారిపాలెంవాసి. జిల్లా బోర్డు మెంబరుగా వుండిన స్వర్గీయ తూమాటి వెంకటప్పనాయుడు సోదరుడీయన. గుంటూరులో స్థిరపడ్డా నెల్లూరు విద్యార్థిదశ నుండి గాంధీచౌదరి 'జమీన్‌రైతు' అభిమానపాఠకులలో ఒకరు. అకాలమరణానికి గురియైన చౌదరిగారికి కుటుంబానికి, వారి సోదరులకు మా సానుభూతి.

గోపాలరెడ్డి అధ్యక్షతన చెప్పుకోదగిన సమైక్యతా ప్రదర్శన జరిగిన తర్వాత, ఆనం వెంకటరెడ్డి సమైక్యతాబృందం ఇతర ప్రాంతాలు వెలిబోసుకున్న కేంద్రీకరించినట్టుంది ఆశ్చర్యమేమిటంటే–మూడు నెలల క్రితం ఆనం వారిపట్ల కొన్నోకనిపించిన వ్యతిరేకత ఈ నాడు ముప్పాతికవంతు తగ్గిపోయింది. ఆ నాడు ఇక ఆనం వారికి రాజకీయరంగంలో మరి దీకట్లయినా వృద్ధాయా అని అనుకొన్నవారు యిప్పుడు ఆయిష్టంగానే అయినా వారి బలాన్ని, లోలోపల దాగివుండిన వారి నిర్మాణ కీయ శక్తిని గుర్తించవలసి వస్తున్నది. ఆనం వర్గంలో కొంత మైనస్ అయినా వాళ్ళని గణనీయమైన వర్గంగా, పటిష్ఠమైన బలంగా నేడు మిగిలింది. పెనుకెరటానికి తలవొగ్గి, ఆ ప్రమాదం తీరిపోయిన తర్వాత యథాప్రకారం నిలబడినట్టు కంపిస్తున్నది.

కొన్ని విఘటితురా వార్తాపత్రికలు మిగతా వర్ని అసంబద్ధం పర్యటించింది. కపాడి పాళెంలో మాజీకౌన్సిలర్ ఎస్. దేవదానం అధ్యక్షతన చిన్నసభ అనుకొంటే అది చివరికి బహిరంగసభ అయింది. చేపూరి మహదేవయ్య, తేరే రాయప్ప కూడా ప్రసంగించారు. మాజీకౌన్సిలర్లు ఆంతోని, జి. బి. ప్రకాశం కూడా చేరడంతో పాళెంలోని అన్నివర్గాలు ఒకటయ్యాయి. చిన్న వూరేగింపు కూడా చేశారు. సంతపేటలో ఆపోలో బషీర్ అధ్వర్యంలో, వాకిపర్ల వీరయ్య అధ్యక్షతన ఒకసభ జరిగింది. మునిసిపల్ ఆఫీసురోడ్డులో మాజీ కౌన్సిలర్ మారుతీప్రసాద్ ఏర్పాటు చేసిన చిన్న సభకూడా పెద్దసభయింది. ఫతేఖాన్‌పేటలో అల్లాబక్షు ఆనం వెంకటరెడ్డిగార్ని ఆహ్వానించి సభ పెట్టించాడు.

కాంగ్రెసు సోషలిస్టు ఫోరమ్ యువకుడు, శ్రీ ఎల్. వి. కృష్ణారెడ్డి కూడా పోటాపోటీగా సమైక్యతా సభలు పెడుతున్నారు. తిప్పరాజువారిసత్రం, నవాబుపేట, రంగనాయకులపేటల్లో ఫోరమ్ తరఫున ఏర్పాటైన సభల్లో కాలేజి లెక్చరర్లు కె. వెంకటరెడ్డి, ఎస్. వి. రమణయ్య, టి. వర్ధాలి రామరెడ్డి వగైరాలు ప్రసంగించారు.

### ఉగాది సన్మానం

ప్రతిఉగాదికి శ్రీ తిక్కవరపు రామరెడ్డిగారు తన సతీమణి స్వర్గీయ సుదర్శనమ్మ సంస్మరణగా ఒక కళాకారిణి సన్మానించి, క్రొత్త సంవత్సరాన్ని కళాపోషణతో ప్రారంభిస్తారు. 'ప్రమాదీచ' సన్మానం స్థానిక వైణికురాలు కుమారి వి. లక్ష్మీదేవి పొందింది. ఉగాదినాడు సుదర్శనమ్మ మహిళామందిరి ఆవరణంతో శ్రీ విశ్వనాథ శ్రౌతి వేదపారాయణం, పంచాంగ శ్రవణంతో ప్రారంభమైన సన్మాన కార్యక్రమాన్ని కలెక్టరు సతీమణి శ్రీమతి కె. ఇందిరాదేవి అధ్యక్షించారు. శ్రీమతి కె. తాయారమ్మ సుదర్శనమ్మగారి సంస్మరణోపన్యాసం తర్వాత, డి.కె.డబ్ల్యు కాలేజి సంగీతశాఖ అధ్యాపకురాలు శ్రీమతి వి. జానకిదేవి గజ్జెల శాస్త్రివారి 'శాంతికుడు' కావ్యాన్ని సుదర్శనమ్మగారికి అంకితమిస్తూ వ్రాసిన పద్యాలను శ్రావ్యంగా పాడారు. తర్వాత కుమారి వి. లక్ష్మీదేవిని డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారి సతీమణి శ్రీమతి లక్ష్మీకాంతమ్మ సత్కరించారు. శ్రీమతి రేబాల ఇందిరాదేవి వందన సమర్పణ తర్వాత సన్మానితురాలు వాత్య సహిత వీణాకచేరి చేసింది. చల్లని వాతావరణంలో చక్కటి కార్యక్రమం!

### సవరణ

ఎఫ్. సి. ఐ. ఎరువుల కుంభకోణానికి సంబంధించి నెల్లూరులో జరిగిన సి. బి. ఐ. దర్యాప్తులో ఎస్. రాఘవరెడ్డి అండ్ కంపెనీతో పునకాలేమి పట్టుబడలేదట. ఈ సవరణను పాఠకులు గమనించవలసిందిగా ప్రార్థన.

### నెల్లూరు బజారు

| | | | |
|---|---|---|---|
| మొలగొలుకులు | పాతది పుట్టి | | 700-00 |
| ,, | క్రొత్తది | ,, | 630-00 |
| మసూరి | | ,, | 650-00 |
| ఐ. ఇ. టి. 1991 | | ,, | 620-00 |
| రత్న | | ,, | 580-00 |
| ఐ. ఆర్. 20 | | ,, | 550-00 |
| శనగలు | | ,, | 500-00 |
| ఈశ్వర్లు | | ,, | 450-00 |

7వ పేజీ కొరవ

లను ఆకట్టుకొన్నారు. స్వరసంపత్తి, లయ సిద్ధి, గాత్రమాధుర్యం సంగమించి, త్యాగరాజ హృదయం చెడకుండా సాహిత్య పోషణ కూడా జరిగింది. హంసలో 'రామా నిన్నే నమ్మినాను' చిరకాలం జ్ఞాపకం వుండేటట్లుగా పాడారు. టి.ఆర్. కృష్ణా వమోహన్, గురువాయూర్ దొరై మృదంగం, వినాయకరాం ఘటం కచేరికి శోభించాయి.

తర్వాతి రోజు పద్మశ్రీ టి.ఎన్.కృష్ణన్, చంద్రశేఖర్ వయోలిన్ యుగళం దాదాపు 5 గంటలు విందు చేసింది. ఈ కచేరికి

## శ్రీ పందిపాటి సుబ్బరామరెడ్డి మరణం



సుబ్బరామయ్యగారి పూర్వరూపం.


కోవూరు తాలూకా యల్లాయపాళెం వాసి, స్వాతంత్ర్యోద్యమంతొలిరోజులలోనే దూకి జైలుశిక్షకూడా అనుభవించిన దేశభక్తుడు, దీర్ఘకాలం కద్దరు వ్యాపారాన్ని పాటించిన కాంగ్రెస్ అభిమాని శ్రీ పందిపాటి సుబ్బరామరెడ్డి 5 తేదీ హృద్రోగంతో దివంగతులైనారు. వారి వయస్సు 68 సంవత్సరాలుంటుంది.

శ్రీ సుబ్బరామరెడ్డి 1921లో సనుకుంటూము, స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో గ్రామము వదలి ఉద్యోగానికి రాజీనామా యిచ్చారు. ఉప్పుసత్యాగ్రహిగా జైలుకు పోయారు. అప్పటి నుండి పదవీకాంక్ష లేకుండా అజ్ఞాతంగా కాంగ్రెస్‌ను అభిమానిస్తున్నారు, సేవిస్తున్నారు.

సుబ్బరామరెడ్డి సౌమ్యుడు; గంభీరుడు; ఒడిదుడుకులులేకుండా, వంకర నడకలు లేకుండా వర్తన ప్రకటనలేకుండా, తన జీవితం ప్రశాంతంగా గడిపిన వ్యక్తి. నన్నూరి నాటకు పొందూరు ఖద్దరు, బంగారు ఉత్తానూ, తళతళమెరిసే ఫేము కళ్లద్దాలు, శ్రీమంతుల సహజమైన దర్పం.

సుబ్బరామరెడ్డిగారికి గాంధీజీపట్ల భక్తి ఎక్కువేమో నిపిస్తుంది తనసావరణంలో ఇంటికెదురుగా బాపూజీ విగ్రహం ప్రతిష్ఠించుకొని నిత్యం దర్శించుకోవడం అందుకు నిదర్శనం. 1933లో గాంధీజీ నెల్లూరు జిల్లా పర్యటనంతా సుబ్బరామరెడ్డిగారి కారులో ఆయన డ్రైవింగుతోనే జరిగింది. వేగానికి తోడు సమర్థత ప్రదర్శించిన ఆయన డ్రైవింగును గాంధీజీ మెచ్చుకున్నారు; తన ప్రశంసను ఒక లేఖద్వారా ప్రకటించారు కూడా. (గాంధీజీ దస్తూరితోవున్న ఆ ప్రశంసావాక్యాలలేఖ ప్రతిరూపచిత్రాన్ని చూడవచ్చు). డాక్టర్ రాజేంద్రప్రసాద్ వగైరా మహానాయకుల ప్రశంస కూడా శ్రీ సుబ్బరామరెడ్డి పాత్రులైనారు

తండ్రిని కోల్పోయిన రామచంద్రారెడ్డి, పి. ఎల్. రెడ్డిగారలకు మా సానుభూతి


The owner was good enough to drive the party himself and did it well
31-12-33 M K Gandhi


1933లో తన పర్యటనలో శ్రీ పందిపాటి సుబ్బరామరెడ్డిగారు పార్టీన్ని తెచ్చుకుంటూ గాంధీజీ స్వదస్తూరితో వ్రాసిన ప్రశంసాపత్రం. దానిలోని మాటలు: The owner was good enough to drive the party himself and did it well —M. K. Gandhi — 31-12-33.

కూడా దొరై మృదంగం, వినాయకరామ్ ఘటం సమకూర్చారు. వీరి అనుకూలంవాయించేటప్పుడు విశ్వరూపం దాల్చాలా అనిపించింది. లయవిన్యాసంలో సవరసాలు ఒప్పించవచ్చుననే సత్యాన్ని నిరూపించారు.

29 తేదీ రాధావాళియర్ (కేరళ) గాత్రకచేరి రక్తి కట్టలేదు గాత్రంలో నిండుతనం లోపించింది. కర్ణాటక సంగీతానికి కావల్సిన గమకాలు కొరవడ్డాయి. శ్రీమతి లత (కేరళ) అద్భుతంగా వయోలిన్ వాయించింది, అగ్రశ్రేణి విద్వాంసురాలనిపించింది.

కర్నూలు సంగీత కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ చంద్రమౌళి చివరి రోజున మండి కచేరి చేశారు ఈయనలో నేదనూరి రాగభణితి, బాలమురళి స్వరసాహిత్య పోకడలున్నాయి ఈ కచేరి తర్వాత లలితసంగీతం ఏర్పాటుచేయకుండా వుంటే అందుకోసం వచ్చిన జనం గలభా వుండేదికాదు.

ప్రతిరోజూ స్థానిక సంగీతకారుల కచేరీలుకూడా జోడించబడ్డాయి. శ్రీ వేమూరి వెంకటసుబ్బయ్యగారి కుమార్తె కుమారి రమ చక్కగా పాడింది గాత్రం బాగుంది; కాని కర్ణాటక శైలి లోపించింది వృద్ధికి రాగల సంగీతకారిణి. శ్రీ ఎన్. పి. ఆర్. ఏకల్ రావుది మండిగాంతు; శ్రావ్యంగా పాడాడు హాయిగా కచేరిచేశారు. శ్రీ కె. కామేశ్వరరావు త్యాగరాజ అపరూప కీర్తనలతో శ్రోతలను మగ్ధులను చేశారు. కుమారి వి. లక్ష్మీదేవి వీణ బాగా వాయించింది. శ్రీ చెంచురామయ్య, శ్రీమతి కె. హైమవతీదేవి (డాక్టర్ కె. నారాయణయ్య గారి సతీమణి) వీణాయుగళం కూడా బాగా రక్తికట్టింది ప్రోత్సహించదగిన స్థానికులు చాలామంది వున్నారు. వారందరికీ ఈ త్యాగరాజోత్సవాలు వేదిక కావడం ముదావహం.

**వివాహమునకు–ముందు–వెనుక పోయిన యవ్వనమును తిరుగాపొందండి.**

మీవ్యాధి వీరకమైనను దిగులుపడవద్దు. పురుషత్వంతక్కువ ఇంద్రియ బలహీనత, బాల్యంలో వృద్ధత్వం, స్వప్నస్కలితం శరీర బలహీనత, అజీర్ణం, మలబద్ధకం, శీఘ్రస్కలితం, మూత్రంలో ఇంద్రియం కలిసిపోవుట, నరముల బలహీనత, వివాహమైన తర్వాత, నిరుత్సాహం కలుగుట యిటువంటి గుణములు గలవారు శృంగార రహస్య నిపుణులైన డా. సూరజ్ చౌదరి గారిని సంప్రదించండి.

**సూరజ్ చౌదరి డిస్పెన్సరీ** కో-ఆపరేటివ్‌బ్యాంకు ఎదుట. (మదీనా వాచ్‌కంపెని ప్రక్కన) 16/112, ట్రంకురోడ్డు—నెల్లూరు.

# విద్యుత్ సరఫరాలో పక్షపాతం!

## ప్రజాందోళన అరణ్యరోదనమైపోయింది!

రైతులు ఎంత ఆందోళనచేసినా, ఎంత మొత్తుకున్నా, యెంత ప్రాథేయపడినా జిల్లాలో విద్యుత్ సరఫరా పరిస్థితి బాగుపడలేదు. దీన్ని గూర్చి మాట్లాడటం మేము ఇదివరకు వెలిబుచ్చినట్టు అరణ్యరోదనంగానేవుంది; చెవిటివానిముందు శంఖానివూదినట్లే వుంది. వినిపించుకునే అధికారిలేడు; పట్టించుకునే నాథుడులేడు.

విద్యుత్ కొరత విషయం అందరికీ తెలుసు; అక్షరజ్ఞానం లేనివారికికూడా తెలుసు. అందువల్లనే 24 గంటల సరఫరా యివ్వడంలేదని ఎవ్వరూ అడగడంలేదు. అడుగుతున్నదల్లా — ఉన్నకాలమున్నంతలో వ్యవసాయానికి ప్రాధాన్యమివ్వవలసిందని, యిచ్చేగంటలు వ్యవసాయానికి అనుకూలంగా యివ్వవలసిందని; ఆ పరిమిత సరఫరా అయినా అవిచ్ఛిన్నంగా యివ్వవలసిందనిమాత్రమే. విద్యుత్ అధికార్లు న్యాయమైన, సముచితమైన యీ కోర్కెను వినిపించుకోరే! లక్ష్యపెట్టరే! పట్టించుకోరే! విద్యుత్ కొరతవల్ల యీ కోర్కె ముఖ్య విషయం విస్మరించుకోవడంకూడా జరుగుతున్నది—జిల్లాలోనే ఒక ప్రాంతంలో యెక్కువ గంటలు, ఇంకో ప్రాంతంలో తక్కువగంటలు యివ్వడం భావ్యంకాదని, అందరికీ సమానంగా సరఫరా చేయాలని విజ్ఞప్తిచేయడం జరుగుతున్నది దీనిని వారు వినిపించుకున్నట్లు కనపడదు. అందువల్లనే రైతులు కలెక్టరును ఆశ్రయిస్తున్నారు; ఆయన సహాయాన్ని అర్థిస్తున్నారు ఆయన విద్యుద్బోర్డు అధికార్లతో చర్చలు జరిపారు; పర్యవసానం ఏమిటో తెలియదు. కలెక్టరుగారు ఏదైనా చేయగలుగుతారనే మేము ఆశిస్తున్నాము; హైదరాబాదుకు ప్రభుత్వం వద్దకు రైతులు నేరుగా రాయబారం పోవలసిన అవసరం కల్పించరనే అనుకుంటాము.

అన్నిటికంటే తక్కువకోత వ్యవసాయానికి. కాని ప్రత్యక్షంగా చూస్తే దానికేకోత ఎక్కువగా కోసేస్తున్నారు అధికారులు! కోతల కాలాలనుబట్టి చూస్తే వ్యవసాయదారులు కనీసం 12 గంటల సరఫరా అయినా కోరవచ్చు. కాని ప్రస్తుత విద్యుత్ పరిస్థితి బట్టి అది సాధ్యంకాదన్నారు. ముందు నాలుగు గంటలే అవకాశం అన్నారు; తర్వాత ఆరుగంటలు ఇస్తామన్నారు. ఈ కోతలు పంపకాలు పత్రికా ప్రకటనలలో, హైదరాబాదు స్థాయిలో కాగితాలమీద కనపడాల్సి వేరు; ఆచరణలో భిన్నంగా వుంటున్నది. క్లిష్ట పరిస్థితి అంతే రైతులూ సహకరించకుండాపోరు; ఆరుగంటలు కాకుంటే ఆరు విడతలుగా సరఫరా అయినా సమ్మతిస్తారు. కాని వ్యవసాయానికంటే ఎక్కువశాతం కోత విధించబడిన రంగాలకు ఆ పరిమితి మించి సరఫరాయిస్తూ, వ్యవసాయానికిమాత్రం వాత పెడితే చూస్తూ వూరుకోవడం సాధ్యంకాదు.

విద్యుత్ సరఫరా విషయంలో వ్యవసాయేతరరంగాలకు విధించబడిన నిర్బంధాలు ఖచ్చితంగా అమలుజరపడంలేదు. జిల్లాలో నెల్లూరు కేంద్ర పట్టణాలలో ఈ విషయం స్పష్టంగా కనపడుతుంది. సినిమాలు ఒక ఆట రద్దుచేయడంయినవో, యింకే విషయంలోనూ విద్యుత్ కోత కఠినంగాలేదు. పరిశ్రమలు, వర్కుషాపులు, లైటింగులు వగైరాలు యధావిధిగా జరిగిపోతున్నాయి. పట్టణాలలోవున్నవారికి విద్యుచ్ఛక్తి కొరతవున్నదనే విషయమే తెలిసేట్టులేదు. దాని దుష్ప్రభావం గ్రామాలమీద, వ్యవసాయంమీద పడుతున్నది ఉన్నవసతులు పట్టణాలకు సరిపోగా, మిగలా సగాలా గ్రామాలకు సర్దుబాటుచేసి రైతులను అగచాట్లపాలుచేస్తున్నారేమో ననిపిస్తున్నది.

గ్రామాలమధ్యకూడా పంపిణీ సమానంగాలేదు. మేము అనేక ప్రాంతాలవారిని విచారిస్తున్నాము. ఆరుగంటల సరఫరా కొన్నిచోట్లనందిస్తుంటే; ఇంతకు రెట్టింపు సరఫరా పొందేప్రాంతాలకూడా వున్నాయి పగలు రాత్రి సమానంగా సరఫరా అవుతున్న ప్రాంతాలున్నాయి. లైటింగు కలిగా యివ్వబడుతున్న ప్రాంతాలున్నాయి. ఇంకో ప్రక్క నాలుగుగంటలు, అంతకు తక్కువ మాత్రమే సరఫరా యివ్వబడుతున్నది. కొన్నిరోజులలో అయితే ఆ నాలుగు గంటలకుకూడా గతివుండడంలేదు. ఒక వుదాహరణ చూడండి: ముత్తుకూరు మార్గంలో బుధవారం రాత్రి రెండుమంచి శుక్రవారం ఉదయంవరకు సరఫరాయేలేదు. అంటే ముప్పయి గంటలసేపు లేదన్నమాట! నాలుగు గంటలు యిస్తున్నారన్నాము; ఆ యిచ్చేనాలుగుగంటలు రోజూ రాత్రి పది తర్వాత యిస్తున్నారేకాని, పగలు ఇవ్వడములేదు. వ్యవసాయానికి పగలివ్వకుంటే వుపయోగంలేదని రైతులు చెప్తున్నారు; కనీసం సగం పగలు, సగం రాత్రి ఇవ్వమని విన్నవించుకున్నారు; రోజూ మార్చి రోజైనా ఆ విధంగా ఇచ్చేట్టుచూడమని విజ్ఞప్తి చేసుకున్నారు; కొన్ని ట్రాన్స్‌ఫార్మర్ల క్రింద ఒకరోజు, మరికొన్నిటి క్రింద ఒకరోజు ఎక్కువకాలం ఇవ్వగలిగితే ఎక్కువ ప్రయోజనకరంగా వుంటుందని మొరపెట్టుకున్నారు. ఏమి చెప్పుకున్నా అధికార్లు పెడచెవిన పెడుతున్నారు; వీలు కాదంటూ త్రోసివేస్తున్నారు. శోచనీయంగా వుంది పరిస్థితి.

విద్యుద్బోర్డుకు సంబంధించి జిల్లా రెండు డివిజన్లుగావుంది. దక్షిణభాగంకంటే, ఉత్తరభాగంలో పరిస్థితి మెరుగావున్నట్టు కనపడుతుంది. ఆరుగంటలకు తక్కువ సరఫరా ఎక్కడా వున్నట్టులేదు. ఆ ఆరుగంటల్లో మూడుగంటలు పగలు, మూడు గంటలు రాత్రి ఇస్తున్నారు బుచ్చి వగైరా ప్రాంతాల్లో ఇంకా ఎక్కువకాలం ఇవ్వబడుతున్నట్టుంది. దక్షిణ డివిజన్లో అన్ని పీడర్లక్రింద ఇస్తున్న సరఫరాపట్టీచూస్తే, ఎక్కడా నాలుగు గంటలకుమించి ఇస్తున్నట్టులేదు. ఉత్తర దక్షిణ భాగాలమధ్య ఈతేడా ఏమిటి? అక్కడున్న అవకాశం ఇక్కడ లేకుండా ఎట్లాపోతున్నది? దక్షిణ డివిజన్లోకూడా ఇందుకూరుపేట, మైపాడు ప్రాంతంలో తక్కిన ప్రాంతాలకంటే ఎక్కువగా యివ్వబడుతున్నట్టు చెప్తున్నారు. ఆ భేదాన్ని యెందుకు పాటిస్తున్నారు? కొత్తూరు, గూడూరు, పొదలకూరు, వెంకటగిరి, వెంకోట సబ్‌స్టేషన్లక్రింద చాల పీడర్లలో పగలు యిస్తున్నారు నెల్లూరు సబ్‌స్టేషన్ క్రింద ముత్తుకూరు, కోవూరు పీడర్లకు రాత్రిపూటమాత్రమే యిస్తున్నారు. ఈ విధంగానే పొదలకూరు, గూడూరు, నాయుడుపేట, సూళ్లూరుపేట సబ్‌స్టేషన్ల క్రిందకూడా కొన్ని ప్రాంతాలున్నాయి. పగటిని రాత్రికి, రాత్రిని పగలుకు నిర్ణీత పద్ధతిలో ఎందుకు మార్చి మార్చి యివ్వకూడదు? అదీకాక—వ్యవసాయానికిచ్చే ఈ నాలుగుగంటలుగాక, కొన్ని పీడర్లక్రింద లైటింగుకు అదనంగా యిస్తున్నారు అటువంటి సౌకర్యం అందరికీ ఎందుకు కల్పించకూడదు? ముత్తుకూరు పీడర్ వంటివి—శాశ్వతంగా దెబ్బ కొట్టుకోవలసివస్తున్నది. కొన్ని ప్రాంతాలుమాత్రం యీవిధంగా యెందుకు బలిగ్రస్తం కావాలి?

ఈవిధమైన పక్షపాతపు సరఫరాకు కారణం అధికార్లు పలుకుబడులకు లొంగడమేననే అపోహ ప్రజల్లో గట్టిగా ఏర్పడిపోయింది. అది నిజం కాకపోవచ్చుగాక, వారిలో అసంతృప్తి, అసహనం పెరిగిపోతున్నాయి. సరఫరాలో ఈ తేడాలను, పక్షపాతాలను తొలగించడం అవసరం. అన్నిప్రాంతాలను సమానంగా చూడడం అవసరం. వ్యవసాయానికి న్యాయమైన వాటాపంపిణీ అవసరం. కనీసం ఎనిమిదిగంటలైనా; అందులోసగం పగలు—సగం రాత్రి అయినా యిచ్చేట్టు చూడటం అవసరం. 80 మెగావాట్ల విద్యుదుత్పత్తి నెల్లూరులో నిరాఘాటంగా జరుగుతుంటే, నెల్లూరు జిల్లాయే కొరతతో అలమటించడం— ఇక్కడి విద్యుత్ అధికార్ల చేతకానితనంవల్లనే ననే అభిప్రాయం వుంది. వారు బోర్డుతోనో, ప్రభుత్వంతోనో పోరాడగలిగితే, జిల్లాకు మరికొంత ఎక్కువ సరఫరా అయ్యే అవకాశముండవచ్చునని కొందరి ఆశ. వారివైపు ఆ స్పృహ, ఆ ఆసక్తి వున్నట్లేలేదు!

ఒకవైపు విద్యుత్ కొరతతో కటకటలాడిపోతుంటే, ఇంకోవైపు వందలాది కొత్త కనెక్షన్లు ఇవ్వడం విపరీతంగానే వుంది. ధనం పోతాయనుకుంటే, నిర్మాణం పూర్తిచేసుకోవచ్చు; సరఫరా పరిస్థితి మెరుగు పడ్డాక, కనెక్షన్లు ఇవ్వవచ్చు. అంతేకాని ఇప్పుడు కనెక్షన్లివ్వడమేమిటి?

——

# సి. ఆర్. పి. వ్యవహారం

—శ్రీ జనార్దనరెడ్డి వివరణ

రాజ్యసభసభ్యులు శ్రీ ఎన్. జనార్దనరెడ్డి ఇలావ్రాస్తున్నారు—

30-3-73 'జమీన్‌రైతు'లో ప్రత్యేకరాష్ట్రవాదులు 'సి.ఆర్.పి. గోబ్యాక్' అని కాక, 'సి.ఆర్.పి. స్టేబ్యాక్' అనేరోజులు ఆసన్నమయినాయని నేను 27వ తేదీ ఢిల్లీలో పత్రికాప్రకటనచేసినట్టు వ్యాఖ్యానించారు ఆ వార్తా ప్రచారం ఎంత దురుద్దేశ్యపూర్వకమైనదో, తప్పుదారి పట్టించేదిగావుందో వివరించదలచాను.

27 తేదీ పార్లమెంటు సెంట్రల్‌హాల్లో ఆంధ్ర పార్లమెంటు సభ్యులంతా ఒకచోటచేరి ఇష్టాగోష్ఠి జరుపుతున్నప్పుడు నేనూ అక్కడకు వెళ్ళడం జరిగింది. అంతలో అక్కడున్న ఒకసభ్యుడు మీ జిల్లాలో సమైక్యతా సభలు జరుపుతున్నారే అని నన్నువర్ణించి అడుగగా ప్రముఖమన్న ప్రత్యేకవాది, సీనియర్ సభ్యుడు అయిన శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణగారు కాస్త పరిహాసధోరణిలో, కించపరచేవిధంగా "సమైక్యతావాదులు సభలు జరుపుతున్నారులే, సభకు యాభైమంది వస్తే 150 మంది సి. ఆర్. పి. ని పెట్టుకొని సభలు జరుపుతున్నారు" అని అన్నారు. నేను అప్పుడు ఇలాఅన్నాను— "సభలకు జనం బాగావస్తున్నారు—యీ పరిస్థితులలో సమైక్యతావాదులు యేమి చెప్తారోననివినడానికివస్తున్నారు. సి.ఆర్.పి. రక్షణ ఒక ప్రత్యేకవాదులకేఅవసరము పొరపాటు. ప్రత్యేకవాదుల ఉద్యమాలలో ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండ సి. ఆర్. పి. సమైక్యతావాదుల ఇళ్లకు, వారి ఆస్తులకు రక్షణ యిచ్చింది. అలాగే కొన్ని ప్రాంతాలలో మేము వూరేగింపులు జరిపితే—నా కండ్లతో నేను చూచాను—ఎటువంటి దుస్సంఘటనలు జరగకుండ సి.ఆర్.పి. ని ప్రత్యేకరాష్ట్రవాదుల యిండ్లవద్ద రక్షణ పంపడము జరిగింది అదిగాని, యిదిగాని, ఎవరికీ అవమానకరమైన విషయముగాదు. జనసమ్మర్దముతో వుత్సవము జరిపేటప్పుడు ఎవరు ఏమి చేస్తారో ఎవరికి తెలియదు. మేము ఎక్కడ జాడ రెచ్చగొట్టేవిధంగ వుపన్యాసాలు చేయలేదు. అందువల్ల ఎవరైనగాని, సి.ఆర్.పి. గోబ్యాక్ అనిగాని, సి.ఆర్.పి. స్టేబ్యాక్ అనిగాని అనవసరంలేదు. ఈ పోలీస్ రక్షణ అందరికి అవసరం" అని అన్నాను బహుశ అక్కడ పత్రికా విలేఖరులు వుండివుండవచ్చు. అంతేగాని పై విషయాలను గూర్చి నేను పత్రికా ప్రకటనలు ఏమీ విడిచేయలేదు. సమస్యను పరిష్కరించాలన్న తత్వముగల నేను రెచ్చగొట్టి దానిని జటిలము చేసేవిధంగా ఎందుకు మాట్లాడుతాను? సి.ఆర్.పి.ని గురించి నేను పై విధంగా వ్యాఖ్యానించినట్లు శ్రీ కొమ్మారెడ్డి ఉంకించినట్లు పత్రికలలో వచ్చింది. మొదటినుండి పత్రికా ప్రకటనలతో యీ మహాసమస్య జటిలమౌతూ వచ్చింది. బహుశ దానిలో అంతర్భాగమై వుంటుంది ప్రకటనకూడా.

దీనివిషయంగా ఎం. ఎల్. సి. శ్రీ రాజగోపాలనాయుడుగారు నెల్లూరు నుండి ఒక ప్రకటన చేస్తూ నా గ్రామములో సి. ఆర్. పి ని వుంచుకున్నానని ఎత్తిపొడిచారు. నా గ్రామములో అవసరములేదుగాని గర్వంగా, దూరంగా వున్న కళాశాల పురిపాకలను మాజీ సభ్యుడు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి గారి తగులబెట్టండి అన్న పిలుపు నందుకొని, పోకిరితనంగా తగులబెట్టే ప్రమాదమున్నదని పోలీసును నేనే కోరి కళాశాల దగ్గర వుంచడము జరిగింది. అది నాకేమి అవమానకరముగాదు. "మనుష్యులను లాగండి, చంపండి, యిండ్లు తగులబెట్టలేరా? యిది తగులబెట్టలేరా" అని వుపన్యాసాలు సాగించే నాయకులు మా ప్రాంతములో వున్నట్టే ఆ రక్షణ కల్పించుకోవలసి వచ్చింది — కాలేజీ. అందులో అవమానమేమున్నదో నాకు తెలియదు. జిల్లా పేరు మోసిన ప్రత్యేకవాది జిల్లాపరిషత్ అధ్యక్షులు, శ్రీ మే.గో.రె. గారు తనయింటికి, సి ఆర్. పి. రక్షణ కావాలని కోరినట్లు విన్నాను. అంత మాత్రాన తప్పా? అవమానమా?

——

# నెల్లూరులో సంగీత తిరునాళ్ల

పండితాంధుల సాంబమూర్తి అసాధ్యుడే! ఇంత గందరగోళంలోనూ, ఈ కరెంటు కరువు రోజుల్లోనూ దిక్కుండగా సంగీత తిరునాళ్ల జరిపించేశాడు. టౌన్‌హాలు ఆవరణలో చల్లని పందిరివేయించి, 24 తేదీ నుండి 31 దాకా చక్కని చెవి విందులు చేయించాడు. దీక్షతో నిర్వహిస్తున్న కార్యక్రమమైనందువల్ల కాబోలు ఈ అల్లర్లు ఆందోళనలు అడ్డురాలేదు.

విశేషంగా నిర్విఘ్నంగా సాగుతున్న ఈ త్యాగరాజ సప్తాహోత్సవాలకు నాయకత్వం సాంబమూర్తిగారిదే అయినా, నేపథ్యంలో వుండి సహకరిస్తున్నవారు చాలామంది. ముఖ్యంగా—టౌనుహాలు ఆవరణాన్ని ఉచితంగా యిస్తున్న శ్రీ ఆరేలరెడ్డి; మైక్ ఏర్పాట్లు ఉచితంగానేకాక బ్రహ్మాండంగాకూడా ఏర్పాటుచేస్తున్న సంగీతాభిమాని, రెడ్డి అండ్ రెడ్డి యజమాని శ్రీ వరదారెడ్డి; పరేశ ఆనందరావుగారు నుండి తాంబూలాలు పంపి సహకరిస్తున్న వారు, స్థానిక సంగీతకారులను అక్షయపాత్రలతో సత్కరిస్తున్న ఉదారులు — యిట్లా చెప్పుకోటూపోతే పెద్ద పట్టికే అవుతుంది. పోతే—ఈసారి ప్రత్యేకత—ఒక్కరోజు కచేరి ఖర్చులను శ్రీ దుగ్గిరెడ్డి సుబ్రహ్మణ్యంశెట్టి, నెల్లూరు బ్రాహ్మణ సంఘం వారు భరించుకొన్నారు. ఇట్లా తలా ఒక చెయ్యివేసి ఈ సంగీతరథాన్ని లాగుతున్నారు. ప్రతి ఏటా దాదాపు 6వేలు ఖర్చుతో జరుగుతున్న ఈ వుత్సవాల్లో యిల్లిల్లా కృషిమో ధనమో యిస్తూంది. ఏమి ఇచ్చుకోలేని వాళ్ళు దోసెడు బియ్యం తెచ్చి అక్షయపాత్రలో వేసి, దణ్ణం పెట్టడంకూడా ఈ వేదికలో చూడొచ్చు. ఈ కార్యక్రమానికి యింత విజయవంతంగా జరగడానికి ఆర్గనైజర్ వై. వి. శాస్త్రిగారి కార్యదీక్ష కారణం.

* * *

ఈ సంవత్సరం కార్యక్రమ వివరాల్లోకి వస్తాం. మొదటిరోజు స్థానిక విద్వాంసుడు శ్రీ వి. రామనాథశర్మ మంచి పాండిత్యాన్ని ప్రదర్శించాడు గాత్రమాధుర్యం ముదుపరికన్నా మెరుగైంది. సంగీత పాఠాలతో జీవనం చేస్తున్న శర్మగారికి తగినగుర్తింపు రాకపోవడం విచారకరం.

ఇప్పుడిప్పుడే పైకి వస్తున్న శ్రీమతి మణికృష్ణస్వామి 25 తేదీ కచేరీ చేసింది. చక్కగాపాడింది. గాత్రం ఎం.ఎస్. ను పోలివుంది. వీణా ధమ్మగారి సంప్రదాయక శిష్యురాలైన శ్రీమతి బృందా, ముక్తలను పోలిన చక్కని కాలమానం; గరుడ మునుసామి సుబ్రహ్మణ్యంగారిని పోలిన రాగస్వర ప్రస్తారములతో సంగీతయొక్క ఔన్నత్యాన్ని ఆమె చక్కగా పోషించింది. ప్రక్కవాయిద్యాలస్థాయి చాలలేదు.

25 తేదీన కచేరీచేసిన శ్రీ కళ్యాణరామన్‌కు గాత్రసౌలభ్యముంది; శాస్త్ర పోకడలమీద మోజుకొద్దీ రక్తికట్టింది. 'కోటీల్లనవస్వరసంచరుల' అను కృతిలో సాహిత్యం మరుగునపడిపోయి, కేవలం సంగతులకే ప్రముఖస్థానమిచ్చాడు. కచేరి సగం అయినతర్వాత రాగమాలికనుండి ఆ ప్రాణాన్ని అందించడం ప్రారంభించారు.

**త్యాగరాజోత్సవాలు**

**— ఒక సమీక్ష —**

అంటే అప్పటికే జలపిపోయి సాత్విక స్థితికి వచ్చాడన్నమాట. దీనికి వయొలిన్ వాయించిన శ్రీ వేదగిరి సంగీతనిధి. నీరు మాధుర్యంకోసం పోవలసిన పోకడలను కొన్నింటిని తనసహకారంద్వారా గాయకునికి సూచించారు. పంతువరాళిలో హిందోళం, తోడిలో అఠాణకైశిక గ్రహభేదం చేసి వినిపిస్తున్నపుడు, మళ్లీ అనాదాన్ని తన మౌలికరాగంలో మేళవించినప్పుడు శ్రోతలు ఆనందపరవశులయ్యారు.

27 తేదీ శ్రీ పాతూరు వి. వి. సుబ్రహ్మణ్యం కచేరి నక్కలక్షణ సమన్వయంగా వుంది వైశంభ్యసలి గోల్ల రాత్రి 11 గంటలకు కచేరి ప్రారంభించినా శ్రోత

—తరువాత 6 వ పేజీలో

# ఆంధ్రోద్యమం డైరీ

(8వ పేజీకొరవ)

తెలంగాణా ప్రజా సమితి నాయకుడు కె. రామకృష్ణారెడ్డి- రాజధాని స్వేచ్ఛా మండలం చేయాలనడం అర్థరహిత మన్నాడు.

## 13 తేది:

రాష్ట్ర మంత్రివర్గం సమావేశమై సుప్రీంకోర్టు తీర్పును పరిశీలించింది. త్వరలో సముచిత నిర్ణయం తీసుకోగా మని ముఖ్యమంత్రి పి. వి. అన్నాడు.

కమ్యూనిస్టు పార్టీ ఒక ప్రకటనలో- కేంద్రప్రభుత్వం, రాష్ట్రంలోని అన్నిపార్టీలు రాష్ట్ర సమైక్యత, తెలంగాణాకు రక్షణ కల్పించడాలను ఆమోదించాయని; ఆ లక్ష్యంతోనే పరిష్కారం కనుక్కోవాలి; తాసిల్దారు స్థాయివరకు ఉద్యోగాలను ప్రాంతీయీకరణ చేయాలని సూచించింది.

## 15 తేది:

శాసనసభ్యుడు ఎ. శ్రీరాములు గుంటూరులో మాట్లాడుతూ- సమైక్య రాష్ట్రం, ముల్కీరూల్సు ఈ రెండిలో ఏదో ఒకదాన్నే

---

### నవసంవత్సరాది
### 4-4-73 నాడే ప్రారంభం
## హోమియోపతిక్ క్లినిక్
By Qualified Homoeopathic Doctor.

## బాలాజీ హోమియో క్లినిక్
డా॥ పి. మదన మోహనరావు
D. H. M. S.
బాలాజీనగర్ - నెల్లూరు-2.

---

## ఫ్యాక్టరీల నిర్మాణానికి

శ్రీ వేణుగోపాల్ కంట్రాక్టర్సువారు అన్నిరకముల రైస్‌మిల్లులు, ఆర్డ్ గేటర్సు ఎక్స్‌పెల్లర్సు మొదలైనవాటి నిర్మాణానికి చాలా కాలమునుండి పేరుపొందినవారు.

ఇంతవరకు ఆంధ్ర, తమిళనాడుల లోని వివిధప్రదేశాలలో అనేక నిర్మాణములుచేసిన వీరు ఆధునిక, సాంకేతిక విజ్ఞానంతో, చాలాకాలం మన్నికగావుండే విధముగా, వృధాఖర్చులులేకుండా మీరు కోరిన రీతిగా మీ నిర్మాణములను సకాలములోచేయుదురు.

ఆయా లైసెన్సులను తెప్పి చేరాద్యత, మీ పూర్తిసంతృప్తి పొందేబాధ్యత వారిదే. అన్ని వివరములకు, సలహా సంప్రదింపులకు:-

**కె. వేణుగోపాలాచారి,**
మేనేజింగ్ డైరెక్టర్.
హరనాధపురం - నెల్లూరు-3.

---

## ఒంగోలు జిల్లాజడ్జి కోర్టులో
### O. P. No. 56 of 72

కె. యశోదమ్మ —పిటిషనరు.
సిహెచ్. యానాదిరెడ్డి —రెస్పాండెంట్.

యీ నెంబరున పిటిషనరు తన కుమార్తెయగు కె. లక్ష్మీదేవి మైనరు అయినందున పిటిషనరును గార్డియనుగా నియమించ లసినదిగా పిటిషను దాఖలుచేసుకొనియున్నందున అక్షేపణలున్నవారు పైకోర్టువారికి ఉదయం 11 గంటలకు 18-4-73 తేదిన స్వయముగా గాని, వకీలుద్వారాగాని మనవిచేసుకొనేది.

—గాదంశెట్టి సత్యనారాయణ,
పిటిషనరు అడ్వకేటు.

---

కోరుకొంట్రన సమయం వచ్చిందన్నాడు.

తెలంగాణా ప్రజాసమితి ముల్కీని వెంటనే అమలు చేయాలన్నది.

## 17 తేది:

పి. వి. ఢిల్లీలో ఇందిరాగాంధి, మిర్ధాలతో చర్చించాడు. ముఖ్యమంత్రి చర్చించిన అన్ని పరిష్కార మార్గాలను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించి ఒక నిశ్చితాభిప్రాయానికి వచ్చిన తర్వాత కేంద్రప్రభుత్వం తన విధానాన్ని నిర్ణయిస్తుందని వారన్నారు. హైదరాబాదును ఫ్రీ జోన్ చేయడం, రాజధానిమార్పుడం సూచించబడ్డాయికాని, వాటికి మంచి రెస్పాన్సు రాలేదు. వాటివల్ల రాష్ట్రం రెండవుతుందనే భావం వెలువడి పి. వి. తో ఉపముఖ్యమంత్రి బి. వి. సుబ్బారెడ్డికూడా ఢిల్లీ వెళ్ళాడు.

ముల్కీ సమస్యమీద ఆంధ్రమంత్రులు క్యాబినెట్‌నుండి వైదొలగాలని పార్లమెంటు సభ్యుడు తెంవాడ పాపిరెడ్డి ప్రకటించాడు. సమైక్య రాష్ట్రంలో ముల్కీ రూల్సు అనంతమన్నాడు బి. వి.

## 18 తేది:

రాష్ట్రమంత్రివర్గ సమావేశం సుప్రీమ్ కోర్టు తీర్పుమీద నిర్ణయం తీసుకోడానికి రాష్ట్ర ప్రభుత్వానికి యింకా కొంత వ్యవధి కావాలన్నాడు పి. వి.

ప్రధాని అధ్యక్షతన కేంద్ర మంత్రివర్గం పొలిటికల్ అఫైర్సు కమిటీ ముల్కీ రూల్సును చర్చించింది కానీ నిర్ణయమూ తీసుకోలేదు. రెండు ప్రాంతాలకూ ఆమోదకరమైన పరిష్కారం రాష్ట్ర ప్రభుత్వమే సూచించాలని అభిప్రాయపడింది.

## 19 తేది:

ఎ. శ్రీరాములు ముల్కీరూల్సును ఏ రూపంలో నైనా అమలుజరిపే ప్రయత్నం జరిగితే దాన్ని తీవ్రంగా ప్రతిఘటిస్తాం; శాసనసభ్యులు, యువకులు బాహాటంగా తమ అభిప్రాయాలు వెల్లడిచేయాలి అన్నాడు.

## 20 తేది:

తాడేపల్లిగూడెం తాలూకాకు చెందిన నెక్కంటూడి శ్రీరామమూర్తి (27) నిడదవోలు లాడ్జిలో ఆత్మహత్య చేసుకొన్నాడు. ముల్కీకి నిరసనగా తాను ఆత్మహత్య చేసుకొంటున్నానని, ఉద్యమం ప్రారంభించడానికిగాను రు 142 లు వదిలి వెళ్తున్నానని జాబు వ్రాసిపెట్టాడు.

గద్వాల్ సభలో పి. వి.– 15 రోజుల వ్యవధి యివ్వండి, నన్ను నమ్మండి, నేను మిమ్మల్ని నిరాశపరచను, అందరికీ న్యాయం కలుగచేస్తాను అన్నాడు.

నెల్లూరులో పత్రికా విలేఖరులతో శ్రీనివాసులు రెడ్డి ముల్కీ అమలు సమైక్యతకు మరణశాసనం అన్నాడు.

గుంటూరుజిల్లాకు చెందిన ఎం. ఎల్. ఎ. లు, ఎం. ఎల్. సి. లు, ఎం. పి. లు గుంటూరులో సమావేశమై చర్చించారు. మంత్రులు అనగాని భగవంతరావు, శ్రవణం జయపద సమావేశానికి హాజరయ్యారు. రాష్ట్రవిభజన ప్రతిపాదనలకు తీవ్రంగా ఖండించి, సమైక్యంగా వుండటమే మేలన్న అభిప్రాయాన్ని ఏకగ్రీవంగా ప్రకటించారు.

వాల్తేరులోని ఆంధ్రయూనివర్సిటీ మెడికల్ కాలేజి, యితర సంబంధ కాలేజీల యాజమాన్య అధ్యక్షులు సమావేశమై "మాకు సమైక్యరాష్ట్రం కావాలి, కానీ ఆంధ్రప్రాంతంవారి భవిష్యత్తుం భగ్నమయ్యే సమైక్యరాష్ట్రంకాదు." అని తీర్మానిస్తూ, 24తేది వీలూరులో ముఖ్యమంత్రిని కలుసుకొని చర్చించాలనుకొన్నారు.

## 21 తేది:

రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గం ముల్కీం గూర్చి గంటసేపు చర్చించింది. ప్రభుత్వ చర్యలను పి. వి. వివరించాడు. రాష్ట్ర సమైక్యతకోసం వెంటనే సమస్య పరిష్కరించవలెనని కార్యవర్గం అన్నది.

సెక్రెటేరియట్ ఎదురుగా టి. అమృతరావు ('విశాఖ ఉక్కు' అమృతరావే!) నిరవధిక నిరాహార దీక్షకు కూచున్నాడు. నాలుగుగంటల తర్వాత అరెస్టు చేశారు. ముల్కీ రద్దు లేదా ప్రత్యేకరాష్ట్రం- ఈ ధ్యేయం నెరవేరేవరకూ దీక్ష విరమించేదిలేదు పొమ్మన్నాడు.

## 22 తేది:

అమృతరావు జైల్లో దీక్ష వహిస్తున్నాడు.

## 23 తేది:

తిరుపతికి వెళ్తోవస్తున్న ఆరోగ్యమంత్రి ఇబ్రహీం అలీ అన్సారీని భక్కిరుపల్లి రోడ్డు జంక్షను దగ్గర విద్యార్థులు అటకాయిస్తే, ఆయన పర్యటన మానుకొని తిరుగుదారి పట్టాడు.

కర్నూలులో శాసనసభ్యుడు మద్దూరు సుబ్బారెడ్డి-చాలాబాధగా గురించతున్నా రాష్ట్ర సమైక్యతకోసం ఓర్పు వహించిన దిన ఆంధ్రులకు యికపై ఆ సహనం వహిస్తుందేమోనని భయంగావుందన్నాడు.

## 24 తేది:

వీలూరు సభలో విద్యార్థులు పి. వి. ని గలభా చేశారు. బి. వి, భగవంతరావు, హయగ్రీవాచారి, వెంగళరావు, మూర్తిరాజు, జయప్రద, మండలి కృష్ణారావుకూడా సభకువచ్చారు. తన నిర్ణయానికి యింకా వ్యవధియిమ్మని పి. వి. కోరాడు. ఆంధ్ర, వెంకటేశ్వర యూనివర్సిటీ విద్యార్థి ప్రతినిధులు నెలరోజులలోగా పరిష్కరించ పోతే ప్రత్యక్ష చర్యకు దిగుతామని తీర్మానించారు.

కడప విద్యార్థులు డాక్టర్ ఎల్లా రెడ్డి కారును, రేణిగుంటను రామ్మూర్తి కారుకు బస్సు పట్టాలు దాటించిన 30 సిబ్బంది రైల్వే సిగ్నల్సు తెగగొట్టారు. గుంటూరులో హర్తాళ్; లాయర్లు కోర్టులకు హాజరుకాలేదు. బాపట్ల కాలేజి విద్యార్థులు సమ్మెచేశారు.

## 25 తేది:

ప్రధాని పిలుపున చవాన్ హైదరాబాదు వచ్చాడు. చర్చలు సాగుతుండగానే ఆంధ్ర తెలంగాణా మంత్రులమధ్య విభేదాలు తలెత్తాయి. వాటిని తొలగించడానికి వారితో ముఖ్యమంత్రి వేర్వేరుగా చర్చించాడు. రాష్ట్ర సమైక్యతా పరిధిలోనే సమస్య పరిష్కారం కావాలనడంతో ఏకాభిప్రాయం కుదిరినా, సర్వీసుల ప్రాంతీయకరణ ఏ స్థాయివరకు జరగాలి అనేదాట్లో విభేదాలు వచ్చాయి. హైదరాబాదులో ఆంధ్రుల ఉద్యోగాలు, విద్యావకాశాల విషయంలో భద్రతంగా వుండాలని ఆంధ్ర శాసనసభ్యులు మంత్రులమీద వత్తిడి తెస్తున్నారు.

మంత్రివర్గ సమావేశం తర్వాత మంత్రి బి. రెడ్డి గదిలో ఆంధ్రమంత్రులు చేరి రేపు చవాన్ కలుసుకొని తమ అభిప్రాయాలు వెల్లడి చాలనుకొన్నారు.

డైరెక్టరేట్లను రీజనల్ ఆఫీసులుగా మార్చి ఆంధ్ర తెలంగాణా ఉద్యోగుల మధ్య వైషమ్యాలను తొలగించవలసిందిగా తెలంగాణా స్టీరింగ్ సంఘాధ్యక్షుడు కె. రామకృష్ణారెడ్డి చవాన్ కోరాడు.

నెల్లూరులోని కాలేజీలు, హైస్కూల్సు విద్యార్థులు సమ్మె ప్రారంభించారు. ఊరేగింపుచేశారు. ఒక్క వి. ఆర్. కాలేజి, మాత్రం జరగలేదు. తిరుపతి కాలేజి లన్నీ సమ్మె.

## 26 తేది:

చవాన్ చర్చల్లో సమైక్యరాష్ట్ర పరిధిలోనే పరిష్కారం జరగాలనే ఏకాభిప్రాయం వెలువడింది. కాంగ్రెసు పార్టీలోని వివిధ వర్గాల నాయకులు ప్రధాని నిర్ణయానికి బద్ధులమైనట్లు చెప్పారు. విదేశ పర్యటన మధ్యలోనే మానుకొని వచ్చిన మునిసిపల్ మంత్రి ఎం. మాణిక్‌రావు యింట్లో తెలంగాణా మంత్రుల సమావేశమయ్యి ముల్కీరూల్సు అమలు జరపాలని తీర్మానించారు. మొత్తం 20 మంది అరు గ్రూపులుగా చవాన్‌ను కలుసుకొన్నారు. వారిలో 11 మంది ఆంధ్ర మంత్రులు, 9 మంది తెలంగాణా మంత్రులు. హైదరాబాదుకు ముల్కీరూల్సు వర్తించకుండాచేయాలని ఐదుగురు ఆంధ్రమంత్రులు ప్రకటించగా, తెలంగాణా మంత్రులు మాణిక్‌రావు, టి. రాజారామ్, మదన మోహన్ తీవ్రంగా వ్యతిరేకించారు. ఎ. పి. సి. సి. అధ్యక్షుడు ఇస్మాయిల్‌కూడా చవాన్‌ను కలుసుకొన్నాడు. రాష్ట్రవిభజన ఒక్కటే సమంజసమైన పరిష్కార మార్గమని తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షుడు బి. సత్యనారాయణరెడ్డి, ఎం. ఎల్. ఎ. ఈశ్వరీబాయి చవానుకు చెప్పారు.

హైదరాబాదులో తెలంగాణా ఉద్యోగులు ముల్కీకి అనుకూలంగా ఊరేగింపు జరిపారు. అందులో మొట్టమొదటసారిగా గెజిటెడ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

గూడూరు విద్యార్థులు సమ్మెచేసి, ఊరేగింపు చేశారు. నెల్లూరు బి. టి. కు విద్యార్థు గూడ్సు, ప్యాసింజరు రైళ్ళనాపారు.

## 27 తేది:

ఉదయం చవాన్ ఢిల్లీ వెళ్తూ ముల్కీ సమస్య కొద్దిమంది తెలంగాణా గెజిటెడ్ ఆఫీసర్లకు సంబంధించిన సమస్యగా వుంది అన్నాడు. ముఖ్యమంత్రి మంత్రులు, శాసనసభ్యులతో మాట్లాడిన తర్వాత రాష్ట్ర సమైక్యతకు అత్యధికమైన మద్దతు వుందని పించిందన్నాడు. ఎ. శ్రీరాములు చవాన్ ఆంధ్రనాయకులను నిరాశ కల్గించిందన్నాడు.

విశాఖ లాయర్లు సమావేశమై ముల్కీ నైనా రద్దుచేయాలి, ప్రత్యేక రాష్ట్రమైనా యివ్వాలి అని కోరారు. వీలూరులో పూర్తి హర్తాళ్. విద్యార్థులతో ప్యాసింజర్సు, కాకినాడ దగ్గర డాక్టర్ రైల్వే పెన్‌ను ఆపారు.

నెల్లూరుజిల్లాకు చెందిన ఏడుగురు ఎం. ఎల్. ఎ. లు— రేబాల దశరథ రామిరెడ్డి ఓరేపల్లి వెంకటసుబ్బయ్య, పెళ్ళకూరు రామచంద్రా రెడ్డి, నువ్వుల వెంకటరత్నం, గొట్టిపాటి కొండపనాయుడు, పిట్టల వెంకటసుబ్బయ్య, ఎం. నానాదాస్: ముగ్గురు ఎం. ఎల్. సి. లు— గునుపాటి రామచంద్రారెడ్డి, వెంకటగిరి రాజా, డేగా రామగోపాలరెడ్డి: జి. ప. ఛైర్మన్ మేనకూరు గోపాలకృష్ణారెడ్డి, జి. ప. వైస్‌ఛైర్మన్ జి. పరంధామరెడ్డి, ఒకప్రకటనలో యిట్లా అన్నారు: ముఖ్యమంత్రి రాష్ట్ర సమైక్యతను కాపాడుటకు, ఉభయ ప్రాంతాల సంక్షేమాన్ని పరిరక్షించుటకు అన్ని చర్యలు తీసుకొంటున్నాడు; ఆయనకు తగిన వ్యవధి, బలం అందరూ యివ్వాలి— ఇదీ ఆ ప్రకటన!

## 28 తేది:

హైదరాబాదు రాజకీయవర్గాల్లో కొత్త వివాదం సెక్రెటేరియట్, డిపార్ట్‌మెంట్ హెడ్డాఫీసుల్లో తెలంగాణా ఉద్యోగుల సంఖ్య వివరీతంగావుందని కొందరు ఆంధ్ర మంత్రులు పి. వి. కి ఫిర్యాదు చేశారు; బి. వి. తో మాట్లాడారు. ఢిల్లీ నిర్ణయకు పి. వి. తో బి. వి. ఒక్కడే వెళ్ళాలని వుండినా, ఆంధ్ర నుండి కాకాని, జనిరెడ్డి; తెలంగాణానుండి హయగ్రీవాచారి, రాజారామ్ కూడా పోవాలని అనుకొన్నారు. మంత్రివర్గంలో ప్రాంతీయ విభేదాలు స్పష్టమయ్యాయి.

శాసనసభ్యులు పి. వి. కె. రావు, బి. వెంకటేశం, కె. రంగదాస్, పి. శ్రీరామమూర్తి ఎం. ఎల్. సి. లు టి. బావయ్య, ఎం. వి. ఎస్. సుబ్బరాజు, కె. నాగయ్య, శాసనసభలను వెంటనే సమావేశ పర్చాలన్నారు. ముల్కీరూల్సు రాష్ట్ర సమైక్యతను భంగపరచేవిధంగావున్నాయి గనుక, ప్రభుత్వం ఆ పరిస్థితిని తొలగించి రాష్ట్ర సమైక్యతను కాపాడాలని ప్రకటించారు.

కర్నూలు లాయర్లు కోర్టు బహిష్కరించారు. అనంతపురం విద్యార్థులు సికిందరాబాద్ ఎక్స్‌ప్రెస్‌ను ఆపి, బోర్డులు, ఫ్యాన్లు ధ్వంసంచేశారు.

## 29 తేది:

పి. వి., బి. వి. వగైరా మంత్రులతో ఢిల్లీ చేరాడు. ప్రధానిని కలుసుకొన్నాడు; ముల్కీ యిరు ప్రాంతాలకూ అభ్యంతరకరం కానివిధంగా అమలు జరపాలనిచెప్పాడు. పార్లమెంటుసభ్యుల అభిప్రాయాలుకూడా విన్నాడు. ముల్కీరూల్సు తప్పక సవరించబడాలని బి. వి. అన్నాడు.

## 30 తేది:

రాష్ట్ర సమైక్యతను త్రికరణశుద్ధిగా నమ్మే ప్రభుత్వమే వుంచే సమైక్యత కాపాడగలదని; పి. వి. మంత్రివర్గంలోని 18 గ్గురు తెలంగాణా మంత్రుల్లో 11మంది ప్రత్యేక తెలంగాణా ఉద్యమనాయకులని, వారిప్పుడు సమైక్యవాదుగా మారిపోగలరా అని ప్రశ్నిస్తూ; పి. వి. ప్రభుత్వ విధానాలు సమైక్యతకు భిన్నంగా వున్నాయి గనక వెంటనే మంత్రివర్గం రాజీనామాచేయాలని శాసనసభ్యులు నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, డి. వెంకటేశం, ఎం. ఎల్. సి. సుబ్బరాజు ప్రకటించారు.

రాయలసీమ, కోస్తాజిల్లాల్లో విద్యార్థులు సమ్మె కొనసాగిస్తున్నారు

—

# పంచాంగం

### ఆశ్వనికార్తె

ఏప్రెల్ 13 తేది రాత్రి గం. 6-58 కు ఆశ్వనికార్తె

### శ్రీరామనవమి

ఏప్రెల్ 11 తేది బుధవారం శ్రీరామనవమి.

### ఏప్రెల్ నెల తిథులు

| | | | | |
|---|---|---|---|---|
| 7 శని | చవితి | ఉ | 9-04 | గం వ. |
| 8 ఆది | పంచమి | ఉ | 7-07 | ,, |
| | షష్ఠి | తె | 4 30 | ,, |
| 9 సోమ | సప్తమి | రా | 1-58 | ,, |
| 10 మంగళ | అష్టమి | రా | 11-38 | ,, |
| 11 బుధ | నవమి | రా | 10-35 | ,, |
| 12 గురు | దశమి | రా | 7-55 | ,, |
| 13 శుక్ర | ఏకాదశి | సా | 6-43 | ,, |

—నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి

—

## సర్టిఫికేటు కావాలి

మాఆయన కీర్తిశేషులు శ్రీ ఎస్. టి. ఆనాస్ (విశగుప్త ప్రతాపుందు సంపాదకులు) 1932 జైల్లో సత్యాగ్రహంచేసి ఏడునెలలపాటు మధురై జైలులో వున్నారు. జైల్లో ఆయనతో కారాగారవాసం చేసినవారు ఈ విషయాన్ని గురించి నాపేర సర్టిఫికేటు రూపంలో ఒక లేఖ వ్రాయవలసిందిగా మనవి. రాజకీయ బాధితులకు (వారి కుటుంబాలకు) భారత ప్రభుత్వం వారు మంజూరుచేస్తున్న పెన్షన్ పథకం సందర్భంలో అట్టి సర్టిఫికేటు అవశ్యకత వున్నది. ఇప్పుడు ఎం. ఎల్. ఎ. లుగా, లేదా ఎమ్. పి. లుగా వున్నవారు (లేదా మాజీ ఎం. ఎల్. ఎ. లు, ఎమ్. పి. లు) ఈ సర్టిఫికేటు పంపితే, అది నాకు మరింతగా ఉపయోగపడ తుంది.

**ఎస్. అన్నపూర్ణాదేవి**
C/o జమీన్ రైతు,
నెల్లూరు - దం ప్ర.

# 'న్యూవేవ్' చిత్రాలు– నాగేశ్వరరావు ఫుల్



'ఒక నారి వంద తుపాకులు'లో జి. రత్న

### తెలుగులో 'న్యూవేవ్'' చిత్రాలు!

'న్యూవేవ్' అనే మాటకు అర్థమేమిటో గాని కొత్తపోకడలు, కొత్త కెరటాలు అని భావం చెప్పుకోవచ్చు. హిందీలో వస్తున్న ఈ రకం చిత్రాల్లో కొత్తదనం ఏముందో తెలీదు ఉన్నదల్లా 'సెక్స్' చేయడం, మొగుడికి బుద్ధి చెప్పటం ఇదేకనిపిస్తుంది నాకు! 'న్యూవేవ్' అనబడే వాటిలో విప్లవ భావాలు ఇదివరకూ ఈ రకం చిత్రాల్లో ఆ భావాలున్నవో అర్థంకాదు.

ఏదేమైనా ఈ బాపతు చిత్రాలకు 'ఎ' సర్టిఫికేట్ యిస్తున్నారు – బట్టి డబ్బులూ వస్తున్నాయి. తెలుగులో నిర్మించబడిన 'నీల వెపికే నమ్మకు' సెన్సార్ చూశాను. ఆ చిత్రం యింకా విడుదల కాలేదు గాని, అసలు ఈ న్యూవేవ్ చిత్రాలకు నాంది పెట్టింది వారేననిపించింది. ఎందుకంటే 'చేతన' 'దో–రహా' చిత్రాలకన్నా ముందు ప్రారంభమైన చిత్రం అది. దురదృష్టవశాత్తు యింతవరకూ విడుదల కాలేదు. ఆ చిత్రంలో ఇలాటి 'న్యూవేవ్స్' ఎన్నో ఉన్నాయ్!

ఇప్పుడు గంగాధరరావు నిర్మిస్తున్న 'సిగ్గులేని ఆడది' కూడా న్యూవేవ్ చిత్రమే. 'న్యూవేవ్' కథ నేరుడు ఇందరూ కొత్తవాళ్లే! ప్రభ అనే అమ్మాయి హీరోయిన్. నరసింహారావు దర్శకుడు. చిత్రంలో ముఖ్య పాత్రలను ధరిస్తున్నారు వీరు. ఆంధ్రదేశంలోని అమెచూర్ నాటకరంగస్థలం నుంచి అనేకమందిని తీసుకున్నారు. అందరూ దిగ్గజాలే! ఈ కొత్త కెరటాలు ఉండా, చిత్రీకరణలో కూడా కొత్తదనమే. ఎందుకంటే స్టూడియోల్లో షూటింగ్స్ లేవు. కథలో ఏమున్నా సరే ఎక్కడో అక్కడే షూటింగ్ జరుపుతున్నారు. దాదాపు కథ విశాఖపట్టణం, రాజమండ్రి, బెజవాడ, హైదరాబాద్‌లలో జరుగుతుంది కాబట్టి అక్కడే షూటింగ్ చేస్తున్నారు. విశాఖపట్టణంలో షూటింగ్ ముగిసింది. మిగతా పట్టణాలకు వెళ్లాలనుకుంటుండగా ఆంధ్రోద్యమం వచ్చింది.

ఇలాంటిదే దర్శకుడు తాతినేని రామారావు మరో న్యూవేవ్ చిత్రాన్ని తీయబోతున్నారు. దీనికి ఫిలిం ఫైనాన్స్ కార్పొరేషన్ సహాయాన్ని అర్థిస్తున్నారు యింత

> **చిత్రజగత్**
> **బ్రహ్మానందరావు**

వరకూ ఫిలిం ఫైనాన్స్ కార్పొరేషన్ వారు తెలుగు చిత్రానికి దేనికీ ఇవ్వలేదు. ఎస్. వి. లాల్ యింతకు ముందు అర్థించాడుగాని ఆయన కివ్వలేదు ఆయన డైరక్టర్స్ గిల్డ్ సెక్రటరీ యేపాటి కార్యదర్శి అయిన తర్వాత ఈ విషయమై – తన విషయంకాదు – కార్పొరేషన్ చైర్మన్ కరంజియాతో సంప్రదించాడు. ఎవరైనా దరఖాస్తు పెట్టుకుంటే పరిశీలిస్తామన్నారట. తాతినేని రామారావుకు రావచ్చు

మలయాళంలో 'దాహం' అనే న్యూవేవ్ చిత్రాన్ని తీశారు మలయాళంలో 'స్వయంవరం' చిత్రాన్ని తీశారు. ఈ రెండు చిత్రాల్లో 'దాహం' యింకా విడుదల కాలేదుగాని రెండింటినీ మొన్నీమధ్య లండన్‌లో ప్రదర్శించారు. భారతదేశానికి కీర్తిని తెచ్చాయి.

అలాగే ఫిలిం ఫైనాన్స్ కార్పొరేషన్ తాతినేని రామారావుకు కూడా సహాయపడితే ఆయన చిత్రమూ విదేశాల్లో విశ్వదలదా చు.

### నాగేశ్వరరావు ఫుల్!

ఇంకా పాతముఖాలేనా అని ప్రేక్షకులు అనుకుంటారుకాని ఆ పాతముఖాలపై ఉన్న గ్లామర్ ప్రేక్షకుల్లో పోలేదు. ఎదుకంటే – ఇటీవల విడుదలైన 'బంగారుబాబు' విజయాన్ని చూసిన తర్వాత ఇది మరీ ధృవపడింది! 'బంగారు బాబు'లో చెప్పుకోదగ్గది ఫోటోగ్రఫీ మినహా మరేమీలేదు. అయినా ఆ చిత్రం కలెక్షన్స్ బ్రహ్మాండంగా ఉంటున్నాయ్! చిత్రాన్ని చూసిన వారు 'బ్రహ్మాండంగా' వుందని చెప్పలేక పోతున్నా 'ఫరవాలేదు' అంటున్నారు. అయినా 'దసరాబుల్లోడు'ను మించిన కలెక్షన్స్ అంటే అర్థమేమిటి?

'కొడుకు – కోడలు' కూడా. చిత్రాన్ని చూసి ఫరవాలేదు, కాని డబ్బులొస్తాయా అనుకున్నవారు లేకపోలేదు. కాని బాగా వసూలు చేసింది. 'దత్తపుత్రుడు' ఫ్లాప్ అన్నారు. అయినా చివరికి అదీ డబ్బు చేసుకుంది. ఇంకా 'హీరో ఫుల్' అనక తప్పదు. ఆ దైర్యంతోనే నాగేశ్వరరావుకు షష్టిపూర్తి అయ్యేదాకా హీరోవేషాలు వేస్తానని అంటున్నారు! కావచ్చు. ఇప్పటి ఫుల్ చూస్తుంటే నిజమేననిపిస్తుంది!

### పామర్తి అస్తమయం

పామర్తి వెంకటేశ్వరరావు ఘంటసాల దగ్గర చాలా సంవత్సరాలు సహాయకుడుగా పనిచేశారు. 'బభ్రువాహన' చిత్రానికి సంగీత దర్శకుడుగా పనిచేసి, అనేక డబ్బింగ్ చిత్రాలకు సంగీతాన్ని అందించారు. నాటకాలంటే మహాప్రీతి! 'తుకారాం' 'విప్రనారాయణ' నాటకాలను ప్రదర్శించారు ప్రస్తుతం బాపట్ల దగ్గరున్న 'కర్లపాలెమూడి అమ్మ' పై ఒక ఫీచర్ ఫిలింను డైరక్టు చేస్తుండినారు.

పామర్తి 22 తేది సాయంకాల హఠాత్తుగా హృద్రోగంతో అస్తమించారని తెలియచేసేందుకు విచారిస్తున్నాను.

——

## ప్రశ్నోత్తరావళి

**వి. దయాకరరెడ్డి — బుచ్చి**

'విప్లవం' అంటూ సృష్టించిన వృత్తాంతరి 'కాలంమారింది'కంటే 'బాలమిత్రుల కథ' విప్లవాత్మకంగా, నిత్యబోధకంగావుంది మీరేమంటారు?

★ 'బాలమిత్రుల కథ' ఇతివృత్తం మంచిదే. 'కాలంమారింది'లో కష్ట భాగం తక్కువే

**ఎస్. వి. నారాయణ — గూడూరు**

అగ్రశ్రేణితారలతో నిర్మించిన 'బంగారుబాబు' పరాజయం పొందడానికి కారణం?

★ అర్థాంతరంగా పరాజయం పొందిందని చెప్పడానికి వీల్లేదు. ఎందుకంటే, కలెక్షన్స్ 'దసరాబుల్లోడు' కన్నా బాగున్నాయి!

**ఎం. అమర్‌కుమార్ — నెల్లూరు**

ఆంగ్లేయ చిత్రాలను కాపీకొట్టి తీసిన 'మోసగాళ్ళకు మోసగాడు' ఇంగ్లీషులో తీయటం హాస్యాస్పదంకదా?

★ ఆ ఆంగ్లేయ చిత్రాన్ని చూస్తే రెండు మూడు అసలు ఆంగ్లేయ చిత్రాలంటాయి కాబట్టి ఒకే టికెట్టుమీద మూడు నాలుగు చిత్రాలను చూసినట్లవుతుందిగా!

**వి. వి. శేషుశర్మ — నెల్లూరు**

భగవతి వారి స్థలో రామ రావు, రామారావు నిర్మించే చిత్రాల్లో నాగేశ్వరరావు నటించబోతున్నట్లు కొన్ని పత్రికల్లో వచ్చాయి. నిజమేనా?

★ లేదు; తీవాదు; భగవతి రాజేంద్రప్రసాద్ దర్శకత్వాన వల్లం ప్రొడక్షన్స్ నిర్మించబోయే చిత్రంలో ఎన్.టి.ఆర్. నటిస్తాడు. అన్నపూర్ణావారు విడుదలచేస్తారు.

**బి. మురళిమోహన్ — నెల్లూరు**

కాగడాశర్మ రచనతో ఎస్. వి. లాల్ ఒక చిత్రం తీస్తున్నారని మీరు వ్రాశారు. అది ఏమైంది?

> **ప్రశ్నలను...**
> పాఠకులు ప్రశ్నలను ఈ క్రింది అడ్రసుకు పంపాలి
> **కొలను బ్రహ్మానందరావు.**
> 7–నాగేశ్వరరావు రోడ్డు,
> టి. నగర్, మద్రాసు–17.

★ అప్పుడే ఆగిపోయింది. మళ్ళీ తీస్తారని అనుకోను.

**ఆర్. కిశోర్‌కుమార్‌రెడ్డి — నెల్లూరు**

'సీతా ఔర్ గీతా' తెలుగులో తీస్తున్నారా? హేమమాలిని పాత్ర వాణిశ్రీ ధరిస్తుందా?

★ దాన్నే 'గంగ-మంగ' పేరుతో తీస్తున్నారు. వాణిశ్రీ రెండు పాత్రలనూ ధరిస్తున్నది.

**వి. వెంకటరావు — కందుకూరు**

హరనాథ్ ఈ మధ్య తెరమీద కనిపించడంలేదు. కారణం?

★ నటించడంలేదు కాబట్టి

**ఆర్. చలపతిరావు — దేవరాయపల్లె**

రాజేష్‌ఖన్నా ఒక వ్యాధి కారణంగా చిత్రరంగం నుండి విరమించుకోబుతున్నాడంటారు. నిజమేనా?

★ అదెట్లావున్నా, పెళ్లి మాత్రం చేసుకొన్నాడు.

**ఎం. ఆర్. కె. రెడ్డి — కరేడు**

'బంగారుబాబు' చూసిన తర్వాత ఇంతకుముందు మీరు వ్రాసిన సమీక్ష కేవలం పబ్లిసిటీ కోసంగా వున్నట్లనిపించింది.

★ 'బంగారుబాబు' పైన నా అభిప్రాయాన్ని మీరు చదవలేదనిపిస్తూంది – మీ వ్రాత చూస్తే!

**బి. ప్రసూన — కొడవలూరు**

'బంగారుబాబు'లో రమాప్రభ 'వస్పాల్‌వడ' అంటూ మెదువదలు అమ్ముతుందే?

★ అందులో మసాలా వుందేమో మీకేం తెలుసు?

**ఎస్. ప్రభాకర్ — నెల్లూరు**

'బంగారుబాబు'లో వాణిశ్రీ నటించే రిక్షా సన్నివేశంలో గోపిగా నటించినతను హిందీనటుడు అమితాబ్ బచన్‌లా వున్నాడు. అతనెవరు?

★ ఈమధ్య చాలామంది కుర్రాళ్ళు అలానే తయారవుతున్నారు.

——

## వెంకటగిరి గ్రామపంచాయతీ కార్యాలయము

## వేలము మరియు టెండరునోటీసు

**Roc. No. 3/73 A2**

ఇందుమూలమున ఈ దిగువ సంతకము చేసినవారు తెలియజేయునది ఏమన వెంకటగిరి గ్రామ పంచాయతీకి సంబంధించిన ఈ క్రింద తెలిపినవాటిలో రుసుములు వసూలు చేసుకొను హక్కును, ఈ దిగువ సంతకము చేసినవారి చేగాని, లేక వారి అనుమతిపొందినవారిచేగాని 17-4-73 తేది సాయంత్రం 2 గంటలకు పంచాయతీ కార్యాలయము వద్ద బహిరంగముగా వేలము జరుపబడును. వేలముపాటలో పాల్గొనదలచినవారు ఆయా వేలములకెదురుగా తెలుపబడిన ధరావతుసొమ్ము చెల్లించి మరియు తహశీలుదారు వారివద్దనుండి రూ. 2000 లకు సాల్వెన్సీ సర్టిఫికేట్ దాఖలుచేసి వేలమునందు పాల్గొనవలెను. మరియు ఈ దిగువ చూపబడిన వస్తువులు 1973-74 సంవత్సరమునకు సప్లయిచేయుటకు సీలు వేసిన టెండర్లు 18-4-73 తేది సాయంకాలము 4 గంటలవరకు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచేగాని లేక వారి అనుమతిపొందినవారిచేగాని స్వీకరించబడును. టెండరుదారు ఆయా వస్తువులకెదురుగా చూపబడిన ధరావతుసొమ్మును చెల్లించి టెండరుతోటి రశీదును జతపరచవలయును. ధరావత్తులు చెల్లించని టెండర్లు నిరాకరించబడును. ఇతర వివరములు పంచాయతీకార్యాలయము పనిచేయువేళలలో అడిగితెలుసుకొనవచ్చును.

| వ. నెం. | వేలము పాటల వివరములు | చెల్లించవలసిన ధరావత్తు |
|---|---|---|
| 1. | వెంకటగిరి గ్రామపంచాయితీ బస్‌స్టాండునందు 1-5-73 తే. నుండి 31-3-74 తేది వరకు రుసుములు వసూలుచేసుకొను హక్కు | రూ. 200 |
| 2. | వెంకటగిరి గ్రామపంచాయితీ జంతువధశాలయందు 1-5-73 తేదినుండి 31-3-74 వరకు రుసుములు వసూలుచేసుకొను హక్కు | రూ. 200 |
| 3. | పంచాయతీ మాంసము మరియు చేపల మార్కెట్టునందు 1-5-73 తేదినుండి 31-3-74 తేదివరకు రుసుములు వసూలు చేసుకొనుహక్కు | రూ. 200 |
| 4. | పంచాయితీ కూరగాయల మార్కెట్టునందు 1-5-73 నుండి 31-3-74 తేది వరకు రుసుములు వసూలుచేసుకొను హక్కు | రూ. 200 |

### సప్లయిచేయవలసిన వస్తువుల వివరములు

| | | |
|---|---|---|
| 1 | 1973-74 సంవత్సరమునకు పంచాయతీ ఎద్దులకు కావలసిన ఎండుగడ్డి సప్లయిచేయుట | రూ. 25 |
| 2. | 1973-74 సంవత్సరమునకు ఎద్దులకు కావలసిన ఉలవలు సప్లయిచేయుట | రూ. 25 |
| 3. | 1973-74 సంవత్సరమునకు ఎద్దులకు కావలసిన నున్న సప్లయిచేయుట | రూ. 10 |
| 4. | 1973-74 సంవత్సరమునకు పంచాయితీకి కావలసిన 40 W. ట్యూబ్ లైటు వీధిదీపములకు ఫ్రేం, 4' ట్యూబులైట్లు, చోకులు, స్టార్టర్లు, హోల్డర్సు సప్లయి చేయుట | రూ. 50 |
| 5. | 1973-74 సంవత్సరమునకు ఆఫీసుకు కావలసిన స్టేషనరీ సామానులు సప్లయి చేయుట | రూ. 25 |
| 6 | 1973-74 సంవత్సరమునకు ఫినాయిలు, బ్లీచింగ్ పౌడరు, మరియు లార్వాసిడ్ ఆయిలు సప్లయి చేయుట | రూ. 50 |
| 7 | 1973-74 సంవత్సరమునకు తెల్ల సున్నము సప్లయిచేయుట | రూ. 10 |
| 8. | పంచాయతీ ఆఫీసుకు కావలసిన ఒక ఎద్దు లాగుడు చెత్తబండ్లు 2 నంబర్లు మరియు నైట్‌సాయిలు బండ్లు 4 నంబర్లు సప్లయిచేయుట | రూ. 200 |
| 9. | 400 × 19 మరియు 5000 × 19 సైజు ఎ. డి. వి. టైర్లు, ట్యూబులు సప్లయిచేయుట | రూ. 50 |
| 10. | వెంకటగిరి గ్రామపంచాయితీకి కావలసిన 40 ఆర్. సి. సి. డస్టుబిన్నులు సప్లయిచేయుట. (3' × 2½' × 2") | రూ. 25 |

–వి. కృష్ణయ్య బి. ఎ.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, వెంకటగిరి గ్రామపంచాయితీ.

# 'ఫోరం'ల పోరు

(3వ పేజీకొరవ)

వంటి ఆవిధానాన్ని వైనా వి మికం చేసింది. కేమంటే బాంగ్లాదేశ్ సమహోద్య మానికి మావో ఆందోళనలు మహా హాస్య కంగా వుండేవి.

తన సీమ విప్లవం జయించిన తర్వాత రష్యాలో చైనాకూడా కొత్తగ రాజ్య ధోరణిలో పడింది. అంచేతనే, మావో మీద ఒంటెత్తి దీ; పాక్ ప్రభుత్వ పక్షం; హింసి బాంగ్లా విప్లవాన్ని కరో ధించింది; కష్మాను అదుపులో వుంచడానికి అమెరికా దాటిన స్నేహపూర్వక హస్తాన్ని అందుకున్నారు.

వనామా, అమెరికాలకు సముద్ర పు పాయవద్ద వచ్చిన పేచీలో కష్యా-చైనాలు రెండూ పనామా రాజ్యాన్ని బ పరచినవి. అటువంటి సమస్యలలో అమెరికాను సమ ర్థించే స్థితికి ఈ రాజ్యాలింకా రాలేదు. ముగ్గురు కలిసి ప్రపంచాన్ని పరిపాలించు కునే సమయంలో అటువంటి పరిణామం వస్తుం దేమో? అప్పట్లో అంతకని జరగవను కుంటాము. ఈ ముగ్గురి నడకను ఆఫ్రో సియా దేశాలు గమనిస్తూవున్నవి.

ఇకపోతే చెప్పవచ్చిందేమంటే చైనా అగ్రరాజ్యాలోంటికే మన, జాగ్రత్తగా గమ నించి మసలుకోవలెను.

 '  '  '

పెరుగుతున్న లోపలికి వస్తాం ఇటీ వల ఆదర్శం సోషలిజంలో కలిసిపోయి నామ- రకాలే మసాని అనుయాయులు మొ హో' ఒంట్రిడు ఊరూరా సభలుపెట్టి సోషలిజం అవ ఆయోగ్యం అని ప్రచారం చేయవలసి వచ్చెను ఇప్పుడు కాలం మారింది.

అందువలన ఇక మీద సోషలిజం ఇతర అంశాల సంఘర్షణ వుండదు. సంఘర్షణ లన్నీ సోషలిజంలోనే వుంటాయి. దీ నిప్పుడే గాంధీ ప్రస్తావన జరిగింది. నెహ్రూ ఫోరమా, సోషలిస్టు ఫోరమా? అనే ప్రశ్న వచ్చింది.

సోషలిజం అంటే ఏమిటో తెలిపిన సోషలిస్టుపార్టీ ఎన్ని ముక్కలైనా ఇతర పార్టీలవారి సాయం లేకుండానే తంటాలు పడుతున్నది. కనాదపూర్వకంగా తప్పు ఆ విషయాన్ని తెలియకకాంగ్రెస్‌పార్టీ ఇతర పార్టీలవారి సాయం కావలసివచ్చింది. అందుకై కాంగ్రెస్‌లో గుప్తంగా అణగి మణిగివున్న సోషలిస్టు భావుకులను వెలు వలపున్న సోషలిస్టుపార్టీనుండి కొందరిని జాగ్రత్తగా వినియోగించుకుని సోషలిస్ట్- సర్వోదయ శక్తులన్నీ ఒక ఉమ్మడి వేదికను తయారుచేసినంతే బాగుండేది ఈవని జరిగితే కాంగ్రెస్ నాయకత్వానికి నవాల్ వస్తుంది వచ్చినప్పుడు నడ్డుకుంటే నూతనమైన, మరింత పుష్టిగల, ఉత్సాహం గల నాయకత్వం వస్తుంది.

కాని, కాంగ్రెస్ నాయకత్వానికి ఆ మార్గం కనబడలేదు. కమ్యూనిస్టు పార్టీ వారిని సహాయానికి తీసుకుంటే, వారి సామాన కాంగ్రెస్ వుకుంటుంది. అందుమూలాన తమ కలుపుకుని పెరిగి క. పార్టీవారు అంతర్గతంగా లేక అధిక చర్యలేమైనాచేస్తే, అణచివేయడం పెద్ద పనికాదు. అతే క. పార్టీవారు ఎంత మాత్రం పసిగట్టలేరా- వారెందుకు సహక రిస్తున్నట్లు?- అంటే, వారిలో చీలికలు వచ్చి శిథిలమైపోయిన స్థితిలో కాంగ్రెస్ అండదండలు తమకు కొంతవరకు కలిసి వస్తే, ఆ అవకాశాన్ని వినియోగించుకొని, ఊపిరిపీల్చుకుని, మళ్ళీ ఒక ఎన్నదగిన రాజకీయ పక్షంగా ప్రకాశించవచ్చునని వారు అంచనా వేసుకుని వుంటారు.

మనువు హైదరాబాద్‌లో కాంగ్రెస్‌తో కలిసిచేసిన ప్రదర్శన ద్వారా, గతవారం ఢిల్లీలో జరిగిన తమ ప్రత్యేక ప్రదర్శనం ద్వారా ఇది రుజువైనది.

ఒక ఇప్పుడు తకరార్ కాంగ్రెస్ పార్టీ లోపలనే వచ్చింది. సోషలిస్టుఫోరం ద్వారా కాంగ్రెస్ లోపలి వెలుపలి అభివృద్ధి నిరో ధక శక్తులను విరోధించడానికై ఒక సెమి నార్ జరిగింది 50 మంది నెహ్రూఫోరం వారు రెండుగంటలు చర్చించి, కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ. శంకరదయాళ్‌శర్మ వద్దకు వెళ్ళి 'ఆ సెమినార్ ప్రారంభోత్సవం మీరు చేయరాదు' అని వ్యధర్శనచేశారు. ఇప్ప కున్న తర్వాత పోకపోతే బాగావుండదు- ఆ సెమినార్‌లో పాల్గొనడానికి ఇతర పార్టీలుకూడా వస్తున్నట్లున్నది- మీరు చర్చల సారాంశంగా చెప్పినదానిని గమ నంలో వుంచుకుంటాను- ఇప్పుడు నన్ను ఆగ్రహించకండి- అని శర్మగారు ప్రదర్శకు లను సమాధానపరచి పంపినారు.

నెహ్రూఫోరం కాంగ్రెస్ ఐక్యమునకు ప్రమాదకరమేనని వచ్చినవారు పూర్వం అన్నారు. అపోహ సోషలిస్టుఫోరం మీద వేసిననిందలు వినిపించాం: 1) కమ్యూనిస్టు పార్టీ సోషలిస్టుఫోరం ఒక సాధనం 2) ఇ మైన కాంగ్రెస్‌పార్టీవారి అభివృద్ధి రోధకు ల కపార్టీ హితవుమేరకు చీలిస్తుంది 3) సోవియట్ రాయబారము మీకే మన దేశాన్ని నెట్టుకపోవడమే వీరిధ్యేయం 4) సోవియట్ ప్లానింగుతో మన ప్లానింగు కలిసిపోవాలని వీరంటున్నారు. 5) చంద్ర శేఖర్‌యాదవ్, వయలార్ రవి (కార్య దర్శి నాయకుడు) కష్యాకు వీరిసనువున వెళ్ళినవారు 6) కేరళలో సో. ఫోరం సభ్యులచే నే మాట్లాడించే తంత్రం జరుగుతున్నది.

ఈ రెండు ఫోరములవారిగాక యంగ్ టర్కులున్నారు. కాంగ్రెస్ సోషలిస్టు తీవ్ర వాదులు. తిరుగాక మాజీ కమ్యూనిస్టు లున్నారు మాజీకమ్యూనిస్టులకు, క.పార్టీకి చెందిన హోయసనులకు సంబంధాలెలా వున్నాయో? అదంతా పెద్దగొడవ.

కాంగ్రెస్‌పార్టీలో వున్నదే అసలైనదనుకు మందిది కాకపోతే దుర్గులనన్నా, సోష లిస్టు ప్రోగ్రాంపేరిట పార్టీ నిర్మాణం జరగలేదనన్నా, కార్యకర్తలనేవారు భూమ్యాకాశాలమధ్య కాంగ్రెస్‌పార్టీ కం పించనందువలననూ ఈ సంకటం వచ్చి పడినది కాంగ్రెస్ పార్టీ పెద్దపార్టీ మిగి లినవి దాలా న్నవి. కొంతకాలంవరకు ఈ పార్టీయే ఈదేశాన్ని నడిపిస్తుంది అటు వంటి పార్టీ పక్కలకదల -నిర్మాణాత్మకంగా దేశానికి మేలు.

అప్పుడు ఏపార్టీవారిని దగ్గ తీసినా బాధలేదు. కావాలా అప్పుడు వారు దగ్గ రకుదిర్చుకున్నారేమో?

నెహ్రూ హయాంనుండి కూడా, కాంగ్రెస్ తీర్మానాలను అమలు జరపడానికి తగిన శక్తిగలవారు సామాన్యులు (సన్న రైతుల వ్యవసాయ కూలీల, చిన్నమధ్య తరగతి) అధికారాన్ని పొందగలవారు అనవ్రతం నిరసమేపి లోపి దినారు ఈలోపాన్ని దిద్దుకోకపోతే, కేవలం వ్యక్తుల చొరవపై జరిగే కార్యాలు ఎక్కువ కాలం నిల్వవు

మనకు రష్యాతో పొత్తు అవసరమే రష్యన్లకూ అది అవసరమేగనక మొగ్గ వరిపోయింది రష్యా మనతో మంచిగా వుంటే కమ్యూనిస్టుపార్టీ మనలను విశే షంగా విరోధించదు మనతో మంచిగా వుండి వీరితో శక్తిని పెంచుకుంటుంది. తిరుగుబాట్లుచేయక, చేయించదు. ప్రద ర్శనలు సత్యాగ్రహాలు, ఉపవాసాలను మించి వెళ్ళదు. ఇతరపార్టీలకోకూడా ఎక్కువగా కలిసి పరిపాలించే పార్టీ హింసించదు. కాని, పాలించేపార్టీకి పరాం దిక్కులేక క.పార్టీ ఆశ్రయిస్తే, అతరు బాగా ఆపార్టీ బాక దుస్తుందా?

కేరళలో ఆపార్టీతో కలిసి కాంగ్రెస్ పార్టీప్రభుత్వమేనడిపిస్తున్నదికదా! అలాగా, ఎప్పటికైనా ఆపార్టీ పెరిగి అనుకూల ప్రభుత్వా మాయ అవుతుందనే భయంవుంటే ఆ పొత్తుకదరదుగదా!

కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీల వ్యతి రేకులు కూర్చుని అందరికీ తెలిసేటట్లు ఏవిధంగా వర్షాగం నహకరించ గలమ కున్నారో వివరిస్తే బాగావుంటుంది. పశ్చిమబెంగాల్‌లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కమ్యూనిస్టు పార్టీ బలపరుస్తున్నది. బీహార్‌లో ప్రభుత్వ లోకూడా కొద్దిగా ప్రవేశం దొరికినట్లేనన్నారు. కాని, ఒమ్మటి ఒకరిమీద ఒకరికి నమ్మకం కలిగినది. బెంగాల్‌లో లోగడ వంచిన కాంగ్రెస్- కమ్యూనిస్టు మైత్రి పనిగట్టింది.

ఇదంతా గందరగోళాన్ని కలిగిస్తుంది. అందువలన, కాంగ్రెస్ వారందరికి అర్థ మయ్యేటట్లుగా, కమ్యూనిస్టు పార్టీతో కాంగ్రెస్ పార్టీ ఎక్కడ ఎంతవరకు ఎందుకు కలిసి పనిచేస్తుందో తెల్పాలెను

అందుకైనాసరే కాంగ్రెస్‌పార్టీ చక్కగా నిర్మాణం కావలెను.

——

## పంచాంగం

(4వపేజికొరవ)

### మకరసంక్రాంతి

14 1 74 ఉదయం 9-39 గంటలకు రవి మకరప్రవేశం. సంక్రమణ పురుష ని మూడుతలలు, రెండు ముఖములు, నాలుగుచేతులు, మూడుకళ్ళు కలిగి, నల్లని కృశాకారము కలిగియుండును. నూట ఇరువది అవతలంత్తు వస్త్రము ఆమడల లావు కలిగియున్న శరీరము కలవాడు. గుర్రము వాహనము. బంగారు, వెండి, కంచు సీసము, తెలుపు ఎరుపు నలుపు ధాన్యములు వృద్ధి. ధరలు అధికం అంతటా సువృష్టి.

### పుష్కరిణి

11-2 74 తేదీ సింధూ నది పుష్కర ప్రవేశం 12-5 73 తేదీ వరకు శుక్ర మౌఢ్యము. 20-1 74 తేదీ మొదలు 29-1 74 తేదీ వరకు మరల శుక్ర మౌఢ్యము. గ్రహణములులేవు. 4 5-73 తేదీ మొదలు 28-5-73 తేదీ వరకు వాసుకర్తరి

### నవనాయక ఫలములు

రాజు బుధుడు

గాలిభయమధికం. స్త్రీపురుష అన్యోన్య సహనం.

మంత్రి శుక్రుడు

స్త్రీపురుష సంయోగమధికం. ధాన్య జాతులు విశేషముగ ఫలించును. గోవులు సమృద్ధిగ పాలిచ్చును అంతట సువృష్టి కలుగును.

సేనాధిపతి శుక్రుడు

వెలలకు వృద్ధి. సమకాంతి హితం.

సస్యాధిపతి చంద్రుడు

మెట్ట పైరు జీవంటం చక్కగా ఫలిం చును. వృక్షసస్యములు వృద్ధి.

ధాన్యాధిపతి రవి

ప్రజలకు మహాభయము కలుగును ఎరుపురంగు పంటలు పూర్ణముగ ఫలించును.

అర్ఘాధిపతి శుక్రుడు

అన్నిధాన్యములకు వెలలు హెచ్చును. తెల్లధాన్యము బాగా ఫలించును

మేఘాధిపతి శుక్రుడు

వానలు అధికముగ పండును. అన్ని పంటలు సమృద్ధిగ ఫలించును కరువు వుండదు రోగములుండవు ఆవులు పాలిచ్చును

రసాధిపతి బుధుడు

జాతి, కర్పూరం, గుగ్గులం, అగరు, బెల్లం రసవస్తువులు వృద్ధిగనుండును.

నీరసాధిపతి చంద్రుడు

ముత్యములు, బంగారు, కంచు ఇతర లోహములు సమృద్ధిగనుండి అధికవెలలు కల్గి యుండును.

పశుపాలకుడు బలభద్రుడు

పశువృద్ధి, సుభిక్షము, సంపూర్ణ సంపద, వేతనవృద్ధి, అంతట సువృష్టి.

నవనాయకులు

రాజు బుధుడు, మంత్రి శుక్రుడు, సేనాధిపతి శుక్రుడు, సస్యాధిపతి చం ద్రుడు, ధాన్యాధిపతి రవి, అర్ఘాధిపతి శుక్రుడు, మేఘాధిపతి శుక్రుడు, రసాధి పతి బుధుడు, నీరసాధిపతి చంద్రుడు, పశుపాలకుడు బలభద్రుడు.

## పాలక్ బచ్చలి

(4వ పేజీ కొరవ)

కానీ బరువునేలలో తగినంత తేమవున్న ప్పుడు విత్తనములను నాటుతారు తగి నంత తేమ, వెచ్చదనము వున్నట్లయితే! 8 నుండి 10 రోజులలో విత్తనములు మొలకెత్తుతాయి మొక్కలు పెరిగే తొలి రోజులలో తరచుగా గొప్పు త్రవ్వి కలుపు తీయాలి. మొక్కలు విదుగుతున్న కొలదీ కలుపు పెరగటం మానివేస్తుంది

### ఆకు కోత

విత్తనములను చల్లిన మూడు, నాలుగు వారములతరువాత మొక్కల మొదలు ఆకులు కోతకు వస్తాయి బాగా పెరిగి, రసం ఎక్కువగావుండే లేత ఆకులను నేలకు 5 లేక 6 సెం.మీ. ఎత్తులో వుండే వాటిని కోయాలి. ఆటుతరువాత 13 నుండి 18 రోజుల కొకపర్యాయం ఆకులను కోస్తూవుండవచ్చును.

సగటున హెక్టారుకు 90 నుండి 95 క్వింటాలుల పచ్చని లేత ఆకులు లభి చు తాయి. సాధారణముగా పాలక్ కూర కొద్దిగంటలకంటె ఎక్కువసేపు నిలువ వుండదు. అయితే, 32 డిగ్రీల ఫారెన్ హీట్ ఉష్ణోగత, 90 నుండి 95 సాపేక్ష ఆర్ద్రత కలిగిన స్థలములో దీనిని 10 నుండి 14 రోజుల వరకూ నిలువ చేయవచ్చును

### పాలక్ రకాలు

ఆల్‌గ్రీన్, జాబ్నర్‌గ్రీన్, పూసా జ్యోతి అనేవి పాలక్‌లో మరకాలు. వీటిలో జాబ్నర్‌గ్రీన్ ఆకులు బాగా పెద్దవిగా వుండులయేకాక, అమ్ల క్షార గుణములు కలిగిన నేలలోకూడా బాగాపండుతుంది పూసాజ్యోతి రకములో తక్కిన రకముల కంటె ఎక్కువ పోషకపదార్థాలున్నాయి. వివరాలకు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హార్టికల్చరల్ రిసెర్చ్, బెంగుళూరు చిరునామాకు వ్రాసి తెప్పించుకోవచ్చును. [ఐ సి ఎ ఆర్.]

——

## కర్నాల్ ఆవులు

(4వపేజీకొరవ)

ఈనే సమయములో ఆవును కనిపెట్టు కొని వుండాలి. ఈనినతర్వాత కడుపులో నుంచి మావి పూర్తిగా వెలువడునట్లు చూడాలి. మావి వేసిన తరువాత దానిని దూరముగా తొలగించాలి.

ఈనిన ఆవుకు క్రమముగా మామూలు ఆహారమును ఇస్తూవుండాలి.

### పాలుపితికే పద్ధతి

పాలు పితికేముందు ఆవు పొదుగును పరిశుభ్రముగా కడిగి, ఆరనీయాలి.

ప్రతిరోజూ రెండుసార్లు తప్పకుండా పాలు పితకాలి. సాధ్యమైనంతవరకూ ప్రతిరోజూ ఒకే సమయంలో పాలు పితకాలి. అదే విధముగా ఒకే వ్యక్తిచే పాలు పితకాలి.

గుమ్మటం ఆకారములోవుండే పాత్ర లోనికి పాలు పితకడం మంచిది.

పాలను పితికేముందు, పొదుగులో వదలపెట్టకుండా పూర్తిగా పితకాలి

### పశువులకు నీడ, ఇతర సౌకర్యములు:

పశువులు ఎండకు గురి కాకుండా నీడలో ఉంచాలి, పరిశుభ్రమైన నీటిని సరఫరా చేయాలి. ఎండదెబ్బ తగలకుండా, తగిన నీడఏర్పాటు చేయాలి. పశువుల మేతకు తగినంత స్థలమును కేటాయించాలి.

ఈగలు, దోమలు మొదలైనవి పశువు లను చేరకుండా జాగ్రత్త వహించాలి.

ఒకేచోట క్రిక్కిరిసినట్లు పశువులను వుంచరాదు. పశువులు స్వేచ్ఛగా మసిలే సదుపాయం చేయాలి

[ఐ. సి. ఏ. ఆర్]

——

## ప్రత్తి

(4వ పేజీకొరవ)

45 లక్షల బేళ్ళతో పోల్చినట్లయితే 45 శాతము ఎక్కువ.

నానాటికీ పెరుగుతున్న మన ప్రత్తి అవసరాలను దృష్టిలోపెట్టుకొని హైబ్రిడ్‌4 రకం ప్రత్తిని పండించేనేల విస్తీర్ణమును పెంచడానికి శక్తివంచనలేకుండా కృషి జరుగుతూ వుంది. హైబ్రిడ్-4 రకం ప్రత్తి అత్యధికమైనదిగుబడినివ్వటమే దీనికి ముఖ్య మైన కారణము.

1969-70 లో హైబ్రిడ్-4 రకం ప్రత్తిని 4000 హెక్టారుల నేలలో పండించగా 1972-73 నాటికి దీనిని 2 03,000 హెక్టా రుల నేలలో పండించే ఏర్పాటు జరిగింది. 1974-75 నాటికి ఈ విస్తీర్ణము రెట్టింపు కాగలదని అంచనా వేస్తున్నారు.

——


## విచ్చేయండి

★ ★ ★

చెయ్యితిరిగిన వంటవాళ్లు,
మర్యాద ఎరిగిన వడ్డెనదారులు,
మీకు తృప్తికలిగించడమే
తమ ధ్యేయమని భావించే
నిర్వాహకులు, నెల్లూరు మర్యాద
గలిగిన నెల్లూరీయుల కృషిఫలితమే.

★ ★ ★

### హొటల్ నవయుగ

బోర్డింగ్ & లాడ్జింగ్

1 బిషప్ అవెన్యూరోడ్డు,

మైలాపూరు - మద్రాసు-4.

ఫోను: 76164.

### బలాదిలేహ్యం

నరముల బలహీనత, నిస్సత్తువ, గుండె దడ, బ్లడ్‌ప్రెషరు మొ॥ పోగొట్టి, బలము రక్తవృద్ధి, వీర్యవృద్ధిని కలిగించును 400 గ్రాముల సీసా రు 11-25 లు 200 గ్రాముల సీసా రు 6-00 లు అన్ని మందుల షాపులలో దొరుకును.

జనార్దన ఆయుర్వేద నిలయం.

కలువాయ (పోస్టు), నెల్లూరు (జిల్లా)



# శివారెడ్డి పద్యాలు

### కాలేజి విద్యార్థులార!

ప్రశ్నాపత్రం శాస్త్ర ఫలితమ్ము దక్కేది
నాయకులకు, నేటి నాటుగారు,
వల్లగాని కోసం వచ్చేది నష్టెవ్వ
యేమిలేదు లాభమిసుమంత రాదు!

పసిగట్టి న్యాయం పిల్లల్ని దిమ్మల్ని
యెక్కదోలుతారు యెంతసేపు
మెట్టెమోపుకొర్రు ముఖము చిప్పిస్తారు
సాకుచెప్పి దొర్లు పావురార్లు!

చిన్నబిడ్డలార! కాలేజి విద్యార్థు
లార! రాజకీయ రంగమందు
అడుగుమోపకండి ఉద్యమాల మైపోద్ది
చదువు సాము, లేదు సార్థకమ్ము!

వచ్చి గులుకులంటె పదిలేదికష్టమ్ము
పాలిటిక్సు యిదోపాడు బిచ్చు,
పిల్లలార! వెంట్నె బళ్ళలో చేరండి
వద్దుమొండిపట్టు వదిలెయండి!

ప్రత్యేకాంధ్రబిల్లు పాస్ చేసేదనుకున్న
ప్రతికలకమ్మాన పంపుకొన్న
నాటుకబిని, పంగనామాలు పెట్టించి
అక్కయింటరమ్మ నక్కుమా పి!

పెండపస్సు బట్ట, మినోమువుకయాల
యిందిరమ్మమెచ్చి యీల వరము,
కరకరీ వచ్చి కర పీల త్రైలంధ్ర
గోడ బిడ్డ, కిరిగి లోడబిడ్డ!

కారు మెదలొక్క కదిలాడు వెంకన్న
మందుగుండు మంది మార్బలంతో
శత్రువాలు సరిలు పూహార, సమైక్య
ఆంధ్ర విజయభేరి అవుకేమ!

కాదు చెప్పినాము కగకే సిరస్వాము
లో గాడితొట్లో పారిగట్టి
వచ్చి గిరిగి బ్రతికి ర్వాడు చేర్మేను
వెంకటాలు, రేడు యింకరావు!

వేలకొలది ప్రజలు, కాలేజిస్టూడెంట్సు
పట్టిపోలుతాము యేకధాటి
తమ్ము మట్టరిస్తె తరిమాడు మొనగోడు
అనమోరినిక్క లందుల రె!

### పడిశానికి పరమౌషధం

కాలిపోర్నియాలో కని పెట్టినారంట
పడిశమునకు గొప్ప ప్రక్రియొకటి
పెద్దజేసి ప్రంటుపేజీల్లో వేశారు
పత్రికోళ్ళు, నవ్వపట్టరాల!

పడిశమునకు గొప్ప పరమౌషధము ఏది
అవసరం ల, యింతదంత జేసి
ప్రతికలకు రాసి పంపించనక్కర్ల
వద్య్మాపైనఖర్చు వెయ్యబల్ల

వేడివేడి దారు వెంద్రకాయలసూపు
పావుసేరుగొప్పు శద్దిరాలు
త్రాగు రేపుమాపు, తర్వాత పడిశమ్ము
పుంజెనాటవాటు పూచకోత!

### చక్కెరకోటా

అటుకటిని, పైనఅయ్యార్ని, నెస్కేపు
కాఫి తాగెవాళ్లి కాగొగెపోల్లి
పంచదార నెలకు పర్మిట్టులంటిల్లొ
పేడబెల్లమొకటి శేడాలేదు!

డబ్బులేకపోతె యిబ్బంది, వస్త్రము
లేకపోతె దింత, వ్యాకలమ్ము
కూడులేకపోతె, కొంపేమిమునుగద్ది?
లేకపోతె చక్కెరకపోతె!

### ఆనం వెంకటరెడ్డి

---

## దొంగల షురాలు (3వ పేజీకొరవ)

అనవరినెలలో పెళ్ళిచేసుకున్నాడుకూడా. వీధిలో ఎలక్ట్రిక్ స్తంభం, టెలిఫోన్ స్తంభం ఎక్కి మేకలు, బిడ్డెలలో దొంగతనం చేసేవాడు. రాయచూరులో బను, అత్తవారిపూరు మహబూబ్ నగర్ లో మూడు యాదుక చేసిన దొంగతనాలు బయట పడ్డాయి ఈయన దొంగతనం చేసిన తొమ్మిది ట్రాన్సిస్టర్లు, విలువయిన ఆరకాలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నసీరుద్దీన్ చేసిపుడాడనుకున్న ఇతర జిల్లాల్లో నేరాల విషయంలో పరిశోధన జరుగుతోంది

నేరాలు చేయడానికి కారణం ఆర్థిక కారణాలే కానక్కరలేదని యీనాటి మన సత్యశాస్త్రవేత్తలు అభిప్రాయం. కొందరిలో దొంగతనాలు చేయడమనేది నూనసిక వ్యాధి అంటారు అది ఎలాగున్నా సైకిల్ను ఎత్తుకొనిపోయే సిద్ధిపేట దర్జరు విషయంలో మాత్రం అది నిజమా అని భ్రమింపచేస్తుంది చదివింది ఎమ్. బి. బి. ఎస్. కాని సైకిల్ల దొంగతనాలు ఎందుకు చేస్తున్నాడు? సర్టిఫికేటు ఒక్కటైనా యీ మాత్రం ఆదాయం కనపడుతుంది కదా? సైకిలు ఎత్తుకొనిపోతుంటే పోలీసులు పట్టుకున్నారు. ఇదివరకు మరికొన్ని సైకిలు దొంగతనాలు కూడా ఈయన కాజేసేవారు చదువు, ఆర్థిక పరిస్థితుల మనిషి స్వభావాన్ని మార్చలేనేదే దానివల్ల మనకు తేలే విషయం. స్వభావం మారడానికి స్వయంకృషి, తపస్సు, దీక్ష వుండాలి.

గుడిని మింగేవాడికి గుళ్ళో లింగం ఒక లెక్కా అని సామెత. కాని నాకు అనిపిస్తుంది గుళ్ళో లింగాలను మింగేవాళ్ళే అన్ని రంగాల్లోనూ కనపడుతున్నారు. మహారాష్ట్రకు పోయిన పాత హైదరాబాదు సంస్థానానికి చెందిన నాందేడు జిల్లావాడు కిషన్‌రామచందర్. కిషన్ దాంచివాని మారు పేరుకూడా వారిదే. ఆయన కార్యక్రమం గుళ్ళో దేవుళ్ళను మింగడం. ఆయన అసహాయశూరుడు దొంగతనం చేయకం, దొంగ అస్తిని అమ్మకం స్వయంగానే చేస్తుంటాడు. అసలు ముస్లిం సాంప్రదాయం పెరిగిన హైదరాబాదులో దేవాలయం వెతుక్కోవాలి. ఎటు తిరిగినా కనపడేవి మసీదులు; అవి మన శివాలయాల కంటే అధ్వానం. విభూతి, మారేడు ఆకులుకూడా కనపడవు. అయినా హైదరాబాదు మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో గల దేవాలయాల్లో కిషన్‌చందర్ దొంగతనాల చేసి విగ్రహాలు ఎత్తుకొనిపోయాడు. పాత అలవాటు ప్రకారం హైదరాబాదు చోర్ బజార్‌లో వాటిని అమ్ముతూ వుండగా దొరికిపోయేడు. పోలీసులు ఆయన నేరాలపట్టిని ఆరాతీస్తున్నారు.

లంబాడీ తెగకు చెందిన కిషన్‌చందర్‌కు ఒక పద్ధతివుంది. పగటిపూట పల్లెగ్రామం, దేవాలయం అనుపానులు తెలుసుకొని రాత్రిళ్ళు దొంగతనాలు చేస్తాడట బంగారు వెండి, పంచలోహ విగ్రహాలు, దేవాలయాలకు చెందిన గుడిగంటలు, శఠగోపంవంటి యితర సామగ్రి దొంగతనం చేసినవాటిలో వున్నాయి. వెంకటేశ్వర విగ్రహం, అలమేలు పద్మావతి సహిత వెంకటేశ్వరస్వామి విగ్రహం, సీతాలక్ష్మణ సమేత శ్రీరామవిగ్రహం దొరకిన విగ్రహాలలో వున్నాయి. నాలుగడుగుల ఎత్తు హనుమంతుని విగ్రహం కూడావుంది. మహాబలవంతుడయిన ఆ హనుమంతునికి కాళ్లుచేతులు నరికి, అమ్ముకున్నాడు యీ గజదొంగ షమ్సాబాద్ దగ్గర ఒక పల్లెలో సాముద్రికుడుగా గ్రామస్థుల పరిచితుడు వమ్మించి రాత్రి రామాలయంలోని విగ్రహాలను అపహరించిన జగజ్జెట్టీలాంటి యీ కిషన్‌చందర్.

నేరాలు మనస్తత్వానికో, సంఘనిర్మాణంతో ప్రారంభమయినవే అయినా ప్రజలు, ప్రభుత్వం దృష్టి వీటిపై తిరగడం రాష్ట్రంలో పెరుగుతున్న అశాంతి వాతావరణానికి సూచనమాత్రమే.

---

## స్వగతాలు

**నేతి శివరామశర్మ**

ఆరోజున నేను పుట్టాను
ఈలోకంలో అడుగుపెట్టాను
ఏడుస్తూనే పుట్టిన నాకు– లోకం
ఏడుస్తూనే స్వాగతం చెప్పింది
తన కబేళాకుతంత్రాలమూట విప్పింది
నవ్వకుండా నవ్వమంది–
ఏడ్వకుండా ఏడవమంది–
ఏడ్పించమంది–
వీలైనన్ని కొంపల్ని కూల్చి
ఆ మహాయజ్ఞగుండంలో–
అమాయకపు జీవితాల్ని
సమిధల్లా వేల్చి–
స్వార్థామృతాన్ని త్రాగమంది–
అర్థంకాక కలతచెందాను
మంచితనాన్ని మరచిపొమ్మంది
వంచనను కవచంగా వేసుకొమ్మంది
నీతినిజాయితీలను కాల్చికింద త్రొక్కి
విషపునవ్వులను వంచి– నీ
బ్రతకలేనితనమనే రోగానికి
విషక్కువ కమ్మంది–
చేతరావన్నాను–
వస్తుల్లటానంది
మస్తుగా తినాలన్నా– కసినం
ఇస్తబిస్తుగా బ్రతకాలన్నా
ఇదేమార్గమంది– మనసును చంపుకొని
విన్నాను– నరేనన్నాను
మనిషినని మరచాను–

---

## హైదరాబాదులేఖ

(మొదటి పేజీ కొరవ)

పీఎని జరగలేదు. ఎవరి ఆటలు సాగడం లేదు.

ఇటు పరిపాలనా రంగంలో ఐ.ఏ.ఎస్. లు ఉద్యోగంలో చేరడంతో గవర్నరు సలహాదారు శర్మ సఫలీకృతుడయాడు. రాజకీయాలు ఎట్లున్నా పరిపాలనా సౌలభ్యం కలిగింది పీపుల్ అభిరుచి యీ ప్రయత్నాలు ఫలోన్ముఖం అవుతాయి విద్యార్థులు కూడా పాఠశాలలకుపోతూ, పరీక్షా నిమగ్నులవుతారు.

అందుచేత రాజకీయాలు పరిష్కారం అంగదాక వేచివుండాల్సిందే. అయితే యితే సమాధానం కుదిరితే రాష్ట్రపతిపాలన జూలైలో అంతమయి అగష్టు నాటికి పక్లి పాప్యులర్ గవర్నమెంటు రావచ్చు. అందుకనే బ్రహ్మానందరెడ్డి హంటాహంటిని హైదరాబాదు రాకఅని రాజకీయవర్గాల వూహ.

ఎవరు ముఖ్యమంత్రి కాగలరనేది ఇప్పుడే చెప్పటం సాహసమేగాని రాష్ట్ర సమైక్య పరిధిలో సమస్య పరిష్కారమార్గాన్ని అమలు చేయడానికి ప్రధానికి తెలంగాణా నాయకులలో ఎవరు పోటీ ఇస్తారో వాళ్ళకే హెచ్చు అవకాశాలుంటాయి. వీరగంధము తెచ్చినాము వీరిలో ఎవరో ఆ వీరుడు అనేసరికి చాలామంది దూరంతున్నారు. ఈ తహనా వీరులలో సమర్థవంతుడెవరనేదే సమస్య

కాని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసును పునరుద్ధరించకుండా లేక ప్రజాప్రభుత్వము స్థాపించడం ఏది మొదట అనేది ఢిల్లీ నిర్ణయించాల్సి. ప్రదేశ్ కాంగ్రెసును పునరుద్ధరిస్తే రాష్ట్రపతిపాలన యీ సంవత్సరాంతం వరకు సాగవచ్చును ఢిల్లీ నాయకులకు మాత్రం అంతకంటే తీవ్రమయిన పరిస్థితులు ఎదురవుతున్నాయి. అందువల్ల మన సమస్యా పరిష్కారంలో ఆలోచనలు మందగించాయి. కొనసాగాయిదా పడేకొద్దీ ఆంధ్రప్రదేశ్ సమస్యకు తరుణోపాయం వుండకపోవచ్చును

---

## జనవాణి

(2వ పేజీ కొరవ)

తగలపెట్టుకోడానికి, తేలికిరాకుండా చేసుకోడానికి మాత్రమే సహకరిస్తారు. తమిళనాడులో 200 జనరేటర్లు 'ఎపిసెమలో' క్రింద దిగుమతి చేసుకోడానికి కేంద్ర ప్రభుత్వ అనుమతి పొందింది; రు400కోట్ల థర్మల్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేయించుకున్నది. ఇక్కడ అటుకాటి అను కొనే నాయకుడులేడు!

లోగడ 'జమీన్‌రైతు' వ్రాసినట్లు, నెల్లూరుజిల్లావాళ్లు గోపూరు కరెంటుకోసం ఎక్కువవాటా అడిగితే, అప్పటికైనా ఇతర ప్రాంతాలవాళ్లు జిల్లాకొక థర్మల్ స్టేషన్ కావాలని కోరుతారేమో విజయవాడ థర్మల్ స్టేషన్ పని త్వరలో ముగిస్తే, తిరుపతి దేవస్థానంవారి సహాయంతో తిరుపతిలోగాని, చిత్తూరులోగాని ఒక థర్మల్ స్టేషన్ కట్టడం అవసరం.

ఇట్లావుండగా ఎన్నో కొత్తసర్వీసులు యివ్వబడుతున్నాయి. కరెంటు వుత్పత్తి లేకుండా ఎక్కువ సర్వీసులు యిస్తే ఎవరికి సుఖం? క్రొత్తగా గ్రామాలకు కరెంటు యిస్తే వాళ్లూ ఈ కరెంటు కొరతతో అవస్థలపాలు కావడం మినహా మరేమీలేదు. సబ్‌స్టేషన్లకు దూరంలోవున్న గ్రామాలకు చాలా 'లో ఓల్టేజ్' వస్తున్నది; 150ఓల్టులు కూడా రావడంలేదు. ట్రాన్స్‌ఫార్మర్లకు మరీదూరంగా సర్వీసులు యివ్వడంవల్ల మోటార్లు అసలు తిరగడంలేదు.

కరెంటు పరిస్థితి మెరుగయ్యేవరకు కొత్తసర్వీసులు యివ్వకుండా వుండడం అందరికీ శ్రేయోదాయకం.

మొలగనూరు –టి. వెంకటకృష్ణారెడ్డి బి. ఏ.

▲

## హైబ్రిడ్ సజ్జ– ఎస్. ఎస్. సి. సీడ్

నేషనల్ సీడ్సు కార్పొరేషన్‌వారు విక్రయించే హైబ్రిడ్ (హెచ్. బి 4) సజ్జ కొని నారుపోశాము. వారు చెప్పిన లెక్కల ప్రకారం ఎకరానికి ఒక్క కిలో సజ్జ నారు సరిపోతుంది. మేము జూలైలో నాటిన పైరుకు కూడా ఒక్క కిలో సజ్జనారు సరిపోయింది. కాని ఇప్పుడు పోసిన నారు ఆ లెక్కల ప్రకారంగానే, మూడవవంతు భూమికి మాత్రమే వస్తున్నది. ఈ విధంగా నారు చాలకపోతే ఉడంబడ్ల చాలా భూమి బీడు పెట్టుకోవలసి వచ్చింది.

కార్పొరేషన్‌వారు మాకు విక్రయించిన సజ్జను జూలైలో సర్టిఫై అయి, 8 నెలలు గ్యారంటీ యివ్వబడినది. ఫిబ్రవరి మొదటి వారానికి ఆ గడువు తీరిపోయింది. కాని కరెంటు ఇబ్బందివల్ల మేము మార్చిలో నారు పోయాల్సివచ్చింది. ఫిబ్రవరికి గడువు తీరిపోయిందికదా, మార్చిలో తీసుకపోతే మొలకవస్తుందా అని మేము వారిని వివరం అడిగితే, తప్పక వస్తుందని చెప్పారు. ఆ సంస్థకుండ రైతులకు గల గౌరవంచేత వారి మాటలు నమ్మి, నారు చాలక తీవ్రంగా నష్టానికి గురి అవుతున్నారు. పేరు ప్రఖ్యాతులుగల సంస్థే ఇట్లా రైతులను పెడదారి పట్టిస్తే ఒక్కేమిటి? ఇట్లాంటి సంస్థలు తమ వ్యాపారాన్నేగాక, రైతుల శ్రేయస్సునుకూడా దృష్టిలో వుంచుకోనకపోతే రైతు అన్యాయమైపోతాడు!

దేవూరు — ఆర్. రమణయ్య బి. కామ్.

---

## మాటకచేరి

(12 వ పేజీ కొరవ)

చిన్నరాష్ట్రాలు లేకపోలేదు. అవి ఎంత అసమర్థవంతంగా పరిపాలించబడుతున్నాయో ఉదాహరణలు చెప్పనక్కరలేదు. అందుచేత చిన్నరాష్ట్రాలా, పెద్దరాష్ట్రాలా అన్నదికాదు అసలు సమస్య మనదేశాన్ని పీడిస్తున్న మౌలికబాధ్యాలు దారిద్ర్యం, నిరుద్యోగం, అధికధరలు. వీటినెలా అంతం చేయాలన్నదే అసలు సమస్య".

పంజాబు, అస్సాంలను విభజించలేదా?-అన్నవాదనవుంది. దానికి రాజేశ్వరరావు జవాబు– "పంజాబు, అస్సాం రాష్ట్రాల విభజనలో భాషాపరమైన సమస్య యిమిడివున్న దృష్ట్యా వాటి విభజన సమంజసమే. కాని ఆంధ్రప్రదేశ్ విషయంలోమాత్రం ఆ సమస్యలేదు. ఉభయప్రాంతాల ప్రజలు ఒకేభాష మాట్లాడతారు, ఒకేరకమైన సంస్కృతివుంది. పాకపంజాబు రాష్ట్రంలో పంజాబీ, హిందీ రెండు భాషలు మాట్లాడే రెండు ప్రత్యేకప్రాంతాల ప్రజలు భాషాప్రాతిపదికపై రాష్ట్రాన్ని విభజించవలసిందిగా కోరడంవల్ల విభజన జరిగింది. కచార్ ప్రాంత విషయం– అందులో అత్యధికసంఖ్యాక ప్రజలు బెంగాలీ మాట్లాడేవారు. అయితే కొన్ని చారిత్రక కారణాలవల్ల దాన్ని అస్సాంలో కలిపి వుంచడం జరిగింది. కోలారుజిల్లాలో తెలుగు మాట్లాడే ప్రజలూ, మైసూరులో కొన్ని తహశీల్సులో తెలుగు మాట్లాడే ప్రజలవంటివే వారూ అస్సాంలో వుండేందుకు అంగీకరిస్తే అందుకు బాధపడవలసిన అవసరంలేదు. కాని కచార్ ప్రజలు విభజనకోరితే అందుకు అభ్యంతరం చెప్పనవసరంలేదు"

ఒకేభాషవారు రెండు రాష్ట్రాలుగా వుంటే నష్టమేమిటి అనేవారికాయన– "సిద్ధాంత ప్రాతిపదికపై ఆ విధంగా రాష్ట్రాన్ని విభజిస్తే ఎవరూ అభ్యంతరం తెలపరు. కాని ఆ విధంగా రాష్ట్రాన్ని విభజించడం అవసరమా; తెలుగు ప్రజలకు, మనదేశ ప్రయోజనాలకు లాభకరమా అనేదే ప్రశ్న."

విప్లవం, మహోద్యమం అన్నారు ఉద్యమనాయకులు. అందుకు, విప్లవంపట్ల అవగాహన వున్నవారు – విప్లవమంటే పెట్టుబడిదారీ విధానం మీద కార్మికవర్గం జరిపే పోరాటం. అది ఈ ఉద్యమంలో ఎక్కడైనా వుందేమో కాస్త కాగడాలు వేసైనా వెతకండి- అంటున్నారు!

---

**ఇల్లు అమ్మబడును**

నెల్లూరుటౌన్, పొగతోటలో 16/1044 డోరునెంబరు ఇల్లు అమ్మబడును. 43 అంకణములస్థలము 16 అంకణములమిద్దె ఇల్లు వివరములకు ఈదేశంతో విచారింపవలెను.

--సుబ్బారావు.

**బట్టెలు అమ్మబడును**

దూడలు, బట్టెలు, సుమారు 50 అమ్మబడును. కావలసినవారు మాతో మాట్లాడండి.

**యం. సూర్యనారాయణ**
C/O చంద్రభవన్,
ట్రంకురోడ్డు - నెల్లూరు.

నెల్లూరుపట్టణ బలిజ సేవాసంఘం

**ప్రథమ వార్షిక మహాసభ**

ఈనెల 22-4-73 తేది ఆదివారము సా. 3 గం లకు శ్రీ భూపతి రామసద్య బి. ఏ., బి. ఇ.,గారి అధ్యక్షతననెల్లూరు వర్తమాన్ ఫండు ఆఫీసు హాలులో జరుగును. సభ సభ్యులు, శ్రేయోభిలాషులు, దాతలు విరివిగా పాల్గొని మన సంఘ ప్రథమ ధ్యేయమైన 'కల్యాణ భవన' నిర్మాణ సహాయార్థము భూరి విరాళములు ఒసగి సంఘ పురోభివృద్ధికి తోడ్పాటుగా పాల్గొనవలెనని విజ్ఞప్తి చేయుచున్నాము.

ఇట్లు,
**ఆహ్వాన సంఘం.**

# కమ్యూనిస్టుల కరపత్రాలు-ప్రత్యేకాంధ్రకు ప్రతివాదనలు

రాజకీయ చర్చల్లోకి దిగుతున్నందుకు క్షమించాలి. అసలీ రోజుల్లో ఏది రాజకీయమో, ఏది అరాజకీయమో తేల్చి చెప్ప గల దమ్ములెవరికున్నాయి? అయినా ఆ బురదగుంటలో కాలుపెట్టడం ఈ కాలమిస్టుకు సుతరామూ ఇష్టంలేదు. కానీ కోర్టులో ఒక కేసు నడుస్తుంటే, దానికి వాద ప్రతివాదనలు రెండూ వుంటాయి. వాది చేసే ఆరోపణలకు సమాధానం చెప్పుకొనే అవకాశం ప్రతివాదికివ్వాలి. అలా కాకుండా ఏకపార్టీ డిక్రీ ఇస్తే, దాన్ని ఆ కోర్టే సెట్ అసైడ్ చేసిపారేయొచ్చు. 'ఆంధ్ర ప్రజాకోర్టు'లో నాలుగు నెలలుగా సాగుతున్న ప్రత్యేకాంధ్ర కేసులో వాదుల పక్షంగా అర్గుమెంట్లే విన్నాం ఇంతకాలం. అరిగిపోయిన గ్రామఫోను ప్లేటులా గా పాడిందే పాడారు; విని విని చెవులు తూట్లు పడిపోయాయి! సమైక్యతా వాదులనబడే ప్రతివాదుల అడ్రసులు దొరక్కనో, సమన్లు జారీకాకనో, అయినా కోర్టుకు హాజరుకాకనో ఆ వైపు వాదనలు వినబడ లేదు. వేర్పాటువాదులు అలసి సొలసి పోయిన సమయంలో వారు బయటికి వస్తున్నారు. వచ్చినా పిల్లల మల్లర విషయాలకు, ఆరోపణలకే ప్రాధాన్యతిస్తున్నారు. అసలు జవాబు చెప్పాల్సిన సంగతులను గాలికి వదిలేస్తున్నారు.

కాంగెసు సమైక్యతావాదుల్లో ఇంతటి అవగాహన వుంటుందని ఆశించడం దురాశే అవుతుంది. ఇప్పుడిప్పుడే రంగ ప్రవేశం చేస్తున్న కొందరు విద్యార్థులు సిద్ధాంత పరంగా ఏమైనా వాదించగల రేమో కానీ, పాతకాపులు అంతలోతుకు దిగలేరు. పోతే, కమ్యూనిస్టుపార్టీ కరపత్రాలు రైట్ లెఫ్ట్ పోరాటాల-యిటీవల కొన్ని కరపత్రాలు ప్రచురించారు. వాటిలో కొంత వరకు ఈ ప్రతివాదన కనిపిస్తుంది. కేవలం

> **మాటకచేరి**
> **'గోపి'**

పాఠకుల దృష్టికి తేవాలనే వుద్దేశంతో ఆ కరపత్రాల్లోని కొన్ని భాగాలను వుటంకిస్తాను.

ఒక ప్రత్యేకవాద నాయకుడు (ఆయన ఏ పార్టీయో, ఏ ఇస్టో ఈ కాలమిస్టుకు గుర్తులేదు; అదనవసరమైనా గుర్తుండేమో కనుక్కొంటాను) ఒక వాదం పెట్టాడు. 24 కోట్లు జనాభాగల అమెరికాలో 50 రాష్ట్రాలుండగా, 55 కోట్ల భారత దేశానికి ఇంత దౌర్భాగ్యమేమిటి-అన్నాడు 'హిందూ స్థాన్ టైమ్స్' కూడా ఈ వాదననే బలపరచింది. దీనికి మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ తరపున మోటూరు హనుమంతరావు ప్రచురించిన 'ఆంధ్రలో విషాద గాథలు' అనే బుక్‌లెట్‌లో ఇలా అంటారు-

"భారతదేశానికీ అమెరికాకూ పోలిక లేదు. అమెరికా ఒకే భాషతో ఒకేజాతిగా రూపొందింది. అక్కడ రాష్ట్రాల విభజన జరిగింది జాతుల రీత్యా కాదు; పరిపాలనా సౌలభ్యం రీత్యానే. భౌగోళిక భాగాలుగా రాష్ట్రాలు విభజించబడ్డాయి. దూర్నకర్రతో గీతలుగీసినట్లో, ఇంకరాళ్ళను పేర్చినట్లో ఆ మ్యాప్‌లో రాష్ట్ర సరిహద్దులు కానవస్తాయి. నదులో పర్వతాలో అడ్డం వచ్చినచోట్ల వంకరటింకర హద్దులు కలిగి వుంటాయి. అయితే కొన్ని పెద్దరాష్ట్రాలూ వున్నాయి. ఉదాహరణకు టెక్సాస్‌రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌కంటే చాలాపెద్దది"

వరో వాదన. ఒకేభాషవారంతా ఒకే రాష్ట్రంగా వుండాలంటే హిందీ మాట్లాడే వారంతా ఒక రాష్ట్రంగా వున్నారా? అని. దీనికి అదే కరపత్రం ఇస్తున్న సమాధానం వినండి-

"హిందీభాషాప్రాంతం అని చెప్పబడే రాష్ట్రాలన్నింటా వున్నది హిందీ భాషే నన్న విషయం ద్రువపడవలసివున్నది. మా దలిత శేదాలకుని చిన దేశాలున్నం దున అనేరాష్ట్రాలు హిందీయింకా రూపొంద వలసియున్నది. పైగా ఉత్తరప్రదేశ్, బీహార్, హర్యానా మొదలైన ప్రాంతాలన్నీ ఒకటి కావాలన్న ఉద్యమాలు అక్కడ బయలుదేరలేదు. భవిష్యత్తు బయలుదేరవని చెప్పలేము. తెలుగుజాతి ఒంకా ఒకే రాష్ట్రంలో వుండాలని పురోగమించిన ఆంధ్రప్రదేశ్‌ను, అటువంటి ఉద్యమ దా అభివృద్ధి కాని హిందీరాష్ట్రాలతోపోల్చి వెనక్కు నెట్టడం వెనక చూపుతప్ప ముందుచూపు కాజాలదు".

పాకిస్థాను రెండుగా చీల్చిన అంత రమ్మకు సమైక్యతనుగూర్చి మాట్లాడే హక్కులేదు పొమ్మని ఒక కొండారాజి వాదన. దానికి మార్క్సిస్టుల సమాధానం-

"ఒక జాతిని రెండుగా చీల్చేవాదము ప్రత్యేకాంధ్ర, ప్రత్యేక తెలంగాణా వాదనలు. బంగ్లాదేశ్ విముక్తి ఉద్యమానికీ దీన్ని ముడిపెడుతున్నారు కొందరు. ఇది విస్మృత వాదం. బంగ్లాదేశ్ ఒకజాతి. ఆ జాతిని చీల్చడానికి, దాని సమగ్రతను, స్వయం నిర్ణయాహక్కును, స్వాతంత్ర్యాన్ని కాపాడుకునేందుకు, ఆ భూభాగానికి సంబంధంలేని పశ్చిమపాకిస్తాన్ నిరంకుశ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాగిన విముక్తి వుద్యమమది. దానితో దీన్ని ఒకేగాటను కట్టడం అవకాశవాదమైనా కావాలి, అజ్ఞానమైనా కావాలి". కొందరిది అది, మరికొందరిది యిది అనుకుంటేసరి!

రాష్ట్రం రెండైతే మంత్రిపదవులు తప్ప మరేమి పెరగవంటూ కొన్ని లెక్కలిస్తుంది కరపత్రం-

'1972 ఏప్రిల్ నాటికి దరఖాస్తులు పెట్టిన నిరుద్యోగులు 3 లక్షల 32 వేలు. అందులో ఇంకా 44 వేలమంది మెట్రిక్యులేషన్ 26 వేలమంది గ్రాడ్యుయేట్లు, 9½ వేలమంది వృత్తి విద్యల్లో ఉత్తీర్ణులు; 3225 మంది ఇంజనీర్లు 1161 మంది డాక్టర్లు 1927 మంది పోస్టు గ్రాడ్యుయేట్లు. వీరుగాక 12 వేలమంది నిరుద్యోగ పదాలంలో వున్నారు. 16 సంవత్సరాలు పాటు పాలించిన పాలకులకు ఈ రాష్ట్రాన్ని బాగుచేయటం చేతకాలేదు...ఆ పని చేతకాక రాష్ట్రం ఒకటిగా వుండాలా రెండుగా చీలాలా అనడం అదరేక వద్దని ఓకన్నట్లే వుంటుంది".

సమైక్యతావాదాన్ని ప్రతిపాదిస్తూ లెనిన్‌ను ఉటంకిస్తారు రచయిత – 'వర్గ చైతన్యంగల కార్మికవర్గం ఎప్పుడూ పెద్ద రాష్ట్రాన్నే కోరుకొంటుంది మధ్యయుగాల ప్రత్యేకతలకు వ్యతిరేకంగా అది ఎల్ల ప్పుడూ పోరాడుతుంది. పెద్ద భూభాగాలు, ఆర్థికంగా అవకాశమున్నంత ఎక్కువ సన్నిహితంగా వుండటాన్ని కార్మికవర్గం ఎప్పుడూ హర్షిస్తుంది. ఆ విధంగానే బూర్జువా వర్గానికి వ్యతిరేకంగా జరిగే కార్మికవర్గ పోరాటం విశాలమైన పాతిపదికపై అభివృద్ధి చెందుతుంది'.

ఆంధ్రులను తెలంగాణా వారు దోచుకొంటున్నారనే ఒక తీవారోపణుంది. దానికి మార్క్సిస్టు సుందరి ప్రసాదరావు రాసిన చిన్న పుస్తకంలో ఇలా అంటారు-'ఆ దోపిడీ గావించే వారుకాని, అన్యాయాలు గావించే వారుగాని ఎవరు? 100కి 80 వంతుల పైగా వుంటున్న కష్టజీవులు, రైతులు, కార్మికులు, చిన్న చిన్న ఉద్యోగులు, వృత్తి వనివారా? కాదు. పెద్ద భూస్వాములు, పెద్ద పెట్టుబడిదారులు, వడ్డీ వ్యాపారస్తులు, దొంగవ్యాపారులు,.... ఆంధ్ర ప్రాంతంవారేమి, తెలంగాణా ప్రాంతంవారేమి ఒకరినొకరు ఆడిపోసు కోవడంలో అసలు నేరస్తుణ్ణే మరచిపోతున్నారు...తెలంగాణా ప్రజల అభివృద్ధికి ఆటంకం జరిగిందన్నా, విస్తారమైన రాయలసీమ, సర్కారుజిల్లాల్లోని మెట్ట ప్రాంతాలా కరువు కాటకాలకు నిలయంగా వుంటున్నాయన్నా, కాంగెస్ పాలనే దానికి కారణం'. ఒక కాంగెసువారు వుద్యమంలో దీనిపై బండం మొగదక్కొట్టి మొగ సాలకెక్కాలన్నదే వాదం.

ఇకపోతే సి. పి. ఐ. పక్షాన ప్రచురించబడ్డ బుక్‌లెట్‌లో చండ్రరాజేశ్వరరావు వినిపించేవాదం వినండి చిన్నరాష్ట్రాలైతే పాలన సమర్థవంతంగా వుంటుందన్న వాదనకు సమాధానంగా ఆయనిలా అంటారు- "మనదేశంలో యిప్పటికే

—తరువాయి 11 వ పేజీలో

# మొదటికారు మొత్తుకోడులు-రెండవకారు లబలబలు!

రాయబారం కూడా వచ్చింది. ఈ విషయంలో నిరూపించడానికైనా సిద్ధంగా వున్నాను. కొటవారికి-ఈ పి. డబ్ల్యు. డి. ఇంజనీరుకు గత వరదనివారణ కార్యక్రమాలనాటి నుండి లావాదేవీలున్నాయి. ఆ విషయమైకూడా మేము పిటిషన్లు పెట్టాము; అప్పటి డి ఆర్. ఓ. శ్రీ కోసలరాం రిపోర్టులున్నాయి; యాంటీ కరెప్షన్ వారి విచారణ వుంది సదరు కేసు ఈనాటికీ ట్రిబ్యూనల్‌లో వుంది."

రామశేషారెడ్డిగారి ప్రకటనసారాంశం ఇది. ఇందులో కొందరువ్యక్తుల పేర్లు, వ్యక్తిగత ఆరోపణలు మేము వదిలేశాము. వ్యక్తులకు కాకుండా విషయానికి ప్రాధాన్యమివ్వడం మా వుద్దేశం. కోట సమితిలోని ఎరువుల కుంభకోణాన్ని గూర్చి కూడా రామశేషారెడ్డిగారు వ్రాశారు. దాన్ని ఇక్కడ వుదహరించదలచుకోలేదు; అది సర్వసాధారణ వ్యవహారమై పోయింది.

వెంకటగిరి వార్తనుబట్టి, రామశేషారెడ్డి గారి ఆరోపణనుబట్టి గూడూరు ప్రాంతంలో కరువు పనుల్లో పెద్ద కుంభకోణమే వున్నట్లు వ్యక్తమవుతుంది. ఉదాహరణకుగ ఇదే వివరాలు బయటకురావు. ఉదాహరణ కూడా సాధారణమైంది చాలదు. కరువు నివారణకని ప్రభుత్వం డబ్బు మంజూరు చేస్తే, ఈ విధంగా గుటకాయస్వాహా కావడం క్షమించరానిది. ఘోరనేరం ప్రభుత్వము, కలెక్టరుగారు ఈ కరువుపనుల విషయమై, ఒక్క గూడూరు ప్రాంతంలోనే కాదు, జిల్లా అంతటా సమగ్రమైన దర్యాప్తు జరిపించగలరనే ఆశిస్తాము. అవినీతి అనేది హద్దు పద్దు లేకుండా పోతున్నది. దీనిని ప్రతిఘటించకుంటే దేశాన్నే అమ్ముకొని తినే స్థితి సంప్రాప్తమవుతుంది!

> **పల్లెలు**
> **(5 వ పేజీ తరువాయి)**

## కలెక్టరు కార్యక్రమం

కలెక్టరు శ్రీ కె. ఓబయ్యగారి ఏప్రెల్ పర్యటన కార్యక్రమం-

6 తేదీ పొదలకూరు 7 నెల్లూరు-స్పోర్ట్సు కౌన్సిల్ మీటింగు; 9 ఉదయగిరి; 10 వింజమూరు; సాయంత్రం నెల్లూరు; 11 సూళ్లూరుపేట; 12 గూడూరు, రాత్రి నెల్లూరు; 13 నెల్లూరు, మధ్యాహ్నంనుండి కలిగిరి రిజర్వాయరు క్రింద రెండవకారు ప్రాంతం పర్యటన; 14 నెల్లూరు జాము నివారణ కార్యక్రమ లక్ష్యపు మైదర్పులు.

కలెక్టరుగారి కార్యక్రమం కరువుపనుల పర్యవేక్షణకే ప్రాధాన్యత ఇస్తుంది. జిల్లాలో కాస్త అంటకాగుతున్న సమస్యకూడా అదే.

## మొదటికారు మొత్తుకోడు-రెండవకారు లబలబ

కలిగిరి రిజర్వాయరు క్రింద ఈ సంవత్సరం మొదటికారువాళ్ళు మొత్తుకుంటుంటే, రెండవకారువాళ్లు లబలబలాడుతున్నారు.

పి. డబ్ల్యు. డి. ఇర్రిగేషన్ ఇంజనీరు రైతులను అన్యాయం చేసికాడని అందరూ నిందిస్తున్నారు.

కోవూరు సమితి ఉపాధ్యక్షుడు శ్రీ ఎం కృష్ణప్రసాద్, ఊటుకూరు ఎం. పి.సి.ఎస్. ప్రెసిడెంటు శ్రీ పి. రామచంద్రారెడ్డి ఇలా వ్రాస్తున్నారు-

కలిగిరి రిజర్వాయరు ఈస్ట్‌రన్ ఛానల్ క్రింద కొడవలూరు సెక్షన్‌లో అలస్యంగావేసిన మొదటికారు పైరుకు (షుమారు 600 ఎకరాలు) ఒక తడినీరు కావలసివుంది. ఈ పైరుకు, పిల్లిపెసరకు ఇ. ఇ. గారు నీరు ఇవ్వనందున కలెక్టరు గారికి విన్నవించుకోగా, వారు విచారణ జరిపి, నీరుఇవ్వవలసిందిగా 23-3-73తేది ఉత్తరువుచేశారు కాని ఇ. ఇ. గారు నీరు ఇవ్వడానికి నిరాకరించారు. రైతులు 28 తేది కలెక్టరుగారికి తెలుసుకొని చెప్పుకోగా, కావలి ఆర్ డి. ఓ గారిని విచారించమన్నారు ఆర్ డి. ఓ. గారు 29 తేది కొడవలూరు బంగళావద్ద వేచివుండమని రైతులకు చెప్పారు. ఆయన రానూలేదు; ఏ చర్యా తీసుకోనూ లేదు. కారణం వూహించలేకున్నాము. పైరు ఇప్పటికే దెబ్బతినిపోతున్నది. ఒక్క తడికొరతతో 1000 పుట్లు ధాన్యం నష్టమయ్యే ప్రమాదం ఏర్పడింది. రైతులు ఆందోళన చెందిపోతున్నారు. కలెక్టరుగారు వెంటనే నీరు ఇప్పించాలి; పైరును కాపాడాలని విజ్ఞప్తిచేస్తున్నాము.

దీనికంతా అనుమతిలేని రెండవ పంటకు ఇ.ఇ. గారు నీవ్వడమే కారణం"

ఇదీవారి ప్రకటన. కలిగిరి రిజర్వాయరు క్రింద రెండవకారు నిషిద్ధం నిర్ణయించే టప్పుడే, అలస్యంగా సాగుచేయబడిన మొదటికారు పరిగణనకు తీసుకునే, కలెక్టరుగారు ఆ నిర్ణయాన్ని తగ్గించారు. అలస్యంగావేసిన మొదటికారంటే, వేసిన మొగ్గలుకు వెళ్లువలకు మునిగిపోగా, సాగుచేయబడిన పైరన్నమాట ఇటువంటి దానికి కేటాయించబడిన నీరు ఇవ్వకపోవడం అన్యాయం. ఇటువంటి విషయాల్లో కలెక్టరుగారు మెతకదనం చూపకూడదు; అలస్యమూ చేయకూడదు". ఎటూ ఆ ప్రాంతంలో పర్యటించబోతున్నారు కాబట్టి ఈ విధంగా ఎందుకు జరిగిందో విచారించి, చర్యతీసుకోగలరని ఆశిస్తాము.

ప్రభుత్వానుమతితో రెండవకారు సాగు చేసిన రైతులు కూడా లబలబలాడిపోతున్నారు. జిల్లా రైతుసంఘం పక్షంగా మోపిపోతుల శరరయ్య, బస్వారెడ్డి శంకరయ్యగారలు కలెక్టరు వద్దకు రాయబారం పోయి కలిగిరి రిజర్వాయరు నీటిని దుర్వినియోగం చేసిన పి.డబ్ల్యు.డి. అధికార్లను శిక్షించాలి; వ్యవసాయానికి విద్యుచ్ఛక్తి ఎక్కువ గంటలు ఇప్పించాలని విజ్ఞప్తి చేయగా; తాను పి.డబ్ల్యు.డి, ఎలక్ట్రికల్ శాఖాధికారులతో చర్చలు జరపబోతున్నానని, విద్యుచ్ఛక్తి ఎక్కువగంటలు ఇప్పించుటకు ప్రయత్నించగలనని, అవసరమైతే ప్రభుత్వానికి వ్రాయగలనని కలెక్టరుగారు చెప్పారట.

## వెంకనపాళెం బస్సు

కోడూరు వెంకనపాళెం గ్రామస్థుడు వ్రాస్తున్నాడు: ఎ.పి.ఎజ 49'4 కోడూరు బస్సు పూర్తిగా రావడంలేదట. ముసలి ముతక, స్త్రీలు పిల్లలు అవస్థపడిపోతున్నారట. ఆ బస్సు సక్రమంగా అన్ని ట్రిప్పులూ వచ్చేట్లు చర్యతీసుకోమంటాడు ఆ గ్రామస్థుడు. ఎ.పి.ఆర్.టి.సి గారు చిత్తగించాలి!

## తుంగ రాజకీయాలు

అబ్బబ్బ! కోట ప్రాంతంలో ప్రతిదీ రాజకీయమైపోతున్నది; ప్రతివిషయమూ పార్టీవ్యవహారమైపోతున్నది; ప్రతిదీ రచ్చ రావిడవుతున్నది. దీనికి ఫుల్‌స్టాప్ జరక్కుంటే పరిస్థితులు విషమించిన ఆశ్చర్యంలేదేమోననిపిస్తున్నది.

పెన్నకచెరువులో పందాయితీవేలలో తుంగను చెన్నూరు వెంకటసుబ్బారెడ్డి రూ. 745లకు వేలం పాడి. కోయింది ఉప్పులువేయగా దాంని వల్ల రెడ్డి గోపాల రెడ్డి తగులబెట్టిందాడని, సర్పంచ్ శ్రీ రామశేషారెడ్డి వ్రాస్తున్నారు. ఈ విషయంలో వారు కలెక్టరుకు తెలుసుకొని విన్నవించారట కూడా. అంతకుముందే ఎ. సి. గారు కలెక్టరుకు ఒక నివేదిక సమర్పించారట. ఉయ్యాలమెట్టా పేదవారి నోరు కొడుతున్నారట!

పందాయితీకి అధికారమున్న విషయమిది. దాన్ని ఎట్లా కాదంటారు? అది ఎట్లా నమ్మకమవుతుంది? తుగను ఇతరులు వశపరచుకొనటానికి మంచి యీపాటి పక్కనీరికు హాజరు తరతరాలు హీనవర్గాల క్రిందం సాంప్రదాయమని రామశేషారెడ్డిగారంటారు ఆ సాంప్రదాయం పాటించకపోవడం అక్షేపించడం వుచితం కాల్చివేయడమే యథార్థమైతే, అది హానికరులకు సహాయం చేయడమే అవుతుంది?

గూడూరు ప్రాంతంలో ప్రతి విషయం రగ్గుమంటున్నట్లుగా వుంది. తగరు పోలీస్ రక్షణ అవసరమైందంటేనే పరిస్థితుల తీవ్రత అర్థమవుతుంది. దీర్ఘ మెతకవైఖరిగానే కాదు, కఠినంగానే కాదు, న్యాయదృష్టితోకూడా వ్యవహరిస్తే తప్ప పరిస్థితులు అదుపు తప్పుతాయి.

——

Edited, Printed and Published by M. Sree Ramamurthy, at the Zamin Ryot Press, 270, Tipparajuvari Street, Nellore (A. P.)